THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కా. నాగేశ్వరరావుగారు 4—0—0
ఆంధ్ర రాజ్యాంగ చరిత్ర—కా. నాగేశ్వరరావుగారు 2—0—0
భారత రాజ్యాంగ చరిత్ర—కా. నాగేశ్వరరావుగారు 5—0—0
భగవద్గీత (పద్యకావ్యము)—సా. రామలింగయ్యగారి వ్యాఖ్యతో 1-వ సంపుటమాత్రమే ఉన్నది. సంపుటము 1-కి 1—8—0
అలియరాజు గ్రామాలు—జి. కనకాంబరంగారు 1—0—0
(చిమ్మచీకటి నాటకము)—కా. పచ్చిరెడ్డిగారు (Old copy) 1—0—0

కృష్ణదేవరాయ విజయము 0—8—0
శుద్ధ ధౌరితము—కుం. కంకటకర్మగారు 0—8—0
పాలిపోయినాడు—(ప) శేషాద్రి శర్మగారు 2—4—0
మానవ శ్వాస్యములు—శాయన్ పెయిన్ 3—4—0
రుగ్ధాధౌరితము (ఉద్యోగకర్మం) 1—0—0
ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.
(పైన్నేమి పూర్తిగా సంపదలనిసతో కగ్గర వైర్వేస్టేజిను శెలువలయును.)
మా లేజము, ఆంధ్ర గ్రంథమాల.
7, తంబుచెట్టి వీధి — మ. జి. మదరాసు.

Regd. No. M, 5745 సంపుటం 39. సంచిక 19 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. ఆదివారం 20-4-1952 వెల 2 అణాలు. హోలీ 3-2-4.

ఆంధ్రపత్రిక

'వ్యవసాయాభివృద్ధితోసంబంధించే దరఖాస్తులకుప్రాధాన్యం ఇవ్వాలి'

"జాగర్లమూడి-గుంటూరు నీటిసరఫరా స్కీము వాయిదాపడదు"

గొట్టాలువేసేపని 6 నెలల్లోపూర్తి

ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ మల్లారెడ్డిగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 19: గుంటూరునుంచి 1 అడుగు వ్యాసంగల ఉక్కుపంపు గొట్టాలను చిత్తూరుజిల్లాకు తరలించినంతమాత్రాన, జాగర్లమూడినుండి గుంటూరు పట్టణానికి నీటిని సరఫరాచేసే స్కీము ఆలస్యం కాబోదని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు మల్లారెడ్డిగారు చెప్పారు.

ఇలాంటి పంపుగొట్టాలు సుమారు 400 టన్నులు బాల్టేరునుంచి కూడా చిత్తూరుకు పంపనైందని, చిత్తూరు జిల్లాకు పట్టికావలసిన పంపుగొట్టాలు సకాలంలో రానందుననూ; యిప్పుడు అవసరంగా కావలసి వచ్చినందున ఇతర పట్టణాలలో వున్న పంపుగొట్టాలను చిత్తూరుకు తెల్లింపబడుతున్నవి అని మల్లారెడ్డిగారు నల్లడించారు.

జాగర్లమూడి గుంటూరు నీటిసరఫరాకు విషయమై వారిలా తెలియజేసారు.

చిత్తూరుకు కావలసిన పంపుగొట్టాల కొరకు గానే, గుంటూరు వాల్టేరుల నుండి యిప్పుడు తీసుకొన్న మేరకు పంపుగొట్టాలు పంపడమవుతుంది అయినా, జాగర్లమూడినుండి గుంటూరు పట్టణానికి నీరు చేరవేయడానికి 1 అడుగు పంపుగొట్టాలు ఉపయోగించబడడం లేదు. 27 అంగుళాల వ్యాసంగల పంపుగొట్టాలు మాత్రమే ఉపయోగింపబడుతున్నవి. పట్టణం నీటిని నలుమూలలా, పంపిణీచేయడానికి మాత్రమే 1 అడుగు వ్యాసంగల గొట్టాలు ఉపయోగపడుతవి. కాబట్టి అవసరాన్ని బట్టి స్వల్ప కాలంపాటు ఈ గొట్టాలను చిత్తూరుకు పంపి పంపిణీమాత్రానికు జాగర్లమూడి గుంటూరు నీటి సరఫరా స్కీము వాయిదాపడుతుందని ఆందోళన పడవలసినపని లేదు. గుంటూరు జాగర్లమూడి పంపుమార్గము ఇప్పటికే 5 మైళ్ళు పూర్తి అయింది. కాగా యింకా 4 మైళ్లదూరం పంపుగొట్టాలు వేయాలి. ఈ నాలుగుమైళ్ళ దూరంలోనూ రెండుచోట్ల రైలుమార్గం దాటవలసి ఉంది గాబట్టి, పంపుగొట్టాలను వేసే పాలులు, రైల్వే అధికారుల ఆమోదంకోసం వేచి ఉన్నవి. యీ పంపుగొట్టాలను వేసేపని ఆరు నెలల్లో పూర్తికావచ్చు."

పాకిస్థానీ పోలీసుల జబర్దస్తీ

బలవంతంగా చేపలబోటు అపహరణ

కలకత్తా, ఏప్రిల్ 18: నిన్నటిరోజున ఇరానికి చెందిన యిద్దరు పాకిస్థానీ పోలీసులు, కొంతమంది పాకిస్థానీలతో కలిసి ఇక్కడికి 50 మైళ్ల దూరములోవున్న టప్పిదగ్గర ఇచ్చామతి నదిలో చేపలతో నిండివున్న ఒక బోటును బలవంతగా తీసుకొనిపోయారని అధికారిత్యా తెలుస్తున్నది. బోటులోవున్న పలికారిని వారు బలవంతంగా నదిదాటుకతోశారు. గైఘాటా పోలీసుస్టేషను (24 పరగణాలు) అధికారి ఆ స్థలానికి బయలుదేరి వెళ్ళాడు.

భూమి తనఖాబ్యాంకుల బాధ్యత: మంత్రి సంజీవయ్యగారి సలహా

భారతరిపబ్లిక్ అధ్యక్షుని ఎన్నిక

శ్రీ సంజీవరెడ్డిగారి విజ్ఞప్తి

మదరాసు, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, రాజ్యపరిషత్ సభ్యులందరికీ మే 2 తేదీన జరిగే రాష్ట్రపతి ఎన్నికలలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారికి ఓట్లు ఇవ్వవలసిందిగ కోరుతూ సర్కులరులు పంపారు.

అదేవిధంగా తమిళనాడుకు చెందిన సభ్యులకు శ్రీ కామరాజ్ నాడార్ గారు సర్క్యులరులు పంపారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి అభ్యర్థిత్వమును బలపర్చవలసిందని శ్రీ నాడార్ తమిళనాడులోని కాంగ్రెసేతర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

రాధాకృష్ణ రాజీనామా

భారతప్రభుత్వ అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: సోవియటు యూనియనులో భారత రాయబారి ఉద్యోగానికి డా॥ ఎస్. రాధాకృష్ణన్ యిచ్చిన రాజీనామాను భారత ప్రభుత్వంవారు ఏప్రిల్ 18 తేదీ మధ్యాహ్నంనుండి అంగీకరించారు.

పార్లమెంటు ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కొత్తపార్లమెంటు ప్రథమ సమావేశం రెండున్నర నెలలపాటు జరుగుతుందని తెలుస్తున్నది. సమావేశం మే 13 వ తేదీన ప్రారంభమై జులై 31 వరకూ జరుగుతుంది.

పక్షిజాతికి ఏడాది లోపుగానే ఎన్నికలు

పార్లమెంటులో ప్రధాని మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, ఏప్రిల్ 18 నల్లజాతి కేపు రాష్ట్రం జనాభాకు ఓటింగుహక్కు లేకుండాచేస్తూ తాను చేసిన శాసనాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించడాన్ని గూర్చిన సమస్యను తేల్చడానికి ప్రభుత్వం దక్షిణ ఆఫ్రికా యూనియనులో 10, 12 నెలల్లో ఎన్నికలు జరుపుతుందని ప్రధాని మలాన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పార్లమెంటులో ఈ తీర్పుల అధికారాన్ని తగ్గించడానికి తాను తెచ్చిన ప్రతిపాదనమీద జరుగుతున్న చర్చ నేడు ఆయన కల్పించుకొని, ప్రతిపక్షం నాయకుడు స్ట్రాస్ మున్న తన పార్టీ సమావేశంలో అన్నమాటలవల్ల నే తాను ఈ చర్చలో ప్రమేయం చేసుకోవలసి వచ్చిందని ఆయన చెప్పాడు.

ఈ విషయంలో మేము ప్రజాభిప్రాయాన్ని గ్రహించదలచుకున్నాం అందులో మేము గెలిచినా పరిస్థితి ప్రతిపక్షం గెలుస్తుందా మేము రాజీనామా చేసిపోతాం అని ఆయన యీ సందర్భంలో విస్పష్టంచేసారు.

మలాన్ ఈ తన ఉపన్యాసంలో దేశం పరిస్థితులు బాగుండనప్పుడు, ఇండియనులు, నీగ్రోలు ఉద్యమాలు లేవదీస్తున్నప్పుడు కోర్టువారు తీర్పు ఇవ్వడంగాని, ప్రతిపక్షంవారు యిట్టి వెదిరింపులకు దిగడంగాని తనకు అంతగా నచ్చలేదన్నట్లు మాట్లాడాడు. అదీకాక ప్రతిపక్షంవారు టార్పెడోలతో చేతులు కల్పడాన్ని గూడా మలాన్ యీ సందర్భంలో విమర్శించాడు. ఈ కమాండో మనుష్యులంతా తలతోకలేనివాళ్లు ఇండియనులకు, నీగ్రోలకు మద్దతు ఇచ్చేరకం యిటి వారితో చేతులు కల్పడం ప్రతిపక్షానికి తగినపనికాదని తాను భావిస్తున్నట్లు ఆయన తెలియజేస్తూవారు.

పెప్సూలో యునైటెడ్‌ఫ్రంట్ మంత్రివర్గస్థాపనసన్నాహం

రాజ్‌ప్రముఖ్ ఆహ్వానానికినాయకునిఅంగీకారం

పాటియాలా, ఏప్రిల్ 19: పాటియాలా తూర్పు పంజాబ్ సంస్థాన సమాఖ్య కాంగ్రెస్ మంత్రివర్గం నిన్న రాత్రి రాజీనామా ఇచ్చింది. ఆ తరవాత, కొంతసేపటికి యునైటెడ్ ఫ్రంట్ నాయకుడయిన సర్దార్ గ్యాన్‌సింగ్ రారేవాలాగారిని మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందని రాజ్‌ప్రముఖ్ ఆహ్వానించారు. దానికి ఆయన సమ్మతించారు. మంత్రివర్గం జాబితా ఈవేళ సమర్పించబడుతుందని తెలుస్తున్నది.

రాజప్రముఖ్ యీ జాబితానుతీసుకుని నేటి మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదరని తెలుస్తున్నది

కాంగ్రెసు మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్న సర్దార్ పత్తేసింగ్ కాంగ్రెసు పార్టీనుంచి నిష్క్రమించినట్లు ధృవపడినది. కాంగ్రెసు పార్టీ దెబ్బతినటమున్నది డిప్యుటీ మంత్రి కౌన్‌సింగ్ మరి ఇద్దరితో కలిసి యునైటెడ్ ఫ్రంటులో చేరటంతో ప్రారంభమైంది.

మాజీ ముఖ్యమంత్రి రఘుబీర్ సింగ్ నిన్న సాయంత్రం ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెసు తన సిద్ధాంతాలను వదులుకోదని ఉద్ఘాటించారు. ప్రతికూలపక్షంలో కొందరు సభ్యులు తమకు కొన్ని పరవుల్ని ఇస్తే తిరిగి కాంగ్రెసులో జేరుతామని ప్రతిపాదించారనీ, ఆసూచనను తాము తోసివేశామనీ ఆయన తెలియజేశారు. ఎప్పుడయితే గోడమీద పిల్లి వాటంగా ఉన్న సభ్యులు ప్రతిపక్షంలోకి ప్రవేశించారో, అప్పుడే తాము ప్రభుత్వపదవిని వదలి ప్రతికూలపక్షంగా ఉండదలచామని ఆయన తెలియజేశారు.

కాంగ్రెసుపార్టీనుంచి కొత్తగా రాజీనామా పెట్టిన సర్దార్ పత్తేసింగ్ నిన్న ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెసు పార్టీలో వ్యక్తి కానీ, సాంఘికగానీ, త్యాగబుద్ధికానీ లేనే లేవనీ, ఎప్పుడూ అంతఃకలహాలతో నిండి ఉంటున్నదనీ ఆరోపించారు. కాంగ్రెసుపార్టీలో అధికారమంతా ఒక మతివర్గవాదపుముఠా చేతిలో ఉన్నదనీ, తమపార్టీ ముఖ్యమంత్రిని ద్రోహం చేసి కిందకు పడితోయ్యటానికి వారు ప్రయత్నిస్తున్నారనీ, అటువంటి పార్టీలో వ్యక్తిని ఎప్పటికీ సాధించలేమనీ ఆయన అన్నారు.

మంత్రివర్గ నిర్మాణం వాయిదా

పాటియాలా, ఏప్రిల్ 19 పెప్సూ యునైటెడ్ ఫ్రంటు నాయకుడు గ్యాన్‌సింగు రారెవాలా ఇంకా మంత్రివర్గ జాబితాను పూర్తి చేయలేదు. అందువల్ల నేడు జరగవలసిన్న జాబితా సమర్పణ రేపటికి వాయిదా పడ్డది.

రాజప్రముఖ్ తనరాజీనామాను అంగీకరించిందీ లేనిదీ ఇంకా తనకు తెలియజేయలేదని కర్నల్ రఘుబీర్ సింగ్ నేడు యు. పి. ఐ. కి తెలియజేశారు. కొత్తమంత్రివర్గం ఏర్పడేవరకూ అధికారంలో ఉండవలసిందని కూడా తనకు రాజప్రముఖ్ చెప్పలేదని ఆయన తెలియజేశారు. తాను రాజీనామా ఇవ్వటానికి ముందు రాష్ట్రంలో ఉన్న 13 మంది రాజకీయ డిటెన్యూల విడుదలకు ఉత్తరువు చేశానని ఆయన తెలియజేశారు.

మద్రాస్ కౌన్సిల్‌కు మరికొన్ని నామినేషన్లు

నరసింహదేవర, మోటూరు

సత్యనారాయణ గార్లకు స్థానం

మదరాసు, ఏప్రిల్ 19. రాజ్యాంగంలోని సూత్రం 171 (3) (ఇ) ననుసరించి మదరాసు గవర్నరు ఈతిసవ వారిని మదరాసు లెజిస్లేటివు కౌన్సిల్ సభ్యులుగ నామినేటు చేసినట్లు ఇవాళ సాయంత్రం రాజ్ భవన్‌నుంచి ప్రకటించ బడింది.

(1) శ్రీ మోటూరి సత్యనారాయణ.
(2) శ్రీ నరసింహ దేవర సత్యనారాయణ.
(3) శ్రీ జి. వెంకటాచలం
(4 డాక్టర్ ఎస్. ముత్తులక్ష్మీరెడ్డి.
(5) శ్రీ టి. యం. బైరవీకామణి ఆచారియర్.
(6) శ్రీమతి ఆర్. ఎస్. సుబ్బలక్ష్మి
(7) శ్రీమతి కె. జాన్ వాలా
(8) శ్రీ పి. ఎస్. మూర్తాండంపిళ్ళై.

"ప్రపంచ సమస్యలన్నిటి పరిష్కారానికి కీలకం కొరియా"

సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీ ప్రకటన: ప్రత్యేక సమావేశావకాశంపై మౌనం

న్యూయార్క్, ఏప్రిల్ 18: ప్రస్తుతం ప్రపంచ సమస్యలన్నిటి పరిష్కారానికి కొరియా కీలకంగా ఉన్నది. అక్కడ యుద్ధవిరమణ ఒప్పందం కుదిరితే, ఇతర సమస్యలమీద కూడా సంప్రతింపులు సాగే అవకాశం ఏర్పడుతుంది, అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడించారు.

కొరియా యుద్ధవిరమణ సమస్యను చర్చించటానికి సమితి ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేయబడుతుందా అని ప్రశ్నించగా ఆయన సమాధానమివ్వలేదు. అటువంటి సమావేశం సెప్టెంబర్ లోపుగా ఏర్పాటయితే, సెప్టెంబర్ నెలలో న్యూయార్క్‌లో జరగవలసిన సమావేశం వాయిదా పడవలసి ఉంటుందని మాత్రం ఆయన అన్నారు.

యుద్ధ విరమణ

ఉపహారగానమని ఆంధ్రూ కౌన్సిల్

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 18: కొరియాలో యుద్ధ విరామ ఒప్పందం జరుగనున్నదనే అశాజనకములయిన వార్తలలో అధిక భాగము కేవలము ఊహాగానమని సమితి ప్రధాని కార్యదర్శి సహాయోద్యోగి ఆంధ్రూ కార్డియర్ నేడు యిక్కడ చెప్పారు.

గత మూడాంతముగ కొరియానుండి తిరిగి వచ్చిన ఈయన ప్రతికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు. కొరియాలో త్వరలో యుద్ధవిరామ ఒప్పందం జరుగనున్నదనే వార్తలకు మూలమేమో నాకు తెలుసు. ఈ మూలములలో కొన్ని నిరాధారములు. యుద్ధఖైదీలను మార్చుకొనే విషయంలో దాటరాని ప్రతిబంధన యేర్పడిందనే అభిప్రాయాన్ని నేను అంగీకరించజాలను. యుద్ధఖైదీల విషయంలోను ఇతర సమస్యలపైనను ఒప్పందానికి రావడం యిప్పటికీ సాధ్యమేనని నా అభిప్రాయము."

గంగానదిలో పడవ ప్రమాదం

32 మంది అదృశ్యం

బక్సార్, ఏప్రిల్ 18: 42 మంది ఎక్కిన పడవ గంగానదిని బక్సార్‌లో దాటుతుండగా పడవ తిలక్రిందులై మునిగింది. 42 మందిలో 10 మంది మాత్రం యీదుకొని ఒడ్డుకు చేరినారు. మిగిలినవారి మైనా రోజు ఆచూకీ లేదు. ఆ పడవలో వున్నవాళ్లందరూ జైలులో పనిచేసేవాళ్లే.

"నూతనరాజ్యాంగం అమలుకు వచ్చిన తరువాత నిజాంకు ప్రత్యేకాధికారాలేవీ లేవు"

హైద్రాబాద్ హైకోర్టు ఫుల్‌బెంచి అభిప్రాయం

హైదరాబాదు, ఏప్రిల్ 18: "భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నిమ్మట నిజాంకు ఎట్టి ప్రత్యేకాధికారాలూ లేవు"నని న్యాయమూర్తులు అన్వారీ, పాదతాలీఖాన్, శ్రీనివాసాచారి, వికల్ రావు శేషాంశే, జగన్మోహనరెడ్డిగారలతో కూడిన హైదరాబాదు హైకోర్టు ఫుల్ బెంచి నేడు తీర్పిచ్చింది.

కిత్తిశేషులు నవాబ్ కమల్ యార్‌జంగ్ ఎస్టేటుకు ఉత్తరాధికారులెవరంటూ వచ్చిన తగాదానొడ ఈ ప్రశ్న తలెత్తుతుంది.

తొమ్మిదిమంది వారసులను (సున్నుకొడుకులు, ఒక కూతురు, ముగ్గురు భార్యలు, యిద్దరు ఉంపుడుకత్తెలు) వదిలిపెట్టి నవాబ్ కమల్ యార్‌జంగ్ 1944-లో చనిపోయాడు. ఈ సంతతి సక్రమత్వాన్ని గురించి, ఆ భార్యల వివాహాన్ని గురించీ అక్షేపణ వచ్చింది. ఆయన వారసత్వాన్ని సరిగా విచారించి నివేదిక పంపడానికి నిజాంగారు 1944-లో ఒక విచారణ సంఘాన్ని నియమించారు. ఈలోగానే అకస్మాత్తుగా 'పోలీసుదర్శ' అంటూ ఒకటి మధ్యన వచ్చిపడింది. ఆ తర్వాత ఇంకొక విచారణ సంఘం నియమింపబడింది. ఆ సంఘం తగిన విచారణచేసి 1949 లో తన నివేదిక సమర్పించింది. ఆ సంఘంలోని అధిక సంఖ్యాకులు తెలిపిన అభిప్రాయాలను ముఖ్యమంత్రి ఆమోదించారు. వారు సిఫార్సు చేసిన వాలసులనూ, వారివారికి చెందదగిన వాటా పరిమాణాలను కూడా ఒప్పుకొన్నారు.

యీ వారసత్వాన్ని సవాలుచేస్తూ ఒక దరఖాస్తు కోర్టుకెక్కింది. దానిని మొట్టమొదట ఒక డివిజన్ బెంచి, తర్వాత ఒక ఫుల్ బెంచి, అటు పిమ్మట అంతిమంగా పెద్దదైన ఇంకొక ఫుల్ బెంచి విచారణచేసింది. ప్రభుత్వంవారి ఉత్తర్వు పరిపాలన వ్యవహారరూపమయిందా, లేక కొంతమేరకొంత న్యాయచట్టరూపమయిందా? దానిని తోసివేయడానికి హైకోర్టుకు అధికారమున్నదా, లేదా? విచారణ సంఘంవారి సిఫార్సులను మంజూరుచేయడానికి రాజ్యాంగం ప్రకారం ప్రత్యేకాధికారమున్నదా? అన్న ప్రశ్నలు విచారింపబడ్డాయి.

ప్రభుత్వంవారి (ముఖ్యమంత్రి) ఈ తీరం కొంతమేర కొంతమేర న్యాయచట్ట ప్రమేయం కలదేనని, కాబట్టి హైకోర్టు అధికారానికి లోబడి దేనని తీసుకు న్యాయమూర్తులూ ఒకే విధంగా తీర్మానించారు.

రాజ్యాంగం అమలుకు వచ్చిన తర్వాత విచారణ సంఘం వారి సిఫార్సులను మంజూరుచేయడానికి నిజాంకు ప్రత్యేకమైన అధికారమేమీ కనిపించదని న్యాయమూర్తులు అన్వారీ, పాదతాలీఖాన్, జగన్మోహన్ రెడ్డిగార్లు తీర్పిచ్చారు.

"సాధన గణితము"

Mathematics Text for I, II, III Forms. ఈ పుస్తకములందు విద్యార్థులకు గల అవసరములు వారికి సాధారణముగ గలుగు లోటుపాటులు పాడు చేయబడినవి అధ్యాయములు గమనింపబడి వారి పనుగుణ్యముగ పద్ధతులు చూపబడినవి. తగినన్ని యుదాహరణములు. పద్ధతులు చూపబడినవి. తగినన్ని మనోగణిత ప్రశ్నలు చేర్చబడినవి. పునశ్చింతన పత్రములు, పరీక్షాపత్రములు నొసగబడినవి. గణితసోపానములు, పత్రపటములు విరివిగా నుపయోగింపబడినవి.

పై పుస్తకములన్నియు T. B. C. వారిచే అభివృద్ధి కావింపబడినవి. పాఠశాలలందు పద్ధతులనుకొని ఉపాధ్యాయులు ప్రోత్సాహముగల నిరీక్షించుచున్నవి.....

"నూతన ఆదర్శ వాచకములు"

Parts I & II Detailed study for I, II & III Forms. ఈ వాచకములందలి మొదటిభాగము సామాన్య పాఠ్యభాగమునకు, రెండవభాగము ప్రత్యేక పాఠ్యభాగమునకును ఉపకరించును. వీనియందు నవ్యము, ప్రశంసనీయమునగు విశిష్టతలకలదు. వీనిలో ముఖ్యముగా గమనింపదగిన విషయము "వాక్యరచనము". సరళమునునగు శైలిలో వ్రాయబడినవి.

"సామితి మంజరి"

Detailed studyfor IV & V Forms. ఈ పుస్తకములందు సామాన్యపాఠములలో బాటు ఉత్తమపాఠములు నీయబడినవి. ప్రాచీనరచనలలో బాటు సుప్రసిద్ధులగు నాధునిక కవి పండితులరచనలు చేర్చబడినవి.

"సాధన గణితము"

Mathematics Text for I, II, III Forms. ఈ పుస్తకములందు విద్యార్థులకు గల అవసరములు వారికి సాధారణముగ గలుగు లోటుపాటులు పాడు చేయబడినవి అధ్యాయములు గమనింపబడి వారి పనుగుణ్యముగ పద్ధతులు చూపబడినవి. తగినన్ని యుదాహరణములు. పద్ధతులు చూపబడినవి. తగినన్ని మనోగణిత ప్రశ్నలు చేర్చబడినవి. పునశ్చింతన పత్రములు, పరీక్షాపత్రములు నొసగబడినవి. గణితసోపానములు, పత్రపటములు విరివిగా నుపయోగింపబడినవి.

ఆత్మారాం & కో,
పబ్లిషర్లు, అనంతపురము.

వరా:—ఎలిమెంటరీ పాఠశాలలకు మా "సాధన వాచకము"లు పెట్టించుకొనుటకు ఆంధ్రదేశమంతటను ప్రయత్నములు కావలెను. భారాళమైన విజంధనలకు వ్రాయుడు.

'రివాల్వింగ్ నిధి' విషయమై ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ

మదరాసు, ఏప్రిల్ 19: "ఆహారఉద్యమం ఏర్పడిన ఈ రోజుల్లో ఉత్పత్తిని అధికంచేయుటకు శ్రద్ధవహించుట అవసరం. కనుక భూమితనఖాబ్యాంకులు భూమిని అభివృద్ధి చేయుటకు వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని సహకారశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సూచించారు.

రాయలసీమ జిల్లాలలో వాయిదా మొత్తములు బకాయిలు పడకుండా చెల్లించుటకు సౌకర్యము ఇచ్చుటకు సమావేశమువారు సూచించినట్లు "రివాల్వింగ్ ఫండ్"ను ఏర్పాటు చేయుట గూర్చి శీఘ్రగ త్వరలో పరిశీలించగలమని కూడా మంత్రిగారు హామీ ఇచ్చారు.

శ్రీ జి. జానకిరాంచెట్టిగారి అధ్యక్షతతో మైలాపూర్‌లో భూమి తనఖా బ్యాంకు కార్యాలయంలో జరిగిన సెంట్రల్ సర్కిల్ సబ్ రిజిస్ట్రార్లు, శిక్షకులకు సూప్రవైజర్లు సమావేశమును సహకార శాఖమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభించారు.

శ్రీ సంజీవయ్యగారు సభను ప్రారంభిస్తూ ఇలా చెప్పారు:- "నన్ను ఆహ్వానించి భూమి తనఖా బ్యాంకులు ఎల్లప్పుడు పరిశీలిస్తున్నాయో తెలుసుకొనుటకు అవకాశ మిచ్చినందుకు అధ్యక్షునకు సభ్యులకు వందనములు. మనదేశమునకు అందులో ముఖ్యంగా మన రాష్ట్రమునకు వ్యవసాయం వెన్నెముక. భూమి తనఖా బ్యాంకులు రైతులకు సహాయం చేస్తూ గొప్పసేవ చేస్తున్నాయి.

మన రాష్ట్రంలో భూమి తనఖా బ్యాంకుల ఉద్యమం చాల ముందంజలో వుందని వినుటకు సంతోషంగా వుంది. ఈ మూడిరిగ చాలకొద్ది రాష్ట్రాలలో పనిజరుగుతోంది. ఇది మన రాష్ట్రమున కెంతయో గర్వించదగిన సంగతి.

ఇంతవరకు భూమి తనఖా బ్యాంకులు 861 లక్షలవరకు అప్పులు ఇచ్చినట్లు అంచేలవల్ల తెలుస్తోంది. ఇది రైతు ఋణమునకు తగినంత పెద్దమొత్తమనటానికి అవకాశంలేదు. ఆర్థిక పరిస్థితులు మారినందున ఋణబాధ మాంద్యం గోజుల్లో అయినంతభారంగ కనిపించక పోవచ్చును. కాన ప్రస్తుత ఆహార పరిస్థితులలో అధిక ఆహార ధాన్యోత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుంది. కనుక ఇచ్చట కూడిన వారు భూమి అభివృద్ధి చేయుటకు వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి.

వరసగా అయిదేళ్లనుండి కాలమానం బాగుండక కొన్ని జిల్లాలలో దుర్భిక్షం ఏర్పడింది. రాయలసీమలో పరిస్థితులుమరికొద్దిగా వున్నాయి. ఈ ప్రాంతంలోని రైతులు అప్పు మొత్తాలను చెల్లించుటకు వాయిదా అడుగుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం "రివాల్వింగు ఫండును" ఏర్పాటు చేయాలని సూచించి అందుకు విజయరాఘవాచారి కమిటీసిఫార్సును, ఇటువంటి పరిస్థితులలో అమెరికాలో అనుసరిస్తున్న విధానమును ఉదహరించారు. ఈ సూచనగూర్చి శీఘ్రగ త్వరలో పరిశీలించగలనని హామీ యిస్తున్నాను.

అనేక ప్రత్యేక మినహాయింపులు సౌకర్యాలు ఇచ్చి నా రాయలసీమ బ్యాంకులు ఆ ప్రాంతంలో యిచ్చిన అప్పు మొత్తం, ఇచ్చినవారి సంఖ్య స్వల్పంగా వుంది. సక్రమంగా సాగుచేయబడిన మెరకభూములు ఈమీద అప్పులు ఇస్తున్నాము ఇస్తాము. "సక్రమంగా సాగుచేయబడిన" అనే మాట

(4-వ కేజీ చూడుడు)

ఉపాధ్యక్షపదవికి రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భారతప్రభుత్వ ఉపాధ్యక్ష పదవికి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి నామినేషన్ నేటిదయం దాఖలుచేయబడ్డది. ప్లానింగ్‌కాగా మంత్రి గుల్జారీలాల్ నందా రిటర్నింగ్ ఆఫీసర్ వి. ఎన్. కౌలుకు ఈ నామినేషన్ దాఖలుచేశారు.

నామినేషన్‌ను ప్రధాని నెహ్రూ ప్రతిపాదించగా నందా అనుపరిచారు.

ఫోటో మార్కు పరిమళ వక్కపొడి
మంచి వాసనలతో తయారుచేసినది.
చాలా శ్రేష్ఠమైనది.

15 తులములు గల ప్యాకెట్లుగను, ఒక అణాకు గల టిన్నులు లూజుగను చాలా అనుకూలమైన ధరలతో F. O. R. మదరాసు డెలివరికి సప్లయి చేయగలము. పర్లాకిమిడి, రాజమండ్రి, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి మొదలుకొని అనేకమైన బోట్లలో చాలా ప్రసిద్ధి కెందినది. ఇంకా వక్కలు అనేకమైన రకములు చాలా సరసమైనధరలకు పంపగలము

A సుబ్రాయలు శెట్టి & సన్స్,
132, ఆదియప్ప నాయక్ వీధి, జి టి మద్రాసు.
టెలిగ్రామ్. "SUPERIOR" టెలిఫోన్. 4764

నేడే చూడండి
పి.యస్.వీ.ఎల్ వారి
ఆడబ్రతుకు
శ్రీరంజని.... కృష్ణకుమారి..
డైరెక్షన్ బి.ఏ.సుబ్బారావు

మీబిడ్డజబ్బుగానుండి అవస్థపడు చున్న యెడల బి. సి. పి. డబ్లియు

గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, ఇంక విరేచనములు, వంద్లువచ్చుకాలమునసాధారణముగకలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL

కలకత్తా, బొంబాయి, కౌన్పూరు.

ఏజంట్లు: ఎఫ్. దేశాయి గొండర్ & కో., 41, బందరువీధి, మద్రాసు.

పైకప్పుకడ్డీలు

పర్శ్లిలు లేకుండ పైకిప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" డయామీటరు పైజులలో సప్లయి చేయబడును. వాడుకదార్లు వ్రాయండి మనీస్, రాయపురం, మద్రాసు.

అప్పులు

అతి సులభమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును. మీకు కావలసినది తెలుపుతూ వ్రాయండి. Noble Bros., Post Box No. 23, Baroda.

చిట్ టెండరు నోటీసు

హైవేస్ డిపార్టుమెంటు

విశాఖపట్టణము జిల్లాలో విశాఖపట్టణం అనంతగిరి అరకు రోడ్డుకు M 0/7 + 560 to 2/0 కౌక్ ఫాల్ టు సర్ ఫేసు (Conphalt Surface) వేయుటకు సీలు వేసిన టెండర్లు సూపరింటెండింగు యింజనీరు కాకినాడ వారివే 7-5-52 తేది సాయంత్రము 3 గంటల (I. S. T.) వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. ఆ రోజు సాయంత్రము 3 గంటల 15 నిమిషములకు (I. S. T.) టెండర్లు తెరువబడును.

2. టెండరు తాలూకు వివరములు, షెడ్యూల్లు తిత్సంబంధము లైన యితర డాక్యుమెంటులు ఒక్కొక్క సెట్టు 1-3 ఖరీదు రు. 20-0-0 + సేల్స్ టాక్సు రు. 0-5-0 (తిరిగి వాపసు కాబడదు) 16-4-52 తేదినుండి ఆఫీసు పని చేయు దినములలో పై సొమ్ము చెల్లించిన చలానాతో పదుగురుమీద ఆఫీసు మేనేజరు వారివద్ద పొందవచ్చును.

3. టెండరులో ప్రథమ ధరావత్తు సొమ్ము రు. 1,900/- లకు చలానా యున్నూ టెండరు నోటీసు మూడవ పేరాలో వుదహరించిన ఇన్‌కమ్ టాక్సు సర్టిఫికెటుయున్నూ తిప్పివ్రాయబడినవి కలదు.

(సం) ఎం. ఎన్. కామత్,

హైవేసు సూపరింటెండింగు యింజనీరు, 1 వ సర్కిలు, కాకినాడ.

మద్రాసు ప్రభుత్వము

పారిశ్రామిక, వాణిజ్యశాఖ

సైంటిఫిక్ గ్లాస్ ఆపరేటస్ ఫాబ్రికేషన్లో శిక్షణ కొరకు మద్రాసు గవర్నమెంట్ సైంటిఫిక్ గ్లాస్ బ్లోయింగ్ సెంటర్లో ప్రవేశమునకుగాను దరఖాస్తులు పంపకోరబడినది.

ప్రవేశమునకు కావలసిన కనీస యోగ్యత కాలేజి చదువుకు అర్హత గల యస్. యస్. యల్. సి. శిక్షణ ఒక సంవత్సర ముండును. ఈ పరిశ్రమలో పని చేయుచున్న పనివారికి ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 18-20 సం.ల మధ్య ఉండవలెను. స్టైపెండు రూ. 25/- చొ. న స్టయిపండు గ్రాంటుచేయబడును. దరఖాస్తు ఫారములుగానూ, స్వంతర్క అడ్రసు వ్రాసి సరిపోవునంత స్టాంపు అంటించిన కవరు మాత్రము పంపుచు దిగువ అడ్రసుకు వ్రాయవలెను.

"The Officer - in - charge, Government Scientific Glass Blowing Training Centre, Old Civil Jail Compound, Broadway, Madras." దరఖాస్తులు తీసికొనుటకు కడవటి తేది 5-5-1952.

యం. టి. రాజు,

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు. 10-4-52.

శావలెసు

మద్రాసులో రీజనల్ సేల్సు మానేజరుగా పనిచేయుటకు వ్యాపారిరుచి కలిగి, సమర్థుడైన యువకుడు కావలెను. నెల 1-కి రు. 275/-లు. ఆపైన డ్రాబెలెంస్ క్రింద (వర్యటనలో ఉన్నప్పుడు) రెండవ తరగతి రైల్వే ఫేర్, ఆఫీసు అద్దె, సెక్రటరీఖర్చు అభ్యర్థికి, కలకత్తాలో శిక్షణకాలమున హాల్టేటి క్రింద రు. 50/-లు ఇవ్వబడును. రు. 700/-ల విలువ గల సదుపులమీద నగదు సెక్యూరిటీ. వివరాలకు వ్రాయండి: General Manager, E. N. T. S. Ltd., 7, Pollock St, Calcutta 1.

అనంతపురం జిల్లాలో క్షామనివారణ కృషి

ప్రభుత్వోద్యోగుల కార్యదీక్షను గవర్నరు ప్రశంస

అనంతపురం, ఏప్రిలు 15: గత మార్చి నెలలో ఈ జిల్లా క్షామప్రాంతాలలో పర్యటించిన మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు. క్షామ పరిస్థితులను సరించి, తిన్నివారణకు ప్రభుత్వోద్యోగులు చేస్తున్న కృషినిగురించి తమ అనుభవాలనుజిల్లాకు లెక్కరుకు. తెలుపుతూ లేఖ వ్రాశారు. క్షామప్రాంతాలలో ప్రజల ధైర్యాన్ని సహనాన్ని గవర్నరుగారు చాలా మెచ్చుకొన్నారు. స్వల్ప వ్యవధిలో జిల్లాలో తమ పర్యటనకు ప్రభుత్వాధికారులు చక్కని యేర్పాట్లు చేసినందుకు వారి అభినందించారు. అసలే కార్యభారం ఎక్కువగాఉన్నా, క్షామనివారణ కృషిని గూడా పైనవేసుకొని, గట్టిపట్టుదలతో అధికారులు కృషిచేయడం ప్రశంసాపాత్రంగా ఉందని గవర్నరుగారు యీ లేఖలో పేర్కొన్నారట. (స్వ. వి.)

గవర్నర్‌పద్దకు కిసాన్ కార్యకర్తల రాయబారం

ఖుదిన పలి, ఏప్రిల్ 17: చిత్తూరు జిల్లా కిసాన్‌సభ కార్యకర్తలు 500 మంది ట్రావెలర్స్ బంగళా వద్దకు ఊరేగింపుగా వెళ్ళి, గవర్నరు గారికి తమ కష్టనిష్ఠురాలను తెలుపుకొన్నారు.

బంగళానుంచి గవర్నరు గారు కారులో బయటికి పోబోతుండగా యీ కార్యకర్తలు కారు ఆపి, తమ విన్నపాలను వినాలని పట్టుబట్టారు. గవర్నరుగారు కారుదిగి కార్యకర్తల నాయకులను చెప్పిన విషయాలను సావధానంగా విన్నారు. చిత్తూరు జిల్లాను క్షామప్రాంతంగా ప్రకటించాలని చౌకధాన్యం దుకాణాల్లో ధాన్యం తక్కువధరలకు అమ్మించాలని గవర్నరుగారిని కోరారు.

గవర్నరుగారు సమాధానం చెబుతూ ధాన్యం తక్కువధరకు అమ్మించే ప్రయత్నం చేస్తామనిఅన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్షామ నివారణ పనులను వివరించి, కిసానులంతా ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతపురం క్షామ నివారణ కమిటీ

విరాళాలకోసం విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 15: మద్రాసు రాష్ట్ర క్షామ నివారణనిధికి అనుబంధశాఖగా యిటీవ యేర్పాటు చేయబడిన క్షామనిధి సేకరణ సంఘంవారు, జిల్లా కలెక్టరు అధ్యక్షతన తొలిసారిగా సమావేశమై, ధనధాన్యాది రూపములో విరివిగా విరాళాలివ్వవలసినదిగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేశారు. జిల్లాలోని శాసనసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులు గెజిటెడ్ ఆఫీసర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు రాష్ట్ర క్షామనిధి సంఘ సభ్యులుగా వ్యవహరిస్తూ, తమ తమ ప్రాంతాలలో విరాళాలు సేకరించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ట్రెజరీ డిప్యూటీ కలెక్టరుగారిని గౌరవ కోశాధికారిగా వ్యవహరించాల్సిందిగా కోరారు. 200రసీదుపుస్తకాలను ముద్రించుటకు నిశ్చయించారు.

అనంతపురం జిల్లా కో ఆపరేటివ్ స్టోర్సు విరాళం

అనంతపురం, ఏప్రిల్ 15: అనంతపురం జిల్లా కో ఆపరేటివ్ సేల్సు సొసైటీ అధ్యక్షుడు యం. మల్లిరెడ్డిగారు స్టోర్సు డైరెక్టర్లను సమావేశపరచి, క్షామనిధి విరాళంకోసం జిల్లా కలెక్టరుచేసిన విజ్ఞప్తి విషయం చర్చించారు. సభ్యుల సమష్టి ప్రయోజన నిధినుంచి 2 వేల రూ.లను విరాళంగా యిచ్చుటకు డైరెక్టరు సుముఖత తెలిపారు. ఈ విరాళంతో చేనేత బట్టలను కొని, అవసరార్థులకు యివ్వాలని డైరెక్టరు అభిప్రాయపడ్డారు. డైరెక్టరు అధికార రీత్యా విరాళమునుమంజూరు చేయుటకు త్వరలోనే సమావేశం కానున్నారు. సంతోషస్వాంతి సంఘ సభ్యులకు మల్లిరెడ్డిగారువిందు చేశారు. ఎలాంటి కష్టాలలోనైనాసరే సంతోషంగా గడుపుతూ, యితరులకు సంతోషం సమకూర్చడమే యీ సంఘీయుల ఆదర్శము.

రాయలసీమకు సహాయం

ఒరిస్సా ఆదివాసుల 'ఉదుతాభక్తి' విరాళం

కటకం, ఏప్రిల్ 18: మయూర్‌భంజ్ జిల్లా మేందరుండి సేవాశ్రమం పాఠశాలలోని ఆదివాసులు ఒకరాత్రి భోజనం మాని చేసి మిగిల్చిన రూ 10/- లను రాయలసీమ క్షామనివారణ నిధికి గాను ఒరిస్సాముఖ్యమంత్రికి పంపారు.

తణుకులో ఐక్య కమిటీ

తణుకు, ఏప్రిలు 15: రాయలసీమ క్షామనివారణకు అన్నిపంథాలు చెరుగు చెరుగుగా విడివిడిగా చేసిన పనుల శ్రమను సమీకరించి విశ్వముఖంగా పని చేయుటకు ఈ దిగువ వారితో ఒక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినది. యిదివరలో బార్ ఎసోసియేషన్ వారు కొంతసహాయం; తణుకు బోర్డు హైస్కూలువారు కొంత ధాన్యం, భృత్యాలు; నగదూ పనులుచేసిన పంగతి ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే.

అధ్యక్షులు:- శ్రీ ముద్దులూరి మరిశ్చంద్రప్రసాద్ గారు, కార్యదర్శి వి. వి. యస్. శెట్టిగారు, కోశాధికారి జిల్లా మార్యనారాయణ శెట్టిగారు, సభ్యులు: శ్రీ ముదిగొండ జగన్నాథశాస్త్రి తెన్నేటి కోదండరామయ్య, డా॥ సంపద శేషగిరిరావు, డా. మలపాక రామమూర్తి, కొత్రాలపల్లి సుబ్బారావు, వంక సత్యనారాయణ, చెరుకుపాడు నరసింహంపంతులు, టి. వి. సుబ్బారావు, జి. (త్రయ్యయ్యశాస్త్రి) నల్లజర్ల నారాయణరావు, పాతాప్రగడ శ్రీరామారావు, యర్రమిలి వరసింహారావు గార్లు ఊరిమిటి నిధివసూళ్ల పని ప్రారంభించినది. (స్వ. వి.)

బళ్లారిజిల్లా క్షామ నివారణ సంఘ సమావేశం

బళ్ళారి, ఏప్రిల్ 14: బళ్ళారిజిల్లా క్షామ నివారణ సంఘ శాఖవారి ప్రథమ సమావేశం స్థానిక జిల్లాబోర్డు ఆఫీసులో గత శనివారం జరిగెను, శ్రీ సుబలేశ్వరప్ప గార్యత్రులి వహించారు. మంత్రియైనందుకు డా॥ నాగనగౌడు గారి నభినందించుచు తీర్మానం చేశారు. అనంతరం ఈ క్రింది ఉప సంఘములను ఏర్పాటు చేశారు.:- వినోద ప్రదర్శన కమిటి- డా॥ లక్ష్మణ- కార్యదర్శి; జి. యస్. సహాయ కార్యదర్శి.

ధనసేకరణ కమిటి-అబ్దుల్ ఖాదర్ సాహెబ్- కార్యదర్శి, వి. జి. భాటియా, సహాయ కార్యదర్శి.

సాంఘిక కమిటి-డి. హెచ్. వంకోబరావు, కార్యదర్శి; జి. నాగభూషణం, సహాయ కార్యదర్శి.

సినిమా, స్థానిక శాఖలవారు విరాళముల నివ్వవలెనని తీర్మానించారు. సర్వరావు సీట అస్. ఎస్. ఎస్.

రాయలసీమ సహాయక కమిటీ

సర్వరావుపేట, ఏప్రిలు 16: ఈ నెల 12 వ తేదీ యీ పట్టణప్రముఖులు సర్వరావు పేట తాలూకా ఆర్. ఎస్. ఎస్. అర్గనైజర్ శ్రీ కొమరవోలు నారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమై, రాయలసీమ సహాయంతో సమితిని యేర్పాటు చేసుకొన్నారు. నల్లపాటి వెంకట్రామయ్యచౌదరిగారు అధ్యక్షులు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఇలింద్ర రంగనాయకులు, కౌన్సిలర్ అని పెట్టి కోటిలింగం గారలు ఉపాధ్యక్షులు అంగర వెంకటలక్ష్మి నారాయణరావుగారు కౌగ్యదర్శి గోపరాజు వెంకటేశ్వర్లుగారు సహాయ కార్యదర్శి పాలపర్తి వీరాంజనేయులు గారు కోశాధికారి.

ఈ సహాయతా సమితి ఆధ్వర్యాన సాయంత్రం బహిరంగసభ జరిగింది. కొమరవోలు నారాయణరావుగారు రాయలసీమ పల్నాడు వినుకొండ ప్రాంతాల పరిస్థితి వివరించారు. వసూలైన నిధిని కేంద్రసమితి(విజయవాడ)కు పంపుటకు నిర్ణయం జరిగినది. క్షామ బాధితుల సహాయార్థం సర్వరావుపేట పురపాలక సంఘం భూరివిరాళమివ్వవలసిందిగా కోరుతూ సభలో తీర్మానించారు.

ఏలూరు ఆర్. ఎస్. ఎస్. సహాయక సమితి స్థాపింపబడుట

ఏలూరు, ఏప్రిలు 16: రాష్ట్రీయ స్వయం సేవక సమితి వారి ఏలూరు శాఖవారు నిన్న శ్రీ ముదిగొండ రామలింగంగారి అధ్యక్షతన సమావేశమై రాయలసీమ క్షామనివారణ నిమిత్తం ధన ధాన్యాది కొలకు వసూలు చేయ తీర్మానించారు. అందు నిమిత్తం స్థానికంగా శ్రీ ఆర్. వి. రామారావు నాయకుని గౌరధ్యక్షులుగాను శ్రీ కల్లూరి నరసింహారావుగారుపాధ్యక్షులు గాను, శ్రీ డి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం రామలింగంగార్లు కార్యదర్శులుగాను, శ్రీ పి. శివగోపాచార్యులు గారు కోశాధికారులు గాను యితర సభ్యులతోనూ ఒక సంఘం ఏర్పాటుచేశారు. సమితి వారు యీ నెల 15 మొదలు 22 వరకూ 'భిక్షాగ్రహణ' వారంగా జరపడానికి తీర్మానించి ఆప్రకారం జట్లు జట్లుగా యింటింటా తిరిగినమూళ్ళు చేస్తున్నారు.

పెనుకొండ క్షామనివారణకమిటీ

ఈ తాలూకాలోని (అనంతపురం జిల్లా) వివిధ ఫిర్కాల ప్రముఖులు 13వ తేదీన పెనుకొండలో సమావేశమై, తాలూకా క్షామ నివారణ సంఘాన్ని యేర్పాటు చేసుకున్నారు. "మెవరు ఇరిగేషన్ ప్రాజెక్టులు భారీయెత్తున ప్రారంభించాలని; ప్రతి గ్రామములోనూ చౌకరు కాణాలు యేర్పాటు చేయాలి, ప్రతిచౌకధాన్యం దుకాణాలలోనూ, బీదల కొనుగోలు శక్తికి తగినట్లు రూ.కి వాలుసు శేర్లకు తక్కువ గాకుండా బొన్నలు ఇవ్వించాలి. ఫిర్కా కేంద్రంలో గడ్డినిల్వలు పెట్టి టన్ను 20/ చొప్పున అమ్మించాలని, తక్కావీ ఋణాలను త్వరగా మంజూరు చేయాలని, గంజికేంద్రాలను, నీళ్లగంజకేంద్రాలు, సంకటిముద్దలు యిప్పించాలని, "రాయలసీమ క్షామ నివారణ కమీషనర్ ప్రధాన కార్యాలయమును రాయలసీమలోనే యేర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పై సమావేశంలో తీర్మానించారు.

చిత్తూరుజిల్లా గ్రామాల్లో క్షామనివారణ కమిటీలు

చిత్తూరుజిల్లా క్షామనివారణ కమిటి గౌరవ అర్గనైజరు పి. సి. నారాయణశెట్టిగారి అధ్యక్షతన యీ నెల 14 వ తేదీన బసువారిపల్లి గ్రామస్థులు సమావేశమై, యీదిగువ వారితో క్షామ నివారణ కమిటీని యేర్పాటు చేసుకొన్నారు. వి. సుబ్రహ్మణ్యరెడ్డి (అధ్యక్షుడు) బి. ఆర్. వేలాయుధుని శెట్టి (కార్యదర్శి), అన్నయ్య నాయకుడు పి. యర్రయ్యనాయుడు, వి. మునస్వామినాయుడు, వజ్రవేలు పిళ్ళై, కె. రంగసామిశెట్టి, బి. నాగిరెడ్డి జి. రామలింగము నాయుడు పి. స్వామినాథన్, లోతిక మటక్ నరహరి పేటనుంచి కోలాపూరు కు రోడ్డు వేయించాలని, పశువుల నీటి సౌకర్యానికి యెర్రగుంట చెరువును బాగామరమ్మతుచేయించాలని, అంచనాలు పూర్తిఅయివున్న బంగారు చెరువుపని ప్రారంభించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ యీ కమిటీవారు తీర్మానించారు.

పాపనముద్రం

పాపనముద్రం గ్రామస్థులు చిత్తూరు జిల్లా క్షామనివారణకమిటి గౌరవ అర్గనైజరు పి. సి. నారాయణశెట్టిగారి అధ్యక్షతన యీ 14 వ తేదీన సమావేశమై యీ దిగువ వారితో క్షామనివారణకమిటీని యేర్పాటు చేసుకొన్నారు.

అధ్యక్షుడు ఇ. దేవరాజులురెడ్డి, కార్యదర్శి జె. ఓబులరెడ్డి, కె. దామోదరరెడ్డి, మేకల మునిరెడ్డి, ఆదియాలం గౌడు, వాసిపల్లె వెంకటరాయులు రెడ్డి, కె. సుబ్బారెడ్డి, స్వామినాథన్, గెడ్డం వెంకటరెడ్డి, వెంకటయ్య (హరిజన) మేకల చెంగారెడ్డి.

పాపనముద్రమునుండి గుడిపాల గ్రామానికిరోడ్డు వేయించాలని, ఉభయజిల్లాలకుప్పములకు మధ్యత్రాగు నీటి బావిని త్రివ్వించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (జ. వి.)

కడపజిల్లా క్షామనివారణసంఘ కార్యవర్గ సమావేశం

మంత్రులవద్దకు రాయబారం వెళ్ళడానికి నిశ్చయం

కడప, ఏప్రిల్ 16: ఈ జిల్లా క్షామనివారణసంఘ కార్యవర్గం ఇటీవల ఇక్కడి సమావేశమైనది. ఈ జిల్లాలో క్షామబాధితుల సహాయార్థం కొన్ని పనులు చేయించవలసిందని కోరుతూ విజ్ఞాపిక సమర్పించేందుకు మంత్రుల వద్దకు రాయబారం వెళ్ళాలని నిశ్చయించారు. వై. ఆదినారాయణరెడ్డి, పి. శేషయ్యశెట్టి, టి. బి. శ్రీనివాసరాఘవాచారి, జి. వెంకట్రామారెడ్డి, వై. ఈశ్వరరెడ్డిగార్లు ఈ రాయబార వర్గంలో వుండాలని నిర్ణయించారు. విజ్ఞాపిక తయారుచేసేందుకు ముసరిని నియమించారు. తాలూకా సంఘాలను ఈజిల్లా సంఘానికి అనుబంధించాలని కోరుతూకూడా తీర్మానించారు.

కరియప్ప పర్యటన విశేషాలు

భారత సర్వసేవాని జనరల్ కె. ఎం. కరియప్ప రాయచోటి వచ్చినప్పుడు, చూడవచ్చిన ప్రజలను తెలుసులో ఆదరంగా "బాగున్నారా?" అని అడిగారు. ఆయన అక్కడి వున్నది కొద్దిసేపేకావడంవల్ల ప్రజలతో అంతేసేపు గడపలేకపోయారు. ఆయనను దగ్గరగా పోయి చూడలేనివారు దర్శనం ఇవ్వమని పట్టుపట్టుగా జీపులో నిలబడి వారిని తృప్తిపరిచారు.

జనరల్ కరియప్ప ఆదినారాయణరెడ్డి, సయీద్ సాహెబ్, తిప్పారెడ్డి గార్లతో ప్రసంగిస్తూ, కొంత చమత్కారంగా కుటుంబస్థుల సంఖ్యను పరిమితపరచడానికి తీవ్రంగా పూనుకోవడం చాలా అవసరం అన్నారు. మన కొచ్చే ఇబ్బందులన్నిటికీ దైవాన్ని, ప్రభుత్వాన్ని నిందించడం సహజమేననీ అయితే ప్రజలు తమ కష్టాలను బాపుకొనేందుకు శ్రమించాలన్నారు. రాయచోటి తాలూకా అవసరాలను వారిదృష్టికి తేగా తిమ్మన్నలో ఒక్క ఈ తాలూకాయేకాక రాయలసీమ అంతా వున్నదన్నారు. (స్వ. సి.)

కాలేజి విద్యార్థులకు జూన్‌లో ప్రత్యేక పరీక్ష

అనంతపురం కళాశాల ప్రిన్సిపాలు ప్రముఖుల విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 16: తీవ్రక్షామంతో బాధపడుతున్న ప్రస్తుత పరిస్థితులనుదృష్ట్యా, పాస్ కాని విద్యార్థులకు జూన్‌లో ప్రత్యేక పరీక్ష పెట్టి మళ్ళీ ఒక సంవత్సరం అంతా చదివవలసిన అవసరమూ, ఆ రీత్యా తల్లిదండ్రులు బాధపడటమూ లేకుండా చేయవలసిందని స్థానిక ప్రముఖులు కొందరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌ను కలుసుకొని విన్నవించారు. ఆ మేరకు మహజరు పెట్టుకొంటే ఆలోచిస్తామని వారు అన్నారు. ఈ రాయబారంలో పాల్గొన్నవారు: ఎం. మల్లిరెడ్డి (కాలేజ పలహారసంఘ సభ్యుడు), ఇ. సుబ్బరామరావు, టి. కోదండరామరావు (పౌరుల ప్రతినిధులు), ఆర్. వంకోబరావు, ఎం. సిద్దియ్య (విద్యార్థి ప్రతినిధులు) గార్లు.

స్థానిక కో ఆపరేటివ్ స్వదేశీ స్టోర్స్‌కు ఈ సంవత్సరం బి. రంగనాథన్, జి. శేషశర్మ, బి. నారాయణరావు, ఎల్. రామచంద్రరావు, మునిరత్నం, జి. పుల్లన్న, ఎస్. ఆదినారాయణరావు, జి. సుబ్బరాయుడు, పి. యల్. నారాయణగార్లు డైరెక్టర్లుగా ఎన్నికైనారు.

గోరంట్ల సెహూలబోర్డు హైస్కూలు వార్షికోత్సవం జిల్లాబోర్డు అధ్యక్షులు కె. వి. వేమారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యక్షుడు ఎ. చిదంబరరెడ్డిగారు ఉపన్యసించారు. జి శివశంకరరెడ్డిగారు (ఎం. ఎల్. ఏ.) జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం ఆవిష్కరించారు. హెడ్మాస్టరు కె. వెంకటశేషయ్యగారు వార్షికనివేదిక చదివారు. డి. ఇ. ఓ., పుస్తకాలెక్కి ఆటలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు. (స్వ. వి.)

స్వామినాయుడు, వజ్రవేలు పిళ్ళై, కె. రంగసామిశెట్టి, బి. నాగిరెడ్డి జి. రామలింగము నాయుడు పి. స్వామినాథన్, లోతిక మటక్ నరహరి పేటనుంచి కోలాపూరు కు రోడ్డు వేయించాలని, పశువుల నీటి సౌకర్యానికి యెర్రగుంట చెరువును బాగామరమ్మతుచేయించాలని, అంచనాలు పూర్తిఅయివున్న బంగారు చెరువుపని ప్రారంభించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ యీ కమిటీవారు తీర్మానించారు.

పాపనముద్రం

పాపనముద్రం గ్రామస్థులు చిత్తూరు జిల్లా క్షామనివారణకమిటి గౌరవ అర్గనైజరు పి. సి. నారాయణశెట్టిగారి అధ్యక్షతన యీ 14 వ తేదీన సమావేశమై యీ దిగువ వారితో క్షామనివారణకమిటీని యేర్పాటు చేసుకొన్నారు.

అధ్యక్షుడు ఇ. దేవరాజులురెడ్డి, కార్యదర్శి జె. ఓబులరెడ్డి, కె. దామోదరరెడ్డి, మేకల మునిరెడ్డి, ఆదియాలం గౌడు, వాసిపల్లె వెంకటరాయులు రెడ్డి, కె. సుబ్బారెడ్డి, స్వామినాథన్, గెడ్డం వెంకటరెడ్డి, వెంకటయ్య (హరిజన) మేకల చెంగారెడ్డి.

పాపనముద్రమునుండి గుడిపాల గ్రామానికిరోడ్డు వేయించాలని, ఉభయజిల్లాలకుప్పములకు మధ్యత్రాగు నీటి బావిని త్రివ్వించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (జ. వి.)

కడపజిల్లా క్షామనివారణసంఘ కార్యవర్గ సమావేశం

మంత్రులవద్దకు రాయబారం వెళ్ళడానికి నిశ్చయం

కడప, ఏప్రిల్ 16: ఈ జిల్లా క్షామనివారణసంఘ కార్యవర్గం ఇటీవల ఇక్కడి సమావేశమైనది. ఈ జిల్లాలో క్షామబాధితుల సహాయార్థం కొన్ని పనులు చేయించవలసిందని కోరుతూ విజ్ఞాపిక సమర్పించేందుకు మంత్రుల వద్దకు రాయబారం వెళ్ళాలని నిశ్చయించారు. వై. ఆదినారాయణరెడ్డి, పి. శేషయ్యశెట్టి, టి. బి. శ్రీనివాసరాఘవాచారి, జి. వెంకట్రామారెడ్డి, వై. ఈశ్వరరెడ్డిగార్లు ఈ రాయబార వర్గంలో వుండాలని నిర్ణయించారు. విజ్ఞాపిక తయారుచేసేందుకు ముసరిని నియమించారు. తాలూకా సంఘాలను ఈజిల్లా సంఘానికి అనుబంధించాలని కోరుతూకూడా తీర్మానించారు.

కరియప్ప పర్యటన విశేషాలు

భారత సర్వసేవాని జనరల్ కె. ఎం. కరియప్ప రాయచోటి వచ్చినప్పుడు, చూడవచ్చిన ప్రజలను తెలుసులో ఆదరంగా "బాగున్నారా?" అని అడిగారు. ఆయన అక్కడి వున్నది కొద్దిసేపేకావడంవల్ల ప్రజలతో అంతేసేపు గడపలేకపోయారు. ఆయనను దగ్గరగా పోయి చూడలేనివారు దర్శనం ఇవ్వమని పట్టుపట్టుగా జీపులో నిలబడి వారిని తృప్తిపరిచారు.

జనరల్ కరియప్ప ఆదినారాయణరెడ్డి, సయీద్ సాహెబ్, తిప్పారెడ్డి గార్లతో ప్రసంగిస్తూ, కొంత చమత్కారంగా కుటుంబస్థుల సంఖ్యను పరిమితపరచడానికి తీవ్రంగా పూనుకోవడం చాలా అవసరం అన్నారు. మన కొచ్చే ఇబ్బందులన్నిటికీ దైవాన్ని, ప్రభుత్వాన్ని నిందించడం సహజమేననీ అయితే ప్రజలు తమ కష్టాలను బాపుకొనేందుకు శ్రమించాలన్నారు. రాయచోటి తాలూకా అవసరాలను వారిదృష్టికి తేగా తిమ్మన్నలో ఒక్క ఈ తాలూకాయేకాక రాయలసీమ అంతా వున్నదన్నారు. (స్వ. సి.)

సందిగొండ ప్రాజెక్టు వెంటనే నిర్మించాలి

చీరాల సభలో తీర్మానము

చీరాల, ఏప్రిల్ 16: గత ఆదివారంనాడు ఇక్కడి పులుపులశివయ్యగారి అధ్యక్షతను ఒక బహిరంగసభ జరిగినది. బాపట్ల యం. యల్. ఎ. పి. శ్రీకృష్ణగారు రాజగోపాలాచారి నామ సేవమును, మంత్రివర్గ ఏర్పాటును సమర్థించారు. ఆంధ్రరాష్ట్ర స్థాపన కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యమని, ప్రజల సర్వధా సహకరించాలని విజ్ఞప్తిచేశారు. శివయ్యగారు వినుకొండ తాలూకాలో ప్రజలు క్షామమువల పడుచున్న అవస్థలను వివరించారు. పి. శ్రీరాములు, జాగర్లమూడి లక్ష్మీనారాయణ గార్లు కూడా ఉపన్యసించాక, రాజగోపాలాచారి నామ సేవను, ప్రభుత్వ విధానమును సమర్థించుచూ, సందిగొండ ప్రాజెక్టును, క్షామ నివారణకు గాను వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేశారు.

బెజవాడ - బందరు రైళ్ళ ప్రయాణకాలం

బందరు రైల్వే ప్రయాణీకుల సభ తీర్మానం

బందరు, ఏప్రిల్ 14: బెజవాడ-బందరు ముఖ్య టపా తీసుకువచ్చే రైలు బండ్లను కొన్ని స్టేషన్‌లలో మార్చి మే ఆపి, 60 మైళ్ళ ప్రయాణము 2¼ గంటలలో జరుగునట్లు చేయాలని రైల్వే అధికారులను కోరుతూ నిన్న జరిగిన స్థానిక రైల్వే ప్రయాణీకుల సభలో తీర్మానించారు. కొళిపట్నపు నరసింహమూర్తిగారు అధ్యక్షతన వహించారు. బి. నాగేశ్వరరావుగారు రైల్వే అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం కనబడటంలేదనీ, ఢిల్లీలోని సెంట్రల్ రైల్వేబోర్డు వారివద్దకు రాయబారం వెళ్ళాలనీ, పార్లమెంటు మెంబర్ల ద్వారా ప్రయత్నించాలనీ సూచించారు. (స్వ. వి.)

నెల్లూరుజిల్లా కృషీకార్ లోక్ పార్టీ కార్యకర్తల సమావేశం

నెల్లూరు, ఏప్రిల్ 16: ఈ జిల్లా కృషీకార్ లోక్ పార్టీ కార్యకర్తల సమావేశం భారతీరంగారి అధ్యక్షతను మొన్ననిక్కడ జరిగింది. కందుల ఓబుల రెడ్డి, పి. రాజగోపాల్ నాయుడుగార్లు గూడా పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా లోని మెట్టతాలూకాల క్షామపరిస్థితుల్ని గూర్చి సమీక్షించి తిర్వాతి, పార్టీ నిర్మాణాన్ని గూర్చి చర్చించి, శ్రీ రామమూర్తిగారిని, జిల్లా పార్టీ ఆర్గనైజరుగా నియమించారు. ఒ. వి.

వేటపాలెంలో త్రాగుబోతు మరణం

ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

చీరాల, ఏప్రిల్ 16: వేటపాలెం వాస్తవ్యుడు దొగిపర్తి పోలయ్య తప్పతాగి వుండగా పోలీసులు కొట్టారని దానిమీదట అతడు మరణించాడనీ ఒక వార్తవచ్చింది. అధికార్ల విచారణానంతరం ఇద్దరు పోలీసులను సస్పెండు చేశారు.

ఈ సందర్భంలో ఈదిగువ వివరాలు తెలిశాయి: ఇద్దరు పోలీసులు వచ్చి తన భర్తను ఎక్కడికో తీసుకొనివెళ్లి కొంతసేపటికి తిరిగి తన యింటివద్ద విడిచిపెట్టి వెళ్లారనీ, వాళ్లు వెళ్లిన వెంటనే తన భర్త మరణించెనని పోలయ్య భార్య వేటపాలెం గ్రామ సర్పంచుగారికి ఫిర్యాదు చేసింది. ఆ రిపోర్టును గ్రామసర్పంచుగారు వేటపాలెంపోలీస్ సబ్‌యిన్‌స్పెక్టరు వి. లక్ష్మీన్నారాయణగారికి పంపారు. వారు దానిని రిజిస్టరు చేసుకొని పై అధికారులకు వెంటనే తెలిపారు. అంతట ఈ వూరి పోలీసు డి. వై. యస్. పి., వి. శోభనాద్రినాయుడు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు జె. సత్యనారాయణ నాయుడు, సబ్ మేజస్ట్రేటు చావా వెంకట్రామయ్యనాయుడు గార్లు వెంటనే వేటపాలెం వెళ్లారు. సబ్ మేజస్ట్రేటుగారు శవపంచాయతీ జరిపి మరణము అతితాగుడువల గాని, దెబ్బలవల్ల గాని కలిగి ఉండవచ్చునని తీర్మానించారు. తిర్వాతి శవమును డాక్టరు పరీక్ష కై చీరాల పంపారు. డాక్టరు కె. నరకటరెడ్డిగారు శవపరీక్ష గావించి కొన్ని పదార్థములను మద్రాసులో కెమికల్ ఎగ్జామినర్‌కు పంపారు. వారి జవాబుకు నిరీక్షిస్తున్నారు. బాపట్ల అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు జనాబ్ సుహమ్మద్ గౌస్ సాహెబ్ గారు వేట

క్రీడా రంగం

హెల్సింకీ ఒలింపిక్ పోటీలకు భారతీయ ప్రతినిధులు

కలకత్తా, ఏప్రిల్ 18: హెల్సింకీ (ఫిన్లాండ్)లో జరిగే ఒలింపిక్ పోటీలకు వెళుతున్న భారతీయ హాకీ, ఫుట్ బాల్, ఎథెలిటిక్ జట్లు జూన్ 25వ తేదీన చివరివారంలో కలకత్తానుంచి బయలుదేరుతారని, హెల్సింకీ చేరటానికి ముందు డెన్మార్క్ రాజధాని కోపెన్ హాగన్‌లో 15 రోజులు ఉండి శిక్షణ పొందుతారని తెలుస్తున్నది. ఇండియన్ ఫుట్‌బాల్ జట్టు కోపన్‌హాగన్‌లో అనేక జట్లతో పోటీచేస్తుంది. హెల్సింకీనుంచి తిరిగి వచ్చేటప్పుడు వారు స్వీడన్‌లలోనూ, ఇటలీ జర్మనీ, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలలోనూ ఆడుతుంది.

హాకీజట్టు డెన్మార్క్ జట్టుతో పోటీ చేస్తుంది. భారతదేశ ఎథెలిటిక్ జట్టు సభ్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే నిమిత్తం ఒక నిపుణుడిని నియమించటం జరిగింది.

ఫుట్‌బాల్ జట్టు 16వ తేదీ నుంచి ఇక్కడ శిక్షణ పొందుతున్నది.

పాకిస్థాన్ హాకీ జట్టుకు ప్రత్యేక శిక్షణ

లాహోరు, ఏప్రిల్ 17: హెల్సింకీ ఒలింపిక్ పోటీలలో పాకిస్థాన్ తిరుగు పోల్గొనే జట్టును ఎన్నుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభమయినవి. 64 మంది ప్రసిద్ధ ఆటగాళ్లకు వెలరోజుల పాటు లాహోర్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారిలో 18 మందిని ఎన్నుకుంటారు. శిక్షణ సమయంలో వీళ్లు బరువయిన కాలిజోళ్లను వేసుకుని ఆడటం అలవాటు చేసుకుంటారు. అంతే కాకుండా బురదతోనిండిన గ్రౌండు మీద ఆడటంకూడా అలవాటు చేసుకుంటారు.

యంత్రాలద్వారా గ్రౌండ్ మీద కృత్రిమపువాన జల్లుల్ని కురిపించటం కూడా జరుగుతుంది.

ఎగ్మూర్ స్టేడియం టెన్నిస్ కోర్టులు

మద్రాసు, ఏప్రిల్ 18: ఎగ్మూరు స్టేడియంలోని టెన్నిస్‌కోర్టులను మద్రాసులాన్ టెన్నిస్ సంఘం వారికి మద్రాసు మేయర్ సిఫుబత్తుల్లా నిన్న సాయంత్రం అప్పగించారు. ప్రముఖ ఆటగాళ్లకు ఆభ్యాసం చేసుకుండుకే కాక, కొత్త వారి రీలో నైపుణ్యాన్ని గుర్తించి, వారిని పైకితీసుకొని రావటానికి కూడా ఈ కోర్టులు ఉపయోగిస్తాయన్న ఆశను ఆయన వెల్లడించారు.

లాన్ టెన్నిస్ సంఘంవారు జరిపిన లీగ్ చాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన అడయార్ టెన్నిస్ క్లబ్ కైవశం చేసుకుంది. విష్ణుమోహన్‌కి శ్రీనివాసఅయ్యంగార్ మెమోరియల్ షీల్డును మేయర్ బహూకరించారు. దీనిని సంఘ కోశాధికారి ఎస్. రాజన్ ఏర్పాటుచేశారు.

జస్టిస్ సుబ్బారావుగారు టెన్నిస్ కోర్టులనుసంఘానికి అప్పగించినందుకు కార్పొరేషన్‌ను అభినందించారు.

సంఘ కార్యదర్శి ఎన్. కృష్ణస్వామిగారు మాట్లాడుతూ కొత్త ఆటగాళ్లను కనిపెట్టి శిక్షణ ఇవ్వటానికి లాన్ టెన్నిస్ సంఘం చేస్తున్న కృషిని వివరించారు.

జట్‌ప్రోల్ కప్ ఫుట్‌బాల్

మద్రాసు, ఏప్రిల్ 18: నేటి సాయంత్రం ఎస్. వి. ఎ. ఎ. గ్రౌండ్సులో జరిగిన జట్‌ప్రోల్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్స్‌లో బెంగళూరు కిన్నీ మిల్స్ జట్టు మినర్వా జట్టును ఓడించింది. (2-0). రేపు సాయంత్రం సెమీఫైనల్స్‌లో ఈ జట్టు బింగో స్పోర్ట్స్ క్లబ్ జట్టుతో పోటీచేస్తుంది. బెంగళూరు జట్టులో, చెలువీరయ్య ఈ రెండుగోలు లను చేశాడు.

రాజమండ్రి ఫుట్‌బాల్ టూర్నమెంటు

రాజమండ్రి, ఏప్రిల్ 17: ఆంధ్రా ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితాలు:-

(1) సి. ఆర్. దాస్ మెమోరియల్ (విజయవాడ) వారిని స్పోర్టింగ్ సంయోగాని యన్ (కాకినాడ) వారు ఒక గోలుతో ఓడించారు.

(2) రాయల్ క్లబ్బు (గద్వాల)వారు తటవర్తి రూపిక్యాలరావు మెమోరియల్ (భీమవరం) 3-1 గోలుతో ఓడించారు.

ఆగాఖాన్ హాకీ ఫైనల్‌లో తాతా జట్టు గెలుపు

బొంబాయి, ఏప్రిల్ 17: ఆగాఖాన్ హాకీ టూర్నమెంటు ఫైనల్‌లో నేటి సాయంకాలం తాతా స్పోర్ట్స్ క్లబ్ జట్టు గెలుపొందారు. తాతా జట్టు ఒక్కగోలుతో లూసియా నియన్సును ఓడించి వరుసగా మూడవ ఏడాది ట్రోఫీ గెలిచారు. ఆగాఖాన్ హాకీకప్ సమూనాలో ఒక చిన్న కప్ వారికి బహూకరించబడుతుంది.

ఫైనల్‌లో నిన్న మొదటి పర్యాయం జరిగిన ఆట డ్రా అయినది. ఈ రోజున ఎక్‌స్ట్రాటైమ్ ఇవ్వబడినది. ఎక్‌స్ట్రాటైమ్ ఆఖరన్యో సమయంలో తాతా ఆటగాడు కొట్టినప్పుడు గోలు చేశాడు.

ఈటూర్నమెంటు ప్రారంభమైన తరువాత ఇంతవరకు రెండు జట్లు మాత్రమే వరుసగా మూడుసంవత్సరాలు ట్రోఫీ గెలవడం జరిగినది. పూర్వం చెన్నైలో రెజిమెంటు బొంబాయి కష్టమ్సు ఈగౌరవం సంపాదించినవి.

గ్రామికవర్గాల ప్రావిడెంట్ ఫండ్

ప్రభుత్వ నూతన పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ చట్టంకింద భారత ప్రభుత్వం ఒక కొత్త పథకాన్ని తయారుచేసి వివిధ ఫ్యాక్టరీలకూ అధీప్రాంతాల నిమిత్తం పంపించింది. ఈ పథకం తమకు వర్తించరాదని మిషహాయింపును కోరినవారు మే నెల 7వ తేదీ లోపల దరఖాస్తులు పెట్టుకోవాలని తెలియజేయ బడ్డది.

ప్రావిడెంట్ ఫండ్ చట్టం కిందటి పార్లమెంట్ సమావేశంలో ఆమోదించబడ్డది. అది వస్త్ర పరిశ్రమ, కాగితం, సిగరెట్లు, ఇంజనీరింగు, ఇనుము, ఉక్కు, సిమెంటు మరియు పరిశ్రమలకు వర్తిస్తుంది. దీనిని ఏ విధంగా అమలు జరపాలి అనే అంశంమీద రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక శాఖా ప్రతినిధులు మార్చి 29వ తేదీన ఒక పద్ధతిని నిర్ణయించారు. ఈ పద్ధతిలో చెప్పబడ్డ అంశాలకు అనుగుణంగానో, లేక అంతకన్నా కార్మికులకు ఎక్కువ సౌకర్యాలు ఇస్తూనో ప్రావిడెంటు ఫండ్ అమలులో ఉన్న ఫ్యాక్టరీలకు మినహాయింపు పద్ధుపాయం ఇవ్వబడుతుంది.

మామూలుగా, ప్రావిడెంట్ ఫండులో పనిచేసే కార్మికుల అసలు జీతంలో కొంతిచ్చుకు మాత్రమే. ఈ చట్టంకింద వివిధ అలవెన్సులతో సహా మొత్తం జీతంలో 6¼% ని చెల్లించవలసి ఉంటుంది. పది సం॥ లకు లోపల సర్వీసుగల కార్మికులకు యజమానులు ఇచ్చేవరకు డబ్బురాదు. పదినుంచి పదిహేను సం॥ ల వరకూ సర్వీసు ఉన్న వారికి యజమానుడు చెల్లించే దాంట్లో సగంభాగం వస్తుంది. 15 మొదలు 20 సం॥ ల వరకూ సర్వీసు ఉన్నవారికి 60% వస్తుంది. 20 మొదలు 25 సం॥ ల సర్వీసు ఉన్నవారికి 75% వస్తుంది.

మినహాయింపు సౌకర్యం లభించని యజమానులు ప్రావిడెంటు ఫండును నిర్వహించటానికి అయే ఖర్చుకోసం, మొత్తంపొగ యే డబ్బులో 50% ని చెల్లించవలసి వస్తుంది. మినహాయింపు, సౌకర్యం లభించిన యజమానులు 2½% ఇస్తే సరిపోతుంది.

రేడియో

ఏప్రిల్ 21 సోమవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి).

సా॥ 5-30 జి. నాగరాజు (గాత్రం) 5-50 ఎ. రుక్మిణి వీణ 6-10 స్థానిక ప్రకటనల వాతావరణం 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం కృష్ణ పేజీ (దేశీయ గీతిక) విశేషాలు ప్రకటనల దరలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 నంగీత కీర్తన 7-45 పుడుషార్థములు (ప్రవచనం) 8 జి. నాగరాజు (గాత్రం) 8-30 ఎ. రుక్మిణి వీణ 9 ఆంగ్లమున వా॥ 9-15 అడుకాశన నవలా సాహిత్యం (ఆంగ్ల ప్రవచనం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతం 7-15 తమిళమున వా॥ 7-30 గౌరీశంకరనారాయణ్ (గాత్రం) 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 దండిక్కోట్టై ఎస్. సాంబమూర్తి వేణువు 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమాలిక (రి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము (తమిళం) 2-30 ఆనంద భారతి (కీర్తనలు) 4 మద్రాసు (బి) వరె 4-30 పాశ్చాత్య సంగీతము (రి).

సా॥ 5-30 ఎస్. ఎస్. జానకిరామ్ క్లారినెట్ 5-45 టి. వి. వీణ (గాత్రం) 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 వి. విజిత్రావు వీణ 7 గీత మంజరి (రి) 7-15 తమిళమున వా॥ 7-30 మద్రాసు (బి) వరె 7-40 మహమ్మద్ రఫీ (రి) 8 మద్రాసు (బి) వరె 8-30 కాత్రమంగళం వి. యస్. శ్రీనివాసన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠం (తమిళం) 9-30 మద్రాసు (బి) వరె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 పెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (రి) 7-30 మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 కారినెట్ నిలయ విద్యాసంఘం 2-10 హిందీపాఠం 2-30 మద్రాసు (ఎ) వరె 4 పీతామది గాత్రం 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-20 సాయంసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం కృష్ణవేణి (దేశీయ గీతిక) ప్రకటనలు దరలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జంత్రనమ్మేళనం 7-45 పడంగగ్ (మళయాళ ప్రవచనం) 8 ఎన్. వి. హంసాదమయంతి (గాత్రం) 8-30 మద్రాసు (ఎ) వరె 9-15 సంతుంవారి పిడి (నాటిక) రచన ఇనబూరి కామేశ్వరరావు 9-30 వై. రాజగోపాలన్ వయోలిన్ 10 గానమాలిక (రి).

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. వి. రామమూర్తి 7-45 జి. వంకటం 8 ఆంగ్లమున వా॥ 8-15 బ్యాండ్‌రామకటి శకుంతలా బాలకర్ణి 8-30 పజలే అమీద్ హుస్సేన్ ముస్లి 8-45 తర్జా షేక్‌దావూద్ 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 శాస్త్రీయ సంగీతం (రి) 12-50 మహారాష్ట్రీయమున వా॥ 1 మహిళామండలం రాజా రామమోహన్‌రాయ్ (ప్రవచనం) జి. వంకటం గాత్రసంగీతం వేణియకు తినే పిల్లలు దూపకం 1-30 ఆంగ్లమున వా॥ 1.40 గీతమంజరి 1-50 తెలుగున వా॥.

సాం॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు 6.15 పజలే అమీద్‌హుస్సేన్ ముస్లి 6-25 రజన్ శకుంతలా బి. కర్లీ 6-35 ఈ వారం లేఖలు 6-45 గ్రామసీమ రంతిదేవుని చరిత్ర పురాణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కొలుదారీ భూములు (ప్రవచనం) అధ్యాత్మ కీర్తనలు విశేషాలు వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 మహాలాక్షి బాయ్‌బాంద (ఉర్దూ ప్రవచనం) 8-30 వి. పి రామమూర్తి 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 బడక్కీవరండ్ (రి).

స్వరాజ్య సంరక్షణకు క్రమశిక్షణ అవసరం

వాయల్పాడువద్ద గవర్నరు ప్రసంగం

మీరు ప్రాంతంగా ప్రకటించాలని కోరవద్దని హితవు

పీలేరు, ఏప్రిలు 18: గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు చిత్తూరు జిల్లాలో నేడు మరికొన్ని గ్రామాలు పరిశీలించారు. వీరి పర్యటనలో ఇది 8వ రోజు. గవర్నరుగారు వాయల్పాడు పాలిమేర చెరువు పరిశీలించి పెద్ద గుంపు గోడుకు అడ్డంగా తీరిక చేసుకుకూచున్నారు. మురికొండరు గుంపుగా చేరారు. ఈళ్ళు పథ జరిగేబోటికి వచ్చేందుకు గవర్నరు కొరకు దారి చేసేందుకు రిజర్వుపోలీసులు కలుగచేసుకోవలసి వచ్చింది. ఇంతలో గవర్నరుగారు కొరుదగి జనం మధ్య పురాగా ఒక కార్యకర్త వారికొక విజ్ఞాపిక అందజేసి, దానిని ఆగ్రహావేశాలతో నోరుచించుకొని చదవడం మొదలు పెట్టాడు. అందులో ప్రభుత్వాన్నీ, ఉద్యోగులనూ, అసహకారులనూ అందరినీ దూషించి, ఆరోపణలు చేశాడు.

గవర్నరుగారు అతనికి అణకువనా, మర్యాదా అవసరమని హితవు చెప్పారు. మర్యాదఇచ్చి మర్యాద తెచ్చుకోవాలన్నారు. అక్కడ చేరిన వారిని ఉద్దేశించి, మనలో క్రమశిక్షణ అనేది ఆపరూపంగా ఉన్నదని, స్వరాజ్యం నిలుపుకోవటానికి అది అత్యంతఅవసరమని అన్నారు. ఇతరులను దూషించడం తేలికే. అయితే ఆ దూషించేవారు ఇతరులు తెలుసు ఇదే విధంగా దూషించే అహంకారం లేని విధంగా ప్రవర్తించాలి. ప్రభుత్వం యొక్కా, ఉద్యోగుల యొక్కా సదుద్దేశాలను మీరు గ్రహించాలి. అట్లా కాకుండా ప్రభుత్వోద్దేశాలలో నిజాయితీ లేదంటే ఉద్యోగులు ప్రజలలో నిజాయితీ లేదంటారు. ముందు మనలో లోపాలు తెలుసుకోవాలనే సంకల్పాన్ని గాంధీ అన్నారు. మీకు ఎవరో వచ్చి సహాయం చేస్తారని, చేయాలనీ భావించారు. కష్టపడి పనిచేసి మీ కష్టాలను తొలగించుకోవాలి. ఒక్కటడుగుతాను. మీపనిని మీరు సరిగ్గాచేశారా? ఇక్కడున్న వర్తకులు లాభం ఎక్కువ చేసుకోకుండా పరుకులు అమ్ముతున్నారా? కనుక ప్రభుత్వంలోనూ ప్రజలలోనూ కూడా మంచి వారూ, చెడ్డవారూ ఉంటారు. మంచిని గుర్తించి, చెడ్డను తొలగించుటకు ప్రయత్నిస్తూ ముందు ప్రజల అవస్థలను బాపటానికి పనులు జరిగేటట్లు చూడడం అందరి విధాయకమునూ. సాంత్వన మార్గాలలో పనులు సులభంగా, చురుకుగా జరుగుతాయి. కనుక ప్రజలు ప్రభుత్వంతో సహకరించి తమకు కావలసిన పనులు చేయించుకొని ఈ కపదశినుంచి గట్టెక్కాలని కోరుతున్నాను. అన్నారు గవర్నరుగారు, వాయల్పాడుకు నీటి సరఫరా త్వరలో చేకూర్చేందుకు జిల్లా కలెక్టరు పూనుకుంటారని చెప్పారు.

పీలేరులో

పీలేరులో గవర్నరుగారిని ఈ ప్రాంతాన్ని క్షామ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. గంజి కేంద్రాలలో ఇచ్చే గంజి ఆరోగ్యానికి భంగంగా వున్నదన్నారు. గవర్నరుగారు జవాబిస్తూ క్షామప్రాంతంగా ప్రకటించినా ప్రకటించక పోయినా పనులు జరిగి ప్రజలకు సహాయం లభ్యం కావడం ముఖ్యమన్నారు. ప్రభుత్వ ప్రస్తుతవిధానం వల్ల ప్రజలకు పనులూ ఆత్మగౌరవానికి బంగం లేనివిధాన భుక్తి లభిస్తున్నదనీ, క్షామప్రాంతంగా ప్రకటిస్తే అవట్టంప్రకారం చేయవలసిన పనులు చేయలేదని ఆక్షేపించడానికి అవకాశాలు కలగడం తప్ప మరే ఫలితమూ కలగదనీ అన్నారు. ఏమైనప్పటికీ ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తెస్తామన్నారు. క్షామప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వం వద్దకు రాయబారాలు నడపటం కంటే కష్టంగా వున్న చోట ప్రజలకు తిండి ఏర్పాటు చేయడం ముఖ్యమని తమ అభిప్రాయమన్నారు. ప్రజలు కష్టపడి ఆర్జించి జీవించాలనీ, ఒకరిముందు చెయిజాపి వారి దయాధర్మాలమీద బ్రతికరాదని అన్నారు. గంజిబట్లు ఎంతమంది ఆరోగ్యం భంగమయిందో తెలియరాలేదని అక్షేపించినా పేల ముందికి గంజి ఇస్తున్నారనీ, తిమువద్దకు పట్టి భిక్షాటనా రాలేదని అందుచేత గంజివిషయంలో భిక్షాటనను నమ్మజాలమనీ అన్నారు. చివరకు, ఈప్రాంతాన్ని క్షామప్రాంతంగా ప్రకటించాలని ఒత్తిడి చేయవలదని, అవిధంగా ప్రకటిస్తే ఇప్పుడు ఉంటున్న విధంగా కూడా ఉండలేదని గవర్నరుగారన్నారు. క్షామ నివారణకు సత్వర సహాయము చేస్తామన్నారు.

మదనపల్లిలో శాసన సభ్యులతో చర్చలు

మదనపల్లి, ఏప్రిల్ 18: గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు నిన్న మధ్యాహ్నం ఇక్కడి యీ జిల్లా శాసనసభ్యులతో క్షామనివారణ చర్యలు గురించి చర్చించారు. టి. ఎన్. వంకటసుబ్బారెడ్డి, పి. తిమ్మారెడ్డి, పి. ఆదికేశవులు నాయుడు, బి. కృష్ణమూర్తి, కె. వరదాచారి, టి. ఎన్. విశ్వనాథరెడ్డి (ఎం. పి.), ఆర్. బాధమునిరెడ్డి (ఎం. ఎల్. పి.) ఫాయిస్ కమిషనర్ మౌబాష్షాడీ, జిల్లాకోర్టు అధ్యక్షుడు ఎన్. పి. రెంగ్లాయి నాయుడు, లోగడ మంత్రిగా పనిచేసిన గురువాదం గార్లు యీ చర్చలలో పాలొన్నారు.

విశ్వనాథరెడ్డిగారు క్షామం తత్ఫలాలు వారిగా రాకుండా శాశ్వత నివారణ కార్యాలు అవసరమని చెప్పి, స్థానిక క్షామనివారణ సంఘం ఆ ఉద్దేశంతో తయారుచేసిన స్కీముల వివరాలతో విజ్ఞాపిక సమర్పించారు. వెంకటసుబ్బారెడ్డిగారు వ్యవసాయబుణాల పంపిణీకి ఎక్కువ సిబ్బందిని నియమించాలన్నారు.

ఆదికేశవులు నాయుడుగారు ఈ పంచవత్సరము ఎక్కువ మొత్తాలు మంజూరు చేయాలన్నారు. గురుపాదంగారు వ్యవసాయ పరికరాలనూ, ఎరువులనూ సహకారంలో సరఫరా చేయాలనీ, పాలార్ ప్రాంతంలో నూతుల తవ్వకానికి అననుకూల పరిస్థితి తొలగించాలనీ సూచించారు.

ఈ సమావేశానంతరం గవర్నరుగారు తీవ్ర క్షామానికి గురి అయిన గ్రామాలు వీక్షించడానికి బయలుదేరారు. వారు సమావేశం నుంచి ఇవతలకు వచ్చేసరికి పెద్ద జనసమూహం కనపడగా వారి వద్దకు వెళ్ళి, చెప్పుకొన్నదివిని, ప్రభుత్వం ప్రజల కష్టాలు తొలగించడానికి కాయకష్టులు కృషిచేస్తున్నదనీ, వారి కోరికలను తగురీతిగా తీర్చుతుందనీ చెప్పారు.

పర్యటనలో మొదట గవర్నరుగారు అంగల్లువెళ్ళారు. అక్కడ సీతారామరెడ్డిగారు స్థానికుల ఇబ్బందులు తెలుపుతూ విజ్ఞాపిక సమర్పించారు. తర్వాత ఋషివాలీ స్కూలుకు వెళ్ళారు. గోవిందనారాయణ పరంపేగారు స్వాగతమిచ్చి స్కూలు నూ, వ్యవసాయ డైరిఫారములనూ చూపించారు. అక్కడ అల్పాహారాలు అనంతరం గట్టు గ్రామం వెళ్ళారు. అక్కడ కూడిన ప్రజలు తమ అవసరాలు తెలుపుతూ విజ్ఞాపన సమర్పించారు. గవర్నరుగారు సమాధానమిస్తూ వీరి అవసరాలు తమకు బాగా తెలుసుననీ, ఇప్పుడు తాము ఇక్కడికి వచ్చినది. ప్రభుత్వం ఈ సమస్యయెడ ఎంతశ్రద్ధ వహిస్తున్నారో, కష్టాలనివారణకు ఎట్టి కృషి చేస్తున్నారో ప్రజలకునచ్చచెప్పడానికే నని అన్నారు. ప్రభుత్వం చేసే సదుపాయాలను సక్రమంగా పనియోగించు కోవాలన్నారు. గవర్నరుగారు ప్రజలతో కలిసి మెలసి మాట్లాడి వారు చెప్పుకొన్నది విన్నారు.

తర్వాత గవర్నరుగారు కొత్తకోట వళ్ళారు. పంచాయతిబోర్డు ప్రెసిడెంటు సి. కోదండరామారావుగారు స్వాగతపత్రం సమర్పిస్తూ, వైద్యసహాయం, నీటి సరఫరా, సురుసు పారుదల, ఎలెక్ట్రిసిటీ మొదలైన సౌకర్యాలకు ఎక్కువ సదుపాయాలు అవసరమన్నారు. గవర్నరుగారు సమాధానంలో బోర్డువారి కోరికలు సమంజసంగా వున్నాయనీ, ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయానికీ, నీటిసరఫరాకూ అధిక ప్రాధాన్యమివ్వాలనీ అన్నారు. ప్రస్తుతి ప్రభుత్వం పరప్రభుత్వం కాదనీ, ప్రజలు ఇచ్చిన వోట్ల ఫలితంగా ఏర్పడిన ప్రజల స్వంత ప్రభుత్వమనీ అన్నారు. ప్రకృతి దుర్వైపరీత్యాలను మానవులు సహనసాహసాలతో ఎదుర్కోవాలన్నారు. పరిస్థితి ఎంత తీవ్రంగా వున్నదో ప్రభుత్వానికి తెలుసుననీ, క్షామనివారణకు జరిగే కృషిలో ప్రజలు సహకరించాలనీ అన్నారు. మంచినీటి బావులు త్రివ్వేందుకు రూ. 150/-లు, వ్యవసాయానూతులు తవ్వేందుకు రు. 400/-లు బుణమిస్తున్నారనీ, ఈఅవకాశాన్ని బాగా ఉపయోగించుకోవాలనీ అన్నారు. ఈక్షామ నివారణపట్ల రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాన మంత్రి శ్రీజవహర్‌లాల్‌గార్లుకూడా అత్యంత శ్రద్ధాశక్తులు కనపరచి, సహాయపడుతున్నారన్నారు. కరువు పనులలో ప్రజలు ఎక్కువమంది చేరాలని విజ్ఞప్తిచేశారు.

అక్కడినుంచి గవర్నరుగారుబూర కొయలకోట వెళ్లారు. అక్కడ మంచినీటి నూతులకు రూ. 150/-లు చాలనీ ఎక్కువ మొత్తం అవసరమనీ ప్రజలంటారు. ప్రభుత్వం బాగా ఆలోచించి, లెక్కవేసి ఈ మొత్తం నిర్ణయించారనీ, ముప్పుం 7½ లక్షలు సుంజూరు చేశారనీ, అసలు ప్రజలు తాము మేం స్వంతిభగ్యతతో తివ్వుకోవాలని, అయినా ప్రభుత్వం చేసే సహాయం పోగొట్టుకోరాదని అన్నారు. అనుభవాన్నిబట్టి ప్రస్తుతి మొత్తాన్ని హెచ్చించవలసిన అవసరత కలదేమో ఆలోచించడమగునని కూడా అన్నారు. చెరువుగట్టుపై పుచ్చకాయలు పండించడానికి కర్షకులు వస్తుందన్నారు.

గవర్నరుగారు రాత్రి మదనపల్లి వచ్చారు. (స్వ. వి.)

సుధీర్ ఘోష్‌కు అమెరికా ఆహ్వానం

సెనేట్ కమిటీ ఎదుట సాక్ష్యం నిమిత్తం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: రాయబారి ఛెస్టర్ బౌల్స్ ప్రతిపాదించిన 26 కోటి డాలర్ల సహాయ సమస్యపై (అమెరికన్ ఆహ్వానము సమర్పించి) శ్రీ సుధీర్ ఘోష్ సెనేటు విదేశాంగ సంబంధాల కమిటీ యెదుట సాక్ష్య మివ్వడానికి అమెరికా పిలుస్తున్నారని తెలుస్తున్నది. ఘోష్‌గారు ప్రభుత్వ ప్రతినిధిగా కాక, వ్యక్తిగతంగా అమెరికా వెళుతూ వుండడంవల్ల భారతప్రభుత్వంతో ఆయన సంబంధాలు ఒరులుకోన్నాడు. మరిదాబాదు డెవలప్‌మెంటు బోర్డు కార్య నిర్వాహక పదవినుండీ, భారత ప్రభుత్వపు సలహాదారుల శాఖ ఉపసలహాగారు పదవినుండి ఆయన రాజీనామా యిచ్చారు. ఈ రాజీనామాను భారత ప్రభుత్వం అంగీకరించింది.

దేశాభివృద్ధికి ఇతర పార్టీలతో సహకారం

ప్రజాపార్టీ కేంద్ర నిర్వాహక వర్గ తీర్మానాలు

ఢిల్లీ, ఏప్రిలు 18: అఖిలభారత కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీయొక్క కేంద్ర నిర్వాహకమండలి ఢిల్లీలో రెండు దినములు సమావేశమై దేశంలోని రాజకీయ వ్యవహార పరిస్థితులను పర్యాలోచన చేస్తూ చర్చించింది. చివరతో సభ ముగిసినది. ఈ కేంద్ర నిర్వాహక మండలిలో సభ్యులైన జి. ప్రకాశంపంతులుగారు మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారపరిస్థితులను సభలో వివరించి చెప్పారు. సభా సంతిరము పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యిలా అన్నారు:

మద్రాసు అసెంబ్లీ సభ్యులందు మొత్తము 875 మంది సభ్యులలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటులో చేరినవారు 167 మంది సభ్యులున్నారు.

అసెంబ్లీ సభాధ్యక్షుపదవికి యునైటెడ్ ఫ్రంటు తిరుపుడు ఒక అభ్యర్థిని ప్రత్యేకంగా నిలువబెట్టగలము. యీ అగ్రతుని ఎన్నిక మే 6 తేదీని జరుగుతుంది. యునైటెడ్ ఫ్రంటు నిలువబెట్టగల అభ్యర్థి గెలుస్తాడనే నమ్మకం మాకు ఉంది."

ఆచార్య కృపలానీగారు మాట్లాడుతూ, పెప్సూలో అనగా పాటియాలా తూర్పుపంజాబురాష్ట్రయూనియనులో కాంగ్రెసు మంత్రివర్గం ఏ విధంగా నిలువబడలేక పోయిందో అదేవిధంగా మద్రాసు రాష్ట్రంలో కూడా సంభవింపగలదని అన్నారు.

నిన్న యీ సభలో యీ క్రింది తీర్మానము చేయబడింది. సమష్టి లాభప్రయోజనములకు సంబంధించిన విషయములలో దేశాభ్యుదయ సాధకములైన యితరపక్షాలతో యీ ప్రజాపార్టీ సహకరించి పనిచేయుటకు సంసిద్ధముగా నున్నది. అయితే, ఏ సమష్టి ప్రయోజనాలకై సహకరించగలదో, ఆ సమష్టి ప్రయోజనములు యీ ప్రజాపార్టీయొక్క మూలసిద్ధాంతాలకు అనుగుణంగా ఉండాలి. సభలో చేయబడు క్రింది తీర్మానం చేయబడెను. సర్వోదయ సమాజ సిద్ధాంతములు అతి కఠిన నియమములుగా వర్తించవున్నయెడల ఆ సర్వోదయ సమాజ విధానమే దేశానికి నూతనఉత్తేజాన్నికలుగజేయగలదు. దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని లభింపజేయగలదు.

మరొక తీర్మానం చేసే యీ క్రింది రీతిగా చేయబడెను. కాంగ్రెసు పార్టీకి ఎన్నికలలో లభించిన వోట్లను బట్టియు, విజయములను బట్టియు చూడగా, ప్రవేశంలో ఆర్థిక సాంఘిక వ్యవస్థ సమూలంగా మారవలెననే కోరిక ప్రజలలో వ్యక్తమైనట్లుగా రుజువవుతోంది. కాని, ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించే పార్టీలు అభ్యర్థులు చాలామంది ఏర్పడడం మూలంగా ప్రజలకు ఏక లక్ష్యం లేకుండా చిత్త సంక్షోభంకలిగి వోట్లు చిందరవందరగా చిలిపోవడం తిటస్థించింది. ప్రజాభ్యుదయ సాధకములైన యితర పార్టీలకు అంగబలము, అర్థబలము సమృద్ధిగా సంఘటితము కాకపోవుటవల్లను, యీ ప్రజాభ్యుదయ పార్టీలు, అందులో ముఖ్యంగా ప్రజాపార్టీకి ఆ విధంగా ప్రతిబంధకములు ఏర్పడెను. అదినీ గాక ఘనికవర్గములు న్నూ ప్రజాసామాన్యమును వంచించెడి యితర వర్గములున్నూ అధికారంలో ఉన్న పార్టీని అభిమానించడం మూలంగా ప్రజాభిప్రాయం సర్వంగా వోట్ల రూపంలో వ్యక్తంకాలేదు. ఎన్నికలలో అనేక అక్రమాలు జరిగాయి. యిటుమీదా అధికారవర్గ పక్షానికి అనుకూలించినవి. వీటి విషయమై విచారణ జరగాలి.

దేశములోని ఆర్థిక సాంఘిక విషయములలో ప్రజాబాహుళ్యము నందు సర్వసమత్వమును సాధింపగల్గినది. సర్వోదయ ధర్మమూర్తమై యున్నది. ఇది గాంధీతత్వము వినుసరించిన వ్యవహార విధానం. దీని నే ప్రజాపార్టీ కరసాధిస్తోంది.

ప్రజాపార్టీయొక్క నియమ నిబంధన విధానమునుగూర్చి చర్చింపబడెను.

మైసూరు అసెంబ్లీ కౌన్సిలు అధ్యక్షులు

జూన్ నెలలో ఎన్నిక

బెంగుళూరు, ఏప్రిల్ 18: త్రోత్తగా ఏర్పాటైన మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షుని ఎన్నుకొనడానికి గాను జూన్ 16, 17 తేదుల్లోనూ, అలాగే మైసూరు లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకరు ఎన్నికకై జూన్ 18వ తేదీనాడూ సమావేశమవుతాయని మైసూరు సమాచారశాఖామంత్రి ఎ. జి. రామచంద్రరావుగారు ఇవాళ ఇక్కడివెల్లడించారు.

జూన్ 19వ తేదీనాడు జరిగే కౌన్సిలు, అసెంబ్లీ సంయుక్త సమావేశంలో మైసూరు రాజప్రముఖ్ ఉపన్యసిస్తారు.

మైసూరు అసెంబ్లికి ఆంగ్లో-ఇండియన్ ప్రతినిధినామినేషన్

బెంగుళూరు, ఏప్రిల్ 18: సంస్థాన

గంటల పంచాంగం

నందన సంవత్సర చైత్ర బ॥ ఏకాదశి 1952 సం॥ ఏప్రిల్ 20 ఆదివారం
ఆ॥ ఏకాదశి సా 7-21 తె వా 8-39
నక్షత్రం ఉ 6-17 కు. రా 2-44 ల 4-16 కు.
బ॥ ద్వాదశి ఏప్రిల్ 21 సోమవారం
సో॥ ద్వాదశి సా 5-27 లా భా సా 7-29
నక్షత్రం తె 4-41 ల.

ఆంధ్రపత్రిక

ఒడు లేయని యొసరించినవరము,
యుత్రియము లిన మనంబున కగు దా
పొరులకు నవిపేయుటకుని పరాయణము
వరమదర్మవతముం కెల్లన్. (మహాభారతము)

నందన సం॥ చైత్ర బ॥ ఏకాదశి
ఆదివారం

నీరు సప్లయి సమస్య

పట్నాలు, పల్లెలు అనేభేదం లేకుండా చెన్న రాష్ట్రం యావత్తు తీవ్రమైన నీటికరువును ఎదుర్కొనవలసివచ్చింది. కృష్ణానదీ తీరాన్నవున్న విజయవాడ' గుంటూరు, కర్నూలు మొదలైన నగరాలు ఏస్థితిలో వున్నవో, కృష్ణకు రెండు వందల యాభైమైళ్ళ దూరాన వున్నపట్నమూ అదేస్థితిలో వుంది. అయిదు సంవత్సరాలుగా వర్షాలు లేనందువల్ల జలధారాలన్నీ దాదాపు ఎండిపోయినవి. కేవలం నూతులు, చెరువులపై ఆధారపడివున్న మిట్టప్రాంతాల్లో పరిస్థితులు దుర్భరంగా వుంటున్నవి. ఇతర అవసరాలకు ఎలావున్నా, కేవలం త్రాగేందుకు కూడా నీరు లభించనిప్రాంతాల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. అకాల వర్షాల వల్ల పంటలు పోవడం, అవసరమైన కాలంలో చినుకుపడక పోవడంవల్ల పైరువేసేందుకు కూడా వీలులేకపోవడం వల్ల రాష్ట్ర వ్యావసాయిక జీవనం పూర్తిగా దెబ్బతినిపోయింది. వరుసగా పంటలు పోవడంవల్ల ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. ఇప్పుడు త్రాగేందుకు నీరుకూడా లేకుండా పోతున్నది.

ఆహారధాన్యాల కొరతను తీర్చడానికి వున్న ధనాన్నంతా వ్యయపరచి అయినా విదేశాల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవచ్చును. ముందు ముందు మంచి రోజులు రాగలవనే ఆశతో ఆహార ధాన్యాల వాడుక ప్రమాణాన్ని తగ్గించుకొని కొనడుపిరితోనే కాలవచ్చు, కొన్నాళ్లు కాలక్షేపం చేయవచ్చు. కాని గ్రుక్కెడు నీళ్లు లేకపోతే ఒక్క ఘడియ గడవడం కష్టం. క్రిందటిఅయిదారు వారాలుగా ఆంధ్ర జిల్లాలనుండి వస్తున్న వార్తలను గమనిస్తే కొద్ది రోజుల్లోనే దారుణమైన నీటి కరువు రాష్ట్రంలో హెచ్చు ప్రాంతంలో ఏర్పడే ప్రమాదం వున్నట్లు గోచరిస్తుంది. నూతులను ఎంత లోతు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. వర్షాలు లేకపోవడంవల్ల భూగర్భంలోని జలం ఇంకిపోతున్నట్లుకన్పిస్తున్నది. కొత్తనూతులను త్రవ్వడం వల్లగాని, వున్న నూతులను మరమ్మత్తు చేయించడంవల్లగాని ఈ నీటి కొరత తీరే అవకాశం లేదు. కనుకనే చెన్నపట్నం కార్పొరేషను కమిషనరు నగర నీటి సమస్యా పరిష్కారానికి కృష్ణా నదినుండి దాదాపు 250 మైళ్ల పొడవున గొట్టాలు వేసి కృష్ణ నీరును రెడహిల్స్‌కు చేర్చడానికి గల అవకాశాలను తక్షణం పరిశీలించవలసిందని హెచ్చరించారు. ఈవిధంగా కృష్ణ నీరును నగరానికి తీసుకురావడం సాధ్యమౌతుందని ప్రముఖ సాంకేతికనిపుణులు అభిప్రాయపడితే పర్యాలు - కడప కాలవలోకి వచ్చే తుంగభద్ర నీరును పెన్నా నదిలోకి రీసుకువచ్చి నెల్లూరుకు ఎగువను సంగం అనికట్టునుంచి ప్రత్యేక కాలవ ద్వారాగాని, గొట్టాలద్వారాగాని రెడ్‌హిల్స్‌కు ప్రవహింపచేయడంగురించి వెంటనే విచారణ జరపించాలని కమిషనర్ శ్రీ నరసింహంగారు సూచించారు. ఇంచుమించు రెండు సంవత్సరాలుగా నగరాన్ని ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యను పరిష్కరించడానికి శ్రీ నరసింహంగారు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. పరిస్థితి మరీ విషమించిపోకుండా చేయడానికి ఎప్పటికిప్పుడు నివారణ చర్యలు తీసుకోవడంవల్లనే చెన్న నగర పౌరులకు ఇప్పటికీ త్రాగేందుకు నీరు లభిస్తూవుంది. కృష్ణా - పెన్నారు ప్రాజెక్టును పూర్తి చేస్తే నగర నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై పోతుందని, కనుక ఈ రాష్ట్రంలో ప్రారంభింపబడే ప్రాజెక్టులలో ఈ ప్రాజెక్టుకు అగ్రస్థానం ఇవ్వాలని కమిషనర్ నరసింహంగారు, మేయరు మగబతుల్లా గారు ఖోస్లా కమిటీకి నివేదించారు.

చెన్న నగరానికి నీరుసప్లయి చేసే బాధ్యతను పట్టణ కార్పొరేషనుతోబాటు రాష్ట్ర ప్రభుత్వంకూడా వహించకతప్పదు. కాని కృష్ణ నీరు కావలసిన ఇతర నగరాలు ఎన్నో ఇంకా కృష్ణానదీతీరాన, సమీపాన వున్నవి. విజయవాడకు ఇప్పటికి నీటి సప్లయి ఏర్పాట్లు తృప్తికరంగా లేవు క్రిందటి ఏడేళ్లనుంచీ ఆలోచనలో వున్నప్పటికీ, మూడు నాలుగేళ్ల క్రిందట పని ప్రారంభింపబడినప్పటికీ గుంటూరు నీటిసప్లయి సమస్య ఎంతమాత్రం పరిష్కారం కాలేదు. పైగా ఇటీవల చిత్తూరులో నీటి కొరతను తీర్చే నిమిత్తం గుంటూరు నీటిసప్లయి స్కీముకు తెచ్చిన గొట్టాలను ఆ ప్రాంతాలకు తరలించనిర్ణయమైనట్లు ప్రకటింపబడింది. అయితే ఇందువల్ల జాగర్లమూడినుండి గుంటూరుకు నీరు తెచ్చే గొట్టాలను వేసే పని ఆగిపోదని ప్రజారోగ్య ఇంజనీరు మల్లారెడ్డిగారు ప్రకటిస్తున్నారు. అంతవరకు సయి మే. కాని రైల్వే అధికారుల అమోదం పొందవలసి వున్నందున పని కొంత నిలచినట్లు వీరు వెల్లడించారు ఇది కొంత అంతోళనను కల్గించకతప్పదు. గుంటూరుకు స్కీము పూర్తి చేసే అవకాశం లేనందువల్ల నీరు లభింపకపోయే ప్రమాదం వుంది. ఇప్పటికే అక్కడ నీటి సప్లయి పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వున్నట్లు క్రిందటి వారం గుంటూరు పౌరుల సభ హెచ్చరించింది. కర్నూలులోకూడా నీటిసప్లయి స్థితి ఏమాత్రం తృప్తికరంగా లేదు. అయిదారుమైళ్ల పొడవున గొట్టాలు వేసి నీరు సప్లయి చేయడానికి అవకాశం వున్నప్పటికీ ఆ పట్నం నీటి సమస్య ఇంతవరకుపరిష్కారంకాలేదూ అంటే ఇది రాష్ట్ర ప్రభుత్వ కార్యదక్షతకుగాని అధికారుల సామర్థ్యానికిగాని నిదర్శనం కాదు.

చెన్నపట్నంతో సహా దాదాపు పదిపన్నెండు తెలుగు పట్నాలు కృష్ణ నీటిపైనే ఆధారపడి వుండవలసి వస్తుందని ఇప్పుడు స్పష్టమైంది. కాబట్టి కార్పొరేషను కమిషనర్ సూచన మేరకు రాష్ట్రప్రభుత్వం సాంకేతిక ప్రవీణుల సంఘాన్ని నియమించదలిస్తే ఆ సంఘం పరిశీలనాంశాలను కేవలం చెన్న నగరానికి మాత్రమే పరిమితంచేయక, ఈ నది పన్నెండు పట్నాలకు శాశ్వతంగా నీరుసప్లయి చేయడానికి వీలైన ఒక సమగ్రపథకాన్ని తయారుచేసే అవకాశాన్ని విచారించవలసిందిగా లట్టి సాంకేతిక ప్రవీణుల సంఘాన్ని ఆదేశించడం అవసరం. నందికొండప్రాజెక్టుకు ప్రాధాన్యమిస్తే సాగుకు నీరుసప్లయి చేసే సమస్యతోబాటు పట్నాలకు నీరుసప్లయిచేసే సమస్యకూడా సులభంగా పరిష్కారం కాగల అవకాశం వుందేమో రాష్ట్ర ఇంజనీర్లు పరిశీలించడంఅవసరం.

క్షామ ప్రాంతాలకు ధాన్యం రవాణా

మిలిటరీ లారీలను వినియోగించ వచ్చునని సూచన

(ఒక విలేఖరి)

రాయలసీమ క్షామనివారణకు కోస్తా జిల్లాలలో ధరవరపెరిగా గాకుండా ధాన్యరూపంగా కూడా విరాళాలు సేకరింపబడుతున్నాయి. రైతులు అత్యుత్సాహంతో ధాన్యాన్ని విరాళంగా ఇస్తున్నారు. డబ్బయితే ఎక్కడికి బడితే అక్కడికి తేలికగా పంపించవచ్చును. కాని ధాన్యాన్ని పంపటం అంటే రవాణా సౌకర్యాలు కావాలి. ఈ రవాణా సౌకర్యాలు రాయలసీమకు పంపటానికి కొరవు. ఆయా గ్రామాలలో ఇచ్చినవాటినే అక్కడినుండి తరలించుకొని వెళ్లడం సమస్యగా ఉన్నది. రైతులు ధాన్యమైతే ఇచ్చారు, ఇస్తున్నారు. కాని వాటిని తోలిపెట్టడానికి వారికంతవీలుగాలేదు. విరాళాలు వసూలుచేసినవారు, తిగినన్ని లారీలు సేకరించలేకపోతున్నారు. ఒకవేళ ఒకటి రెండు లారీలు సంపాదించినా వసూలైన ధాన్యాన్ని అంతా చేరవేయటం సాధ్యంకావటం లేదు.

అంతేకాకుండా, అలా చేరవేసేది ప్రభుత్వం అనుమతించిన కేంద్రాల వద్దకు మాత్రమే. తిరువారూరు వాగన్లలో ఎక్కించడానికి కాలం వ్యర్థమవుతోంది. వసూలుచేసిన ధాన్యం ఎక్కడికక్కడ నిలచిపోయి వసూలయిన ఫలితం లేకపోతున్నది.

కాబట్టి ఈ రవాణా సమస్యను అధిగమించటానికి ఒకమార్గం కనపడుతోంది. రాయలసీమలో నూతులుత్రివ్వడానికి సైనిక ఇంజనీరు తమ యంత్రసామగ్రిని యుపయోగిస్తున్నారు. అదేవిధంగా సైనికశాఖ తమలారీలను ఈ ధాన్య రవాణా నిమిత్తం ఎందుకు ఉపయోగించకూడదు? మిలిటరీశాఖ కనుక ఈ బాధ్యత వహిస్తే కొద్దిరోజులలో సేకరింపబడిన ధాన్యాన్ని అంతా రవాణా చేయగలరు. యుద్ధకాలంలో అస్సాం, బెంగాలు ప్రాంతాలలో కరువు ప్రాంతాలకు ఇదే విధంగా లారీలమీదధాన్యాన్ని పరఫరాచేశారు. అలా కనుక చేసినట్లయితే రైలువాగన్లమీద ఒత్తిడి తగ్గటమే కాకుండా అతి త్వరలో రవాణా అవటానికి వీలవుతుంది. పైగా రైలులేనిచోటకు కూడా ఈ లారీలువల్ల ధాన్యాన్ని తీసికొనిపోవచ్చు. ప్రభుత్వం వాయకులూ ఈ అంశాన్ని గమనించి వ్యవహరించాలి. సైనికశాఖనుక ఈ రవాణా బాధ్యత నిర్వహిస్తే క్షామ నివారణకు తోడ్పడినవారవటమే కాకుండా సైనికులకు శిక్షణావిధానంగాకూడా ఉపయోగకరంగా యుంటుంది.

భారతదేశానికి ముబారకాలీ అప్పగింత

లండన్, ఏప్రిలు 18: 'హైదరాబాదు పౌరత్రాణమికుడయిన ముబారక్ అలీ అహమ్మద్‌ను భారత ప్రభుత్వానికి అప్పజెప్పే నిర్ణయానికి అడ్డుతగలకుండా వుండేందుకు నేను నిశ్చయించాను. అని బ్రిటిష్ దేశాంగశాఖ కార్యదర్శి సర్ డేవిడ్ మాక్స్ వెల్ ఫైఫ్ నేడు యిక్కడ ప్రకటించారు.

బార్డరీ నేరంపై విచారణ జరుగవలసివున్న సమయమున జామినుమీద వున్న ముబారకాలీ అహమ్మద్ 1950 సం॥ జులైలో బొంబాయినుంచి అదృశ్యమైనాడు. భారతప్రభుత్వ వారంటుపై గతి ఫిబ్రవరిలో ఈతణ్ణి లండను పోలీసులు అరెస్టుచేశారు. ఫిబ్రవరి 27 నుండి ఈ తడు లండన్ చెరసాలలో వున్నాడు. ఈతణ్ణి బ్రిటనులోనే వుండనివ్వాల్సిందని, ఈతణ్ణి భారతదేశం పంపితే విషమఫలితాలు కలుగుతవని పాకిస్తాన్ హైకమిషనర్ ఇన్‌పహానీ బ్రిటిష్ దేశాంగశాఖ మంత్రికి, కామన్వెల్త్‌శాఖమంత్రికి విజ్ఞప్తులు చేశాడు.

ఈతణ్ణి భారతప్రభుత్వానికి అప్పజెప్పాలని మార్చిలో ఉత్తరువుచేశారు. అతడు పెట్టిన హేబియస్ కార్పస్ దరఖాస్తును బ్రిటిషు హైకోర్టు కొట్టివేశింది. ఈరోజు సాంతమున ఈ తడు భారతదేశమునకు వస్తుతాడు.

బొంబాయి మంత్రి వర్గ నిర్మాణం

నెహ్రూ సలహాకై ఢిల్లీకి దేశాయి ప్రయాణం

బొంబాయి, ఏప్రిల్ 18: నూతన బొంబాయి మంత్రి వర్గ నిర్మాణం విషయమై కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూ సలహా తీసుకోడానికి బొంబయిరాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన శ్రీ మొరార్జీ దేశాయిగారు నేటిరాత్రి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్ హిరేగారు, పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి డా॥ జీవరాజ్ మెహతాగారుకూడా ఈ విమానంలోనే ఢిల్లీకి వెళ్లారు.

హఠాత్తుగా వీరు విమానంలో బయలుదేరి వెళ్లడంవల్ల మంత్రివర్గ నిర్మాణం విషయమై అభిప్రాయభేదాలు ఉదయించినవనే ఊహాగానాలు రాజకీయవర్గాల్లో వ్యాపించాయి. నేటి ఉదయము శ్రీ మొరార్జీ దేశాయిగారు వివిధ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులతో సమాలోచనలు జరిపారు, కాని అంత్యనిర్ణయం జరిగినట్లు తెలియలేదు. ఢిల్లీ సమాలోచనల ఫలితంగా నూతన మంత్రివర్గ సభ్యుల విషయమునను, వారికి యివ్వాల్సిన శాఖల విషయమునను ఏకీభావం కుదురుతుందని ఆశింపబడుతున్నది.

పండిత నెహ్రూ

లక్నో, ఏప్రిల్ 18: ఏప్రిల్ 30, మే 1 తేదీలలో కాన్పూరులో జరిగే ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభకు కాంగ్రెసు సుహృద్భావ్యక్తులు పండిత నెహ్రూగారు హాజరవుతారని తెలుస్తున్నది.

కైరోలోని బ్రిటిష్ రాయబారి

లండన్‌కు రమ్మని ఈడెన్ ఆదేశం

లండన్, ఏప్రిల్ 18: బ్రిటిష్ విదేశాంగమంత్రి అంథనీ ఈడెన్, కైరోలోవున్న బ్రిటిష్ రాయబారి ఆయన ఈజిప్టు ప్రభుత్వంతో జరిపిన సమాలోచనలు గూర్చి స్వయంగా లండన్‌కువచ్చి నివేదించవలసిందని ఆదేశాన్ని పంపించారు.

ఇటీవలే సూడాన్ గవర్నర్ జనరల్ సుగూడా అచ్చటి పరిస్థితులను గూర్చి నివేదించడానికి ఇచ్చటకు రావలసిందని కబురు పెట్టారు.

వీరిరాకవల్ల ఆంగ్లో - ఈజిప్షియన్ వివాదం విషయంలో ముందుముట్టే విధానాన్ని అనుసరిస్తే బాగుంటుందో దానినిగూర్చి సమాలోచనలు జరగడానికిన్నీ, ఏవిధంగా ఆంగ్లో ఈజిప్షియన్ సమాలోచనలను నడిపించాలో తేల్చడానికిన్నీ తగిన పావకాశం కల్గుతుందని బ్రిటిషు విదేశాంగశాఖఉద్యోగులు అంటున్నారు.

ఈజిప్టునుంచి రాయబారి తాల్ఫ్ బ్రీజెనెవస్, సూడాన్‌నుంచి గవర్నరీ జనరల్ సర్ రాబర్ట్ హూవే, ఈ వారాంతంలో లండన్‌కు రాగలరని భావించ బడుతున్నది.

ఇప్పుడు వీరిని ఈవిధంగా ఇంటికి పిలిపించడానికి కారణం మొన్న ఈడెన్‌మధ్య, ఈజిప్టు రాయబారి అమీర్ పాషా మధ్య జరిగిన సమాలోచనలేనని అభిజ్ఞులు అంటున్నారు. అధికార వర్గాలవారైతే, ఈ ఇద్దరిమధ్య సమాలోచనలు బాగానే వున్నాయని అంటున్నారు గాని, పరిశీలకులు మాత్రం సూడాన్ విషయం కొలుకుడు పడకుండా అట్లానే వున్నదంటున్నారు. సూడాన్ ప్రజలతో సంప్రదించకుండా బ్రిటన్ ఆదేశంమీద ఈజిప్టు రాజరికాన్ని ఎన్నడూ గుర్తించదని ఈడెన్, అమీర్ పాషాకు స్పష్టంగా చెప్పాడు.

ఈడెన్‌తో ఈజిప్టు రాయబారిసమాలోచన

లండన్, ఏప్రిల్ 17: ఈజిప్టు రాయబారి అబ్దుల్ ఫతే అమీర్ పాషా బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్‌తో ఈ వేళ రాత్రి మళ్ళీ సంప్రతింపులు జరిపాడు. అమీర్ పాషా నిన్నటి సమావేశంలో, సూడాన్‌పై ఈజిప్టు సార్వభౌమత్వాన్ని బ్రిటన్ గుర్తించాలని నొక్కి చెప్పినట్లున్ను, ఈడెన్ అందుకు తన పాత ఆక్షేపణలను చర్విత చర్వణం చేసినట్లున్ను తెలుస్తున్నది.

కైరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ ఈ వేళ ఈజిప్టు ప్రధానమంత్రి హిలాలీపాషాను కలుసుకున్నాడు. ఆయన అంతకుముందు అమెరికన్ రాయబారి కెఫర్సన్ కాఫీతో మంతనాలు జరిపాడు.

జనవరి 26 వ తేదీన కైరోలో జరిగిన అల్లరులలో పాలొన్నందుకు గాను మే వేళ 12 నుండి ఈజిప్టన్లకు మొత్తం 32 ఏళ్ల కఠినశిక్ష విధించబడింది.

భూమి తనఖా బ్యాంకుల బాధ్యత

(1 వ పేజీ తరువాయి)

పకు వ్యాఖ్యానం ఏమిటో తెలుపవలసిందిగ మా కార్యదర్శిని కోరాను. దరఖాస్తు తేదీకి పూర్వం ప్రతిసంవత్సరం వరసగా అయిదు సంవత్సరాలు పాడు చేయబడిన భూమి అని వారు తెలియజేశారు. విజయ రాఘవాచారి కమిటీ తెలిపినట్లు రాయలసీమలో ఒక సంవత్సరం పండితే వెంటనే రెండు, మూడు లేక నాలుగు సంవత్సరములు పండవు. ఆ ప్రాంతంలో సాలీనా వసూలు అవుతుందనే నమ్మకం లేదు. పండినప్పుడుకూడా రైతులకు ఇబ్బంది లేకుండా అంతా వసూలు చేయటం సాధ్యం కాదు. కనుక కమిటీవారు మామూలు కౌలములను బట్టి వాయిదాగడువు నిర్ణయించాలని సూచించారు. మా బ్యాంకు 20 ఏళ్ల చొప్పు అప్పు ఇస్తోంది. ఈ కాలంలో మంచి పెద్ద సంవత్సరాలు వుండవచ్చును. ఇచ్చిన సంతవరకు పుచ్చుకుంటూ 20 ఏళ్లలోపు వసూలుచేసే స్కీము ను తయారుచేయుట సాధ్యమేమో మీరు పరిశీలించాలి. బ్యాంకుల ఆర్థికచిక్కులు లేకుండావుంటే అభివృద్ధి చేయగలిగిన తనఖా బ్యాంకులనుండి దీర్ఘకాల ఋణములను తీసుకొనే సౌకర్యం రైతులకు ఏర్పడుతుంది. ఈ విషయంగూర్చి సభవారు, అధికారులు పరిశీలించ గోరుతాను.

సక్రమంగా సాగుబడిఅయ్యే భూమి అనే మాటల నిర్వచన విషయంలో కూడ భూమి స్వభావము అసామి స్వభావమును కూడా గమనిస్తే బాగుంటుందని నా సలహా: రాయలసీమలో కొన్నిచోట్ల పంటనూర్చి పంటవేస్తూ సంవత్సరం విడిచి సంవత్సరం బంజరుగ వుంచుతారు. ఈ విషయాలలో స్థానిక పరిస్థితులను తెలుసుకొని వ్యవహరించవలసి వుంటుంది.

శ్రీ జానకిరాం చెట్టిగారు బావులను త్రవ్వుటకు పవర్ డ్రిల్స్‌ను ఎక్కువగ సప్లయి చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దాని అవసరం గూర్చి నాకు బాగా తెలుసును. ఈ విషయాన్ని వ్యవసాయమంత్రికి తెలియజేస్తాను.

సహకార ఉద్యమంలో గౌరవ కార్యకర్తలకు ఎక్కువ అవకాశం వుంది. అంటే జీతం మీద పనిచేసే వారికి ప్రాధాన్యం లేదని కాదు. భూమి తనఖాబ్యాంకుల వ్యవహారాలలో జీతం మీద పనిచేసేవారి పనికి ప్రాధాన్యం అవసరంవుంది. ప్రభుత్వం, సెంట్రలు బ్యాంకులు విధానములనిర్ణయిస్తాయి. రూల్సు తయారుచేస్తారు. వానిని అమలుజరిపేది మీరే నిబంధనలు చేసిన తరువాత అమలు జరుపుటలోకూడా చాల తేడావుంటుంది. సహకారఉద్యమంలో గౌరవంగా పనిచేస్తున్నా, జీతమునుమీద పని చేస్తున్నా అంతా సమాజసేవకులే కనుక అభావంతోనే మీరంతా పనిచేయాలి. సకాలంలో సహాయకం చేయకపోతే సహాయం చేసినా ప్రయోజనంవుండదు. కనుక ఉద్యోగులందరు ఈ దృక్పథంతో, సేవాభావంతో పనిచేయాలన్నారు.

భూమితనఖాబ్యాంకు ట్రజరరు శ్రీ జి. జానకిరాం చెట్టిగారు మంత్రిగారికి స్వాగతమిచ్చి అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రభుత్వసహాయం వల్లనే భూమి తనఖాబ్యాంకింగ్ ఈ రాష్ట్రంలో దేశంలో కేగాక ప్రాచ్యదేశాలన్నింటిలోకి ప్రముఖంగా వుద్భవిస్తుందన్నారు.

సెంట్రల్ భూమితనఖాబ్యాంకు 1929 ఏర్పడింది. 180 పైగా బ్యాంకులతో రు. 861 లక్షలు అప్పులుఇచ్చింది. అందులో 381 లక్షలు వసూలైంది. మొదటినుండి వడ్డీరేటు తక్కువగానే వుండేది. కాని డబ్బు గిరాకివల్ల 1952 ఏప్రియల్ 1 నుండి వడ్డీరేటు 6% కి పెంచబడింది. రాయలసీమప్రాంతంలో ప్రభుత్వం పబ్సిడీ ఇస్తున్నందున ఏప్రియల్ 1 నుండి 4½% వడ్డీకి అప్పు లిస్తున్నారనిజానకి గాంచెట్టిఅన్నారు.

డిపెంచర్లను జారీచేయటంలో సహకరించిన రిజర్వుబ్యాంకు, సహకార సంస్థల డైరెక్టరు జె. పి. రయాన్ గార్లకు కృతజ్ఞత తెలియజేశారు.

రాయలసీమ ప్రాంతంలోకూడా భూమి బిలువ మదింపు ఇతరచోట జరిగినట్లే జరగాలనీ అంటే యుద్ధాన్నుర్వపు రేట్లకు అదనంగా 25% చేర్చాలని నిశ్చయించబడింది. రాయలసీమలో 14 భూమి తనఖా బ్యాంకులున్నాయి. కాని అప్పులిచ్చినసంఖ్య మొత్తం ఆశాజనకంగా లేదు.

కేంద్ర పర్కిలు ప్రాంతంలోని వారు అప్పు చెల్లించుటకు వాయిదాలు ఇవ్వవలసిందిగ కోరుతున్నారు. కనుక అందుకు వీలుగ "రివాల్వింగ్ ఫండ్ ను" ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. బావులను త్రవ్వుటకు పవర్ డ్రిల్స్‌ను ఎక్కువగ సప్లయి చేయాలని, అప్పులను మంజూరు చేయుటలో ఆలస్యం జరుగకుండా ఉద్యోగులు చూడాలని అన్నారు.

భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు అభినందనము లర్పిస్తూ రివాల్వింగ్ ఫండు ఏర్పాటు చేయుటగూర్చి శీఘ్రంగ్రద్దగ పరిశీలిస్తానని చెప్పినందుకు మంత్రిగారికి కృతజ్ఞత తెలిపారు.

రాష్ట్ర అసెంబ్లీ సమావేశం

గవర్నరు ఉత్తరువు

మదరాసు, ఏప్రిల్ 19: కొత్త అసెంబ్లీ మే 8 వ తేదీన నూతనఅసెంబ్లీ భవనంలో సమావేశం కావాలని గవర్నరుగారు నేడు ఉత్తర్వు చేశారు.

స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఎన్నికలకు ఈక్రింది కార్యక్రమం నిర్ణయించారు.

మే 3 వ తేదీలందు అసెంబ్లీ సభ్యుల ప్రమాణ స్వీకరణ.

మే 6 తేదీన కవున్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకరణ.

6 తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, అధ్యక్షుని, ఉపాధ్యక్షుని ఎన్నిక.

సాయంత్రం 5 గంటలకు అసెంబ్లీ కవున్సిల్ సభ్యుల సమష్టి సమావేశంలో మాన్య శ్రీగవర్నరుగారి ప్రసంగం.

7 వ తేదీన మదరాసు అర్బన్ సెన్సస్ కొం. 1 రు పై చర్చ.

8 వ తేదీన కవున్సిల్లో అడేబిట్లుపై చర్చజరుగుతుంది.

8, 9 తేదీలలో అసెంబ్లీలో గవర్నరుగారి ప్రసంగంపై చర్చ.

10 తేదీన కవున్సిల్లో గవర్నరుగారి ప్రసంగంపై చర్చ జరగాలని నిర్ణయించారు.

ఢిల్లీనుంచి ప్రకాశంగారి రాక

మదరాసు. ఏప్రిల్ 19: శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు కే. యం పి. పార్టీ కేంద్రకార్యాలయ సభకు హాజరై ఢిల్లీనుండి ఈ వారాన్ని సాయంత్రం విమానంలో మదరాసు వచ్చారు.

పత్రికా ప్రతినిధులు వారిని కలుసుకొని విశేష మేమైనా గలదాయని అడిగ్గా పార్టీ నిర్ణయాల గూర్చి అన్నిసంగతులు యిదివరకే ప్రచురింపబడినవని అంతకుమించి చెప్పటానికి ఏమీ లేదని అన్నారు.

యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు పక్షాన స్పీకరు పదవికి ఎవరిని పెట్టారని అడిగ్గా ఆవిషయము కొద్ది రోజులలో నిశ్చయం అవుతుందని శ్రీపంతులుగారు చెప్పారు.

మంత్రి పట్టాభి రామారావుగారు

మదరాసు, ఏప్రిల్ 18: మంత్రిగా నియమించబడినందున శ్రీ బులుసు పట్టాభి రామారావుగారు మదరాసు రాష్ట్ర కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకు డైరెక్టరు పదవికి రాజీనామా ఇచ్చారు.

విద్యామంత్రి పర్యటన

మదరాసు, ఏప్రిల్ 19: విద్యామంత్రి డా. యం. వి. కృష్ణరావుగారు 20 తేదీన కలకత్తా మైయిల్లో వాల్తేరు వెడుతున్నారు. 21, 22 తేదీలలో విశాఖపట్నంలో మకాంచేసి 23 తేదీన భీమునిపట్నం, విజయనగరం, ఒంటితాడి, పార్వతీపురం, కురుపాం 24 తేదీన పాలకొండ, శ్రీకాకుళం చూచుకొని ఆ రాత్రికి విశాఖపట్నం చేరుతారు. 25 వ తేదీకి మధ్యాహ్నం బయలుదేరి 26 వ తేదీకి మదరాసు చేరుతారు.

రాజకీయ బాధితులకు భూదానం

నిలుపుదల

కళా వెంకట్రావుగారి మానం

మదరాసు, ఏప్రిల్ 19: "అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి తాళీదునుననుసరించి (కాంగ్రెస్ వాదులు బహిరంగంగా ప్రభుత్వమును విమర్శించకూడదని) ఈ విషయమై నేను బహిరంగంగా చర్చకు దిగుటకు వీలులేదు కావున నా అభిప్రాయమును తెలుపజాలను" అని మా ప్రతినిధి కలుసుకొని రాజకీయబాధితులకు భూదానం ఇచ్చే స్కీమును రద్దుచేస్తూ ప్రభుత్వంవారు జారీచేసిన వుత్తర్వు పై అభిప్రాయం అడిగ్గా శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు.

1947 లో రెవిన్యూమంత్రిగ వున్నప్పుడు శ్రీ కళా వెంకటరావుగారు రాజకీయ బాధితులకు సహాయంచేసే ఉద్దేశ్యంతో ఈస్కీముతయారుచేశారు

వేశారు

భారతప్రభుత్వంవారి నిర్ణయాన్ని అనుసరించి యిక సంస్థాన ప్రభుత్వంవారు కావలెనన్నవారికందరికీ, లేదనకుండా, వస్త్ర విక్రయ లైసెన్సులు ఇస్తారు. టోకు వ్యాపారస్థులవద్దనైతేనేమి, చిల్లర వ్యాపారస్థులవద్దనైతేనేమి మొత్తంమీద యిప్పుడు సంస్థానంలోని వస్త్ర వర్తకులవద్ద నానారకాలుగనటలో కలిపి సుమారు 3 కోటి రూపాయల విలువచేసే సరుకు దండుగుకు మిగిలివుంది.

హైద్రాబాదులో వివిధజిల్లాల మధ్య వస్త్రరవాణాని షేధం రద్దు

స్వేచ్ఛావిక్రయానికి వీలుగా ప్రభుత్వనిర్ణయం

హైద్రాబాదు, ఏప్రిల్ 18: హైద్రాబాదుప్రభుత్వంవారు జిల్లాల మధ్యవస్త్ర రవాణా నిషేధాన్ని తొలగించి, వర్తకులవద్ద అపారంగా మిగిలిపోయియున్న సరుకును విడుదల చేసుకొనుటకు వీలుగా అందరకు స్వేచ్ఛావిక్రయానికి గల నిర్బంధాలనుకూడా తీసివేశారు

భారతప్రభుత్వంవారి నిర్ణయాన్ని అనుసరించి యిక సంస్థాన ప్రభుత్వంవారు కావలెనన్నవారికందరికీ, లేదనకుండా, వస్త్ర విక్రయ లైసెన్సులు ఇస్తారు. టోకు వ్యాపారస్థులవద్దనైతేనేమి, చిల్లర వ్యాపారస్థులవద్దనైతేనేమి మొత్తంమీద యిప్పుడు సంస్థానంలోని వస్త్ర వర్తకులవద్ద నానారకాలుగనటలో కలిపి సుమారు 3 కోటి రూపాయల విలువచేసే సరుకు దండుగుకు మిగిలివుంది.

పత్రికారచయితల పరిస్థితి

ప్రత్యేక పరిశీలక సంఘావశ్యకత

దక్షిణభారత జర్నలిస్టులసభలో అధ్యక్షుని ప్రసంగం

మదరాసు, ఏప్రిలు 19: రాష్ట్రములో పత్రికారచయితల పరిస్థితి మరీమరీ హీనముగా నుంటున్నది. మధ్యతరగతి జీవనవ్యయం భరింపరానిదైయున్నది. ఒకటిరెండు పత్రికలు జీవనభృతి నిమిత్తం కొంతి అలవెన్సు యిస్తున్నవనూ అది నామమాత్రంగానే నున్నదనీ చెప్పవచ్చును. పత్రికారచయితల దుర్బరస్థితిని విచారణచేసి వారి స్థితిగతులను అభివృద్ధి పరచడానికి సూచన లూపకుంటకు ఒక కమిషనును ప్రభుత్వం నియమించినట్లయితే బాగుండునని యీదినం రాజాజీ హాలులోసమావేశమైన దక్షిణఇండియాలో పత్రికారచయితల ఫెడరేషను 14 వ వార్షిక మహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ యన్. రఘునాథయ్యర్ గారు తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

శ్రీ రఘునాథయ్యర్ గారు యింకా యిల్లా చెప్పారు. పత్రికా రచయితలకు కష్టసమయాలలో సహాయ్యపడటానికి పత్రికా రచయితల ధర్మనిధి ప్రారంభించ తలచియున్నాము. ఈ నిధికి పత్రికారచయితలేగాక ఉదారవంతులగు ప్రజలుకూడా విరాళాలతో సహాయపడవలెనని కోరుచున్నాను. నగరంలో కొన్ని పత్రికలలో పనిచేసే వారి స్థితి ఆశాజనకంగా లేదు. ఒకటి రెండు పత్రికలు చాలాకాలం తరువాత జీతాలను కొద్ది కొద్దిగా పెంచుతున్నవి. గాని మొత్తంమీద పత్రికలవారిస్థితి విషాదకరంగా నున్నది. పత్రికా ప్రతినిధులు కష్టనిష్ఠూరాలను చక్కబెట్టు

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఏప్రిల్ 20-వ తేదీ, ఆదివారము

చైనాలో విప్లవపరిణామం

రాబర్ట్ గ్యూలియన్

1

చైనాలో విజయాన్ని సాధించి కమ్యూనిస్టుపార్టీ పెకింగు రాజధానిగా 'నూతన ప్రజాస్వామ్య' పరమైన అధికారాన్ని స్థాపించి ఇప్పటికే రెండేళ్లు కావస్తున్నది. పందొమ్మిది వందల ఏభై ఒకటో సంవత్సరం హేమంతకాలం నాటికి కూడా ఇంకా అస్పష్ట అంతా కల్లోలంగానే వుంది. విప్లవం దానిదారిని అది సాగిపోతూనే వుంటుంది. దానికి పరికుంచితం కావడం అంటూ లేదు. విప్లవరథం సాంద్రంగా, ఉద్ధతిచాలనంతో సాగిపోతూ వున్నప్పుడు ఎట్టి లక్షణాలు పొడకడుతూవుంటాయో, అట్టి లక్షణాలుఅన్నీ అప్పుడు అచ్చటకచ్చటకు కనుపడుతూనే వచ్చాయి. 1950 సంవత్సరం ఆరంభంలో కొత్తగా వచ్చిన వేసంగి గాలులతోపాటు చైనా నూతన రాజధానేతలు దేశాన్ని ఒక కొత్త పుంతను పట్టించారు. ఒక కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారు. అయితే ఆ దారి ఇట్టిది, ఆ ఉద్యమం ఇట్టిది అని ఊహించే సావకాశం ఇప్పుడు గాని కల్గిందికాదు. అయితే దగ్గరగా వుండి, ఈ సర్వ ఉద్యమ వ్యవహారాన్ని పరిశీలించినవారికిమాత్రం దాని స్వరూపం అప్పుడే గోచరించింది. చైనా విప్లవం ఒక కొత్తదారిని పట్టింది. ఆ దారి హింసచేత జటిలమై వుంది.

చైనాసుగూర్చిన విషయాలు ఎట్టివిగాని బయటి ప్రపంచానికి అంగేటప్పటికి ఆలస్యం అయిపోతున్నది. కాలంగోతోచే ఈ వ్యత్యయంవల్ల, జరిగిపోయిన సంగతులు, ఆ సంగతులను గూర్చిన వ్యాఖ్యానాలు, ఆ సంగతులను, ఆ వ్యాఖ్యానాలను కొత్త సంగతులను బయటపెట్టి నూర్చరాదన్న ఒకానొక అక్షినియమంతో పలుబలవంతేనజరిగే ప్రచారం, వీటి అన్నింటివల్ల, ఇవి అన్నీ ప్రస్తుతంలో జరుగుతూవున్న విషయాల్లాగే ప్రచారితులు అవుతూ వుంటాయి. అందువల్లనే బయటలోకంలో చైనా కమ్యూనిస్టులు ఇంకా 'సిసలైన'కమ్యూనిస్టులు కాదు. వట్టి వ్యావసాయక సంస్కర్తలుమాత్రమే అనీ చైనా సనాతన సంప్రదాయాల్లోకి ఎట్లాగూ వస్తారు. అన్న భావం ఒకటి పెరిగి, అది ఆచారాన్నే నమ్మియుండటం నిదర్శనమైపోయింది. ఈ రకంగా భావించే వారితోపాటు ఇంకో రకం మనుష్యులు గూడా కన్పిస్తున్నారు. చైనాలో దొర్దండత్వం ఎక్కువైపోయింది. అది అట్లా ఎక్కువఅయిందంటే, కమ్యూనిస్టులు బలహీనం అయిపోయారే గాని బలపడి లేదని ధ్వనిస్తున్నది. అని ఈరకం మనుష్యులు అంటున్నారు.

అయితే, చైనాలో ప్రవర్తిలుతున్న ఈ సర్వ విషయాలను గురించి, చైనాలో వున్న వారేమి, లేక ఆదరం పరిసరాల్లో వున్న వారేమి చెబుతున్న వాటిని విని, ఆలోచించిన పక్షంలో ఈ పైవాదాల్లో ఏ వాదంగాని రెండు కాళ్ళమీద నిలబడు తుందనడానికి వీలు కన్పించడం లేదు. చైనాను గూర్చి విషయాలలో నిష్ణాతి మనస్కులయిన వారెవ్వరూ గూడా ఈ రకం వాదాలను చూపించడం గూడా లేదు. నవచైనానాయకత్వంవారి పరిపాలనా పద్ధతులేమి నిస్సంచేహంగా కమ్యూనిస్టు సంప్రదాయం పెట్టిన ఒరవళ్లలో నడుస్తున్నామేగాని అందుకు భిన్నంగా ఏమీ చేయడం లేదు. చైనాలో చెలులిచిన విప్లవోర్మికలబలం యెంతెతిది అంటే, అచ్చట ఏమి జరిగినాసరే, ఇది చల్లబడిన అనంతరం చైనా స్వస్వరూపాన్ని పూర్తిగా మార్చివేసి పారవేసేటంతటిది. మరో విషయాన్ని గూడా యీ పందర్భంలో అంతా గమనించవలసివుంది. ఇప్పుడు చైనాలో ప్రవర్తిలుతున్న హింసాకాండ కమ్యూనిస్టుల ఆధిపత్యాన్ని దుర్బల పరిచేదియేంతిమాత్రం కాదు. తమ అధికారాన్ని సమీకరించుకొని, బలపరుచుకొనేవిషయంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ అశ్రద్ధచూపలేదు. కొరియా యుద్ధాన్ని తీసుకుని చూచినా, అందువల్ల వారికి కల్గిన నష్టంకంటే, అధికారాన్ని మరీ వారికి సన్నిగ్ధత్వం చేయడంలో ఈ యుద్ధం తోడ్పడింది.

చైనా ఈ అల్పకాలంలో బోలెడు టేరియన్ దేశంగా యాపాందిపోయింది. ఈ విషయాన్ని ఎవరువిస్మరించేందుకు వీలులేదు. ఇవ్వాళ్ల కాకపోయినా, రేపైనా, చైనా అంటే 50 కోట్లజనం; వీరంతా "విముక్తి" పొందారు అని మనం గుర్తు వుంచుకోవాలి. మరి ఈ 'విముక్తి' ఎట్టిదన్న ప్రశ్న వేస్తారా? శాస్త్రజ్ఞులు అణువును చీల్చి అగ్నిగోళాలను వెలియించారు. వీరు అణువుకు ఇచ్చిన "ముక్తి"వల్ల సర్వభక్షమైన అగ్నిద్రవ్యం ఉదితమైవచ్చింది. చైనాలో కల్గిన 'విముక్తి' సరిగ్గా అట్టిది. ఈ శక్తిని అల్పవర్గీయులైన కొంతమంది వ్యక్తులు తమ చేతుల్లో ఆయుధంగా ధరించివున్నారు. "ప్రజలు మాకు అండగా వున్నారు" అని చైనా కమ్యూనిస్టు లన్నప్పుడు, ఆ అనడం వట్టి దంభం ఏమీ కాదు. అది అక్షరాలానిజం? పైన వివరించిన విధమైన నిజం.

చైనానుగూర్చిన సంగతులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నవారికి ఎవరికైనా సరే, అచ్చట ఎంతి వినాశనం జరుగుతున్నదో, అంతటి పునర్నిర్మాణం జరుగుతున్నదని వ్యక్తం అవుతుంది. విప్లవం దేశాన్ని నలుమూలలా కదిపివేసింది. ఈ కుదుపుకు ప్రతిక్రియామం గూడా దద్దరిల్లింది. శక్తులు, కొత్త పంటకుగాను చల్లబడిన విత్తుల్లాగా, దేశంఅంతటా వెల్లివిరిసాయి. ఇందులో కొన్ని వ్యత్యయాలు జరిగాయి. అందులో అబద్ధం ఏమీలేదు. ఐతే కార్యం జరిగినప్పుడు దాని ఫలితంగూడా వుంటుంది. ఈ ఫలితం చైనాలో అనేక మంది యువకులను నాయకత్వంలోకి తెస్తున్నదిగా పర్యవసించింది. ఈ విప్లవం దావానలంలా, బహుజనాటవీ విస్ఫురణ హేతువు అవుతున్నది. నిజమే కాని అది ఘోరులకువలె, ఉన్మత్తి కార్యకారిత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ఈ విప్లవం బయలు దేరదీసిన బంధురరాజకీయయంత్రాంగాలలో పడిస్వతంత్రవాయువులు కలుషితమై, స్థంభితములై పోతున్నాయి, అవును, గాని సైనికబల ఉన్నతప్రాదుర్భావంతో అది ప్రపంచంలో మహాశక్తిమంతంగా ఆవిష్కృతి మారుతున్నది.

ఈ కమ్యూనిస్టులు స్థాపించిన ఈ నవరాజ్యంలో ప్రచురత్వాన్ని పొందుతున్న కొత్తదైనహింసాకాండయొక్క స్వరూపం ఎట్టిది? తికపు విరోధులని అది భావించిన వాళ్లను ఈ రాజ్యం ఏవిధంగా కసిమసంగుతున్నది? ఏ విధంగా నిర్వీర్యులను చేస్తున్నది? ఈ ప్రకరణాన్ని ఇప్పుడు మనం ప్రత్యేకంగా పరిశీలించవలసి ఉంది. ఎందుచేతనంటే, ఈ ప్రతిమతి విమర్శన కార్యక్రమం క్రమక్రమంగా సోవియట్ రష్యా పెట్టివున్న పరవడులల్లో పడుతున్నది. మానవియతా దరిద్రమైన ఒకానొక నైతిక ప్రతిపత్తి ఆధారంగా తమ అధికారాన్ని సుప్రతిష్ఠితం చేసుకోవాలనే ఉద్దేశంతో వారు సాగించివస్తే, వీరు నూ ఈ హింసాకాండను, ఈప్రతిపక్ష నిర్మూలనాన్ని కొనసాగిస్తున్నారు.

1950 జులైనెలదాకా వీరు ఇట్టి పద్ధతులను అనుసరిస్తున్నారని అనడానికి తగినసాక్ష్యం ఏమీ కన్పించలేదు. కాని, ఆజులైనెలలో నే, కొరియాలో చేయిచేసుకోవడానికి కొంచెం ముందుగా, ఈ దారమర్యాదరైన పద్ధతులకు స్వస్తిచెప్పి, దార్దండత్వానికి ఈ నవపాలకులు దిగిన చిహ్నాలు ప్రచురంగా కన్పడుతూ వచ్చాయి. కాని ఇంతకుముందు కొన్ని నెలల క్రితం నుంచీ గూడా ఈ మహాహింసాకాండకు అంకురార్పణ చేయడానికి తగిన సన్నాహాలు, లగిన ప్రయత్నాలు అన్నీ జరుగుతూ వచ్చినట్లు ఇప్పుడు తగినసాక్ష్యం లభిస్తున్నది.

ఈ హింసాకాండ అన్నది ఈ ప్రభుత్వాన్ని నడిపించే ఒక్క కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రభుత్వపరంగా నెలకొల్పిన కొన్ని కొన్ని అంగాల ద్వారా మాత్రమే జరిగింది కాదు. అచ్చట పోలీసు వ్యవస్థ అంతా, విప్లవోన్మాదంగా పజ్జకృతిం చేయబడింది. టోటలీటేరియన్ ప్రభుత్వాలు నడిచేచోట ఇట్లా జరగడం నిసర్గమైపోయినట్లు కన్పిస్తున్నది. దీన్ని ఇప్పుడు ప్రజారక్షక వ్యవస్థఅని పిలుస్తారు. పట్టణ ప్రజలను ఇది ఒక కంటితో ఎప్పుడూ కనిపెడుతూ వుంటుంది. అన్ని రాష్ట్రాల్లోను, అన్ని జిల్లాల్లోను, అన్ని పట్టణాలల్లోను ఈ వ్యవస్థ తాలూకు కార్యాలయాలు వుంటాయి. పల్లెల్లో గ్రామతికట్లో పీఠి పీఠికి దీని తాలూకు సంఘాలు పనిచేస్తూ వుంటాయి. ఇది సర్వసాక్షులాగా సర్వశృంగాటకాలను, హోటళ్లను, ఇంకా జనం పదిమందికలిసే ప్రతి ప్రదేశాన్ని చెవులతో, కళ్లతో, కనిపెడుతూ వుంటుంది. రాజకీయ ప్రచారం పేరు మీగుగా ప్రతి ఇంటిలోను ప్రవేశించి, ఆఇంటి వ్యవహారం ఎట్లా వున్నది ఆరా తీస్తుంటూవుంది. ఇక గృహ రక్షకులు వుంటారే, వారు కన్నును కప్పడం ఎరివక్షినా అపాధ్యమే. ఇక వారి పాధ్యమైన ప్రతి ఒక్క అంశం ఈ పురుషులు చెవుల్లోపడి పోతుంది. ఏ ఇంట్లో ఏమి జరిగింది, ఎవరేమి చేస్తున్నారు, ఎవరి అభిప్రాయాలు ఎట్టివి, ఇటువి అన్నీ చిత్రపుడి దండికవి తెల్లాలు, ఈ ప్రజా రక్షకులకు, ఈ గృహ రక్షకులు అందజేస్తారు. ఈ విధంగా పోలీసు గూఢచారిత్వం సర్వవ్యాపకమై, సాగుతూ వుంటుంది.

1950 జులై నెలలో మొట్టమొదటిసారిగా అతి విచిత్రమైన న్యాయస్థానాలు చైనా అంతటా తలలెత్తాయి. ఇందు ఎందుచేత విచిత్రాలంటే, ప్రజలను అణచడం కోసం ఇవి అన్నీ సుష్ఠుగా ప్రయోగింపబడుతున్నాయి. పీపుల్సు న్యాయస్థానాలంటూ ఎట్లాగూ ప్రతిజిల్లాలోను వుండనేవున్నవాటికితోడుగా ఇవిగూడా ఏర్పాటు చేయబడినాయి. ఈ పీపుల్సు న్యాయస్థానాలన్నవి సామాన్యమైన కోర్టులు వంటివి. అయితే తిగినంతమంది న్యాయశాస్త్రం తెలిసినవాళ్లు లేకపోయినందువల్ల ఈ న్యాయస్థానాల్లో గూడా స్థానిక కమ్యూనిస్టులే న్యాయాధిపులుగానూ, పీపర్లుగానూ, సుమాస్తాలుగానూ పనిచేస్తూ వుంటారు. వీరికి న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలలో అనుభవమూ, జ్ఞానమూ గూడా మృగ్యం. ఇక ఈ న్యాయాధిపులు సగం మందికి పైగా ఎన్నిక అయ్యే జనం.

ఈ దారుణ హింసాకాండను కొనసాగించడంలో ఏవిధం న్యాయమూర్తులు అనుసరించవలసిన ధర్మసూత్రం 1950 జులై 23 వ తేదీనాడు ప్రకటించబడింది." విప్లవ వ్యతిరేక కార్యకలాపాలను అణచడానికి ఆదేశాలు" అన్న పేరుతో ఇది ప్రచలితం అవుతున్నవి. నాల్గు విధాలుగా విభజింపబడినాయి. నాల్గు విధాలైన నేరాలకు మరణమే శిక్ష. ఈ ధర్మసూత్రాలు జారీఅయిన కొంత కాలానికి ఇంతకన్నా పరుషమైన మరికొన్ని ఆదేశాలు న్యాయమూర్తులకు పంపబడినాయి. "న్యాయ కార్యకలాపానికి అధికబలాన్ని" చేరకూడానికిగాను ఇవి జారీ చేయబడినట్లుఅందులో చెప్పబడివుంది. న్యాయశాస్త్రం అన్నది ఒక వర్గం ఇంకోవర్గాన్ని అదిమివేయడానికిగాను ఉపయోగించే ఆయుధం అని ఆ దేశీసంపుటిలో న్యాయనిర్వచనం కొనింపబడే గూడా వుంది. ఇక ఎవరినిగాని, ఎందుకుగాని క్షమించడం, బ్రతికనివ్వడం అంటూ లేదు. అంతవరకు న్యాయమూర్తులు ఎవరినైనా కొంతికనికరిస్తూ వచ్చారు. ఇప్పుడు తత్వవిరుద్ధ విషయంగా వక్రమార్గంగా ప్రకటించబడింది.

ఇంతలో కొరియాలో చైనాప్రమేయం పెట్టుకోవడం సంభవించింది. ఈ ప్రమేయానికి ఈ ప్రమేయం, అనిష్ఠుర న్యాయ ధర్మానికి న్యాయధర్మం కొసలదాకా సాగిపోయాయి. 1951 ఫిబ్రవరి 21 వ తేదినాడు పెకింగులో ఒక ఆర్డినెన్సు ప్రకటితమైంది. ఇంతకన్నా నిష్ఠురము, క్రూరము, అయినశాసనం ఇంకోటి చయినాలో లేదు. ఇందులో మొత్తం 21 అధికరణాలు వున్నాయి. ప్రతి అధికరణంలో వాడిన శబ్దజాలమున్నూ అస్పష్టార్థ ప్రచురమై ఎటువంటి వ్యాఖ్యానం చేయదలచుకున్నా అటువంటి వ్యాఖ్యానం చేసేందుకు వీలుగా రచించబడింది. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలంటే ఏమిటో ఇందులో వివరించబడివున్నాయి. అట్టి కార్యకలాపాలలో పాల్గొన్న వారికి మరణశిక్ష నిర్దేశించబడింది. మచ్చుకు ఇందులో పేర్కొనబడిన అట్టి కార్యకలపాలు ఇట్టివిగా వున్నాయి; ప్రభుత్వానికి ఎదురుతిరగడం; విదేశీ సామ్రాజ్యవాదంతో సంబంధం పెట్టుకోవడం; విప్లవ విరుద్ధప్రచార దోహదములైన పదంతులను వ్యాప్తిలోకి తీసుకురావడం; ప్రజల శత్రువులకు ఆశ్రయం ఇవ్వడం; ఈ శాసనంలో వున్న విచిత్ర పేరుమటంటే, దీన్ని పూర్వానుచితంగా గూడా అమలు జరపవచ్చు. అంటే ఈ శాసనం ప్రకటించడానికి పూర్వం జరిగిన పైరకం నేరాలవంటి నేరాలను గూడా దీని ప్రకారం విచారించి ఈ శాసనం విధించవలసిందని చెప్పిన శిక్షలను విధించవచ్చు. ఇక ప్రభుత్వం సెలకొల్పిన విచిత్ర న్యాయస్థానాలను దీన్ని ఎంతి బాగా వినియోగించడం సాధ్యమో, అంతిబాగానూ వినియోగించాయంటే, అందులో ఆశ్చర్యం ఏమివుంది?

ఆ ఫిబ్రవరిలో నే సుమారు దమననీతి దేశవ్యాప్తము పోయింది. అయితే 1951వ సంవత్సరం వసంతకాల గ్రీష్మకాలాల్లో జరిగినదానితో పోల్చిచూస్తే, ఈ ఫిబ్రవరిలో జరిగిన విషాద సంఘటనల క్రౌర్యం ఎందుకు కొరగానిదిగా కన్పిస్తుంది. ఈ రోజున చైనాలో రాక్షసత్వం ఏ విధంగా విలయతాండవం చేసింది చెప్పడానికి తగిన ఉపకరణాలు లభ్యం అయివున్నాయి

(6-వ పేజీ చూడుడు)

అధికారపదవి కావలెనని ఎవరు కోరును.



కొని, మీరు అతనివలె సౌగసుగా అనుపడకోరేదరా? ఈ సులభ సూచనలను తప్పక అనుసరించుడు.
మొదలుగా టాంకో సువాసన గల కొబ్బరితైలనూనెతో మీ తలను మర్దించుడు. తరువాత, నిత్యము టాంకో షాంపూతో కేశములను శుభ్రంగా కడుగుడు.

టాంకో సువాసనగల కొబ్బరితలనూనె & షాంపూ

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

డి. డి. మలాం

గుర్దలకు మరకకాదు. వెంటనే శమనపరచును, చర్మం పగుళ్లు, కురుపులు, గజ్జి, తామర మొదలైన వాటికి ప్రశస్తమైన చికిత్స.
బోర్ ఏజంట్లు:

మహాత్మా & కంపెనీ

బోరాసంగ్, కలకత్తా 7.

డిస్ట్రిబ్యూటర్లు

రాజా మెడికల్ స్టోర్సు,

విజయనగరం సిటీ.

అంతర్జాతీయ పోటీ ప్రథమ బహుమతి కథలు - 3

అయిదవరోజు

పెయిరీ బాసక్ (ఫ్రాన్సు)

మానవత్వ దౌర్బల్యాన్ని గతితేక మోస్తున్న మనుషులుగా దంపుకుపోయినకళ్లు నిరాశగా నేలవంక చూస్తున్నాయి. ఆ మందలో తినవంక చూసి చిరునవ్వునవ్వుతున్న ఒక నవ్వుముఖాన్ని అతను చూశాడు. అదేసమయంలో ఎడాపెడా దెబ్బలు పడుతుంటే బాటని తినమీదపడకుండా తప్పించుకోవటానికి ప్రయత్నించుతున్నాడు.

ఆ యిద్దరి ముఖాలలోనూ ఒకే విధమైన సంబరం కనుపించుతోంది. బహుశా అది గమనించే ఆ రెండో వ్యక్తి అతినివంక చూసి నవ్వివుంటాడు. వార్ సెట్ ఆ సంగతి తెలుసుకున్నాడు. ఇంతలో ఒక దౌర్జన్యతిరంగం ఆ మందలో వ్యాపించింది. ఆతోపిడీలో యిద్దరూ ఒకరినుంచి ఒకరు దూరమైపోయారు. పోలీసు వాళ్ళు కేకలు మొదళ్లలో యీతిముష్టిలా గుచ్చుకుంటున్నాయ్. తుపాకి మడమలతో గుడ్డిగా బాత్తూ, సన్నీల మొసలతో పడుపుల్ని పొడిచినట్టు పొడిచి ముందుకు తోలుతున్నారు. ఆ ఖైదీలలో చాలామంది నేలమీదకు దబడిపోతున్నారు. వాళ్ల వెనక తోసుకొస్తున్న జనం వీళ్లని తొక్కకుండా యివతలికి రావాలని చూస్తున్నారుగాని, వెనకనుంచి వినిపిస్తున్న తుపాకి కేకల పోలీసుగొంతుల అరుపులతో మెదడుచెడి కల్లోలంగా తొక్కుకుపోతున్నారు. అసలు అంతా స్థిమితంగా ఆలోచించే మనోబలం వాళ్ళల్లో నసించిపోయింది. ఆ తొక్కిసలాటలో క్రిందబడ్డవాడు క్రింద బడ్డటు పాదాలక్రింద నలిబలై ప్రాణాలు విడిచేస్తున్నారు.

జనం, ఆ వాగన్‌లో క్రిక్కిరిసిపోతున్నారు. ముందువాళ్ళని వెనకవాళ్లూ, వెనకవాళ్లను ఆ వెనకవాళ్లూ తోసుకుంటూ లోపలనిండిపోతున్నారు. మానవ శరీరాల 'లావా' వాగన్‌లో కి ప్రవహించుతోంది. ఆప్రవాహంలో వార్ సెట్ కూడా కొట్టుకొచ్చి వాగన్‌లో ఒక మూల జేరాడు.

ఒకతోపిడీ తరంగంతో వాళ్లిద్దరూ దూరదూర మయ్యారు. మరొక తరంగంతో యిద్దరూ వచ్చి ఒకేచోట పుక్కలబడ్డారు. తిన్నుమాసి నవ్విన ఆఖుర్రాడు తన ప్రక్కను నిల్చునివుండటం వార్ సెట్ గమనించాడు. తినుకూడా అతనివంక చూసి చిరునవ్వునవ్వాడు. తినలో వున్నట్టే అతనిలో కూడా అత్మవిశ్వాసమూ, జీవశక్తివున్నాయని గ్రహించాడు. పైదీలు ఒకరి ప్రక్కన ఒకరు క్రిక్కిరిసి నిల్చున్నారు. ఒకరి ఊపిరి ఒకరు పీలుస్తున్నారు. ఆరెండోనాడుమాత్రం చిరునవ్వునవ్వుతో నేవున్నాడు. ఆవాగన్‌లో తిమ్మతోపాటు ఇంకొక నూటయాభైమంది వుండటంచేతి తాను సురక్షితంగా వున్నట్టే ఆఖుర్రాడు భావిస్తున్నట్టు వార్ సెట్ గ్రహించాడు.

వార్లలో కొంతిమంది, మరీ ప్రాణాపాయస్థితిలోవున్న వారు కొంచెం కూర్చోటానికి ప్రయత్నించారు. కాని తీరా కూర్చునేవరికి చుట్టూవున్నవాళ్ళ కాళ్ళక్రింద నలిబలై ప్రాణాలు పోయేట్లు కనుపించింది. తిరిగిలేచి నిల్చుందామని ప్రయత్నించారు. లాభంలేకపోయింది. మానవ శరీరాలు పెనమూసుకు ఊపిరి సలపకుండా కదనొక్కుకు పోయినై

వాగన్ తలుపులు గడాల్ల మూసుకున్నాయ్. తాళాలు వేసి, సీళ్లు చేశారు. మూసుకుపోయిన ఆవాగన్‌లోకి పాతాలోకంలో అగుస్తున్న తీవుపిట్టల గొంతుల్లా వినిపించుతున్నాయ్. అయిద్దరూ ఒకరివంక ఒకరు చూసుకుంటున్నారు. ఇద్దరి ముఖాలమీదా ఒకేరకం కత్తివాట్లు కనుపించుతున్నాయ్. ఇద్దరి ముఖాలలోనూ ఒకేరకం అనుభూతులు. వార్ సెట్ చిరునవ్వు నవ్వాడు: అతను కూడా నవ్వాడు.

నీపళ్లన్నీ ఊడిపోయాయే అన్నాడు వార్ సెట్.

'చాలావరకు ఊడిపోయాయ్ - నీ పళ్ళో'

వార్ సెట్ నోరు తెరిచి చూపించాడు.

'పోతేపోయాయి వైభవపడ్డుఅందువల్ల వచ్చిన పెద్ద బాధేవిటి?' అన్నాడు, ఆ మిత్రుడు.

వార్ సెట్ అతని మిత్రుడు ఒకరిని చూసి ఒకరు మరోకపర్యాయం నవ్వుకున్నారు. కత్తివాట్లతో వాచిపోయివున్న ఆ రెండు మొరికి ముఖాలలోనూ ఒకేరకమైన స్నేహభావం, ఆత్మవిశ్వాసం కనుపించుతున్నాయ్. కొరులోవున్న తిక్కవమందికి తమకిద్దరికీ కొంతి తేడా వున్నట్టు ఇద్దరూ అర్థంచేసుకున్నారు.

'మరేం ఫరవాలేదు బాగా నేవుంది' అన్నాడు వార్ సెట్.

'హాయిగా వుంది'- అన్నాడు మిత్రుడు.

రైలుకదిలింది.

'రైలు కదులుతున్నాం'—

'అవును'—

గంట్లుతిన్న ఆ ముఖాలు రెండూ అలా నవ్వుతూనే వున్నాయ్. భయోత్పాతాలలోనుంచి బయటపడ్డారు నేమోదో అనందం వాళ్లముఖాల్లో కనుపించుతోంది. అంతా సరిగానే వుందన్న ఆత్మతృప్తితో వార్ సెట్, దూరప్రయాణానికి సన్నద్ధుడౌతున్న వాడిమోస్తరుగా, ఇంకొంచెం హాయిగా సర్దుకుని లోపలికి వీలున్నజాగా కోసం కొంచెం ఆవతలికి మెసిలాడు.

'అమ్మో నాయనో! నా పాదాలు తొక్కకావ్!' అంటూ ఒక మనిషి గోలపెట్టాడు.

'కాస్త మనుషుల్ని చూడు' అన్నాడు మరొకడు.

'ఆయ్యయ్యో! తొక్కానా?' అన్నాడు వార్ సెట్. అలాంటి ప్రయత్నం లాభంలేదని విరమించుకున్నాడు. వాగన్ ఊపులకు తన శరీరాన్ని నిశ్చింతగా వదిలేసి జనంమధ్య నిల్చున్నాడు.

'నవ్వెయ్యి ఇలా అందించు' అన్నాడు మిత్రుడు. అతని చెయ్యి తనచేతి కోసం వెతుక్కుంటూ దగ్గిరికి రావటం వార్ సెట్ చూచాడు. తనచేతిని అందించాడు. చేతిలో అందిన రొట్టెముక్కను ఆప్యాయంగా తీసి కోట్లో వేసుకున్నాడు. నెమ్మదిగా నమలటం మొదలెట్టిన తరవాతి తినకు చాలా ఆకలిగా వున్నదని తెలుసుకున్నాడు. మళ్ళీ ఆకలి ఆలోచన మానేశాడు.

ఆ రొట్టెముక్కను చిన్ని చిన్ని ముక్కలుగా కొరికి లోపలికి మింగకుండా బుగ్గను బెట్టుకు చప్పరించుతున్నాడు నోరు తడి ఆరిపోకుండా వుండటానికి నాలికమీద లాలా జలం హర్షాశ్రువులు మాదిరిగా ఊరుతోంది.

'నిన్ను పట్టుకునని ఎన్నాళ్ళయింది'- అన్నాడు వార్ సెట్.

'పదిహేను మాసాలైంది'—

'పదిహేను మాసాలైందా-ఊహూ!' అన్నాడు వార్ సెట్, దాని అర్థమేంటో అతనికే తెలుసు.

ఆ వాగన్ టాప్‌లో చిన్ని ఆకుపచ్చ దీపం వెలుగుతోంది. క్రిందవున్న మానవ జీవులకు సముద్రపు అడుగు భాగంలో వున్నట్టు తోస్తోంది. వార్ సెట్‌కు, అతని మిత్రుడి ముఖంకూడా మునిగిపోయినవాడి ముఖంలాగానే కనుపించుతోంది. అనేక వరసలు దెబ్బలుతిని రక్తం అట్టలు కట్టుకుపోయిన కనుబొమల క్రింద అతినికళ్లు మాత్రం అమాయకంగా మెరుస్తున్నయ్.

'మనది చాలా దూర ప్రయాణం లా నేవుంది' అన్నాడతను. 'అవును అలా నే కనుపించుతోంది'

దూర ప్రయాణం అనుకోగానే యిద్దరికీ మరికొస్త నిబ్బరం కలిగింది.

వాగన్‌లో ఒకమూల ఏదో అలజడి బయలు దేరింది. కేకలు, ఊపిరాడని ఆయాసధ్వని వినిపించుతోంది.

'అయ్యయ్యో! చచ్చిపోతున్నాడు కొస్త ఒత్తుకోండి-కొంచెం ఊపిరాడనివ్వండి.

చచ్చిపోతున్న ఆమనిషి చుట్టూవున్న జనం వెనక్కుతోసుకుని అతినికి ఊపిరి పీల్చుకునే సావకాశాన్ని యివ్వాలని చూశారు. కాని ఆవాగన్‌లోవున్నమానవ దేహాలు ఇసకపాతిరలా వున్నాయ్. ఇసకను వెనక్కుతోసి లాభంలేదు. మళ్ళా ముందుకొచ్చి పడుతుంది. మానవ శరీరాల 'లావా' ఖాళీవున్న చూటికల్లా ప్రవహించి ముంచేస్తోంది. వెనక్కు సర్దుతోవాలని ప్రయత్నించుతున్న వాళ్లంతా వ్యర్థమని తెలుసుకుని ఆప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఆ మానవ సముద్రంలో మునిగిపోయి ఆ అభాగ్యుడు ఊపిరి విడిచేశాడు.

'వాస్తూ.....'

అంటూ ఏ విధంగో గజిగాడు తలతో ఆ పక్కగా వున్న జనాన్ని సూచించుతూ, అతనిమిత్రుడు దీర్ఘకే చిరునవ్వు నవ్వాడు. వార్ సెట్‌కు అతనిమిత్రుడు ఏ విధంగా రూఢి చేసుకున్నట్టు మెదలకుండా వూరుకున్నారు.

'నువ్వు ఏవిధంచేస్తూ వుండేవాడివి?'-

'కొర్రు గుమాస్తా'-

'అవును అంతే అయివుండాలి - అలానే వున్నాడు' అనుకున్నాడు వార్ సెట్.

'పెళ్లయిందా?'

'అయింది - ఇద్దరు పెంతోలు-ఒక ఆడపిల్లా, ఒక మగపిల్లా'

'నాకూ ఒక ఆడపిల్ల వుంది'- (ఆ విషయాన్ని యేదో జ్ఞాపకంచేసుకుని చెబుతున్నట్టు కనుపించాడు.)

'నువ్వేం చేస్తావ్' అన్నాడ మిత్రుడు

వార్ సెట్ ఇంకారోజై చప్పరించుతూనే వున్నాడు. చప్పరించిన కొద్దీ రుచి తేలుతోంది.

'నేను అల్లాంటి ఉద్యోగాలేవీ చెయ్యలేదు- అలాంటి పంటే నాకు అసహ్యం; అన్నాడు అదోద్వర్థంగా.

'అవును అర్థం చేసుకున్నాను-

ఆ నరకయాతనల అనంతరం తిరిగి మరోకొత్తలోకి తీసుకువస్తారు. అక్కడ పదిమందితోటి పైదీలు కనుపించగానే ప్రాణాలు లేచివస్తయ్. పదిమందిలో వున్నప్పుడు ఒంటరిగా వున్నప్పటి ప్రమాదం వుండదు.

అందుచేతనే, నూటయాభైమంది మనుష్యులు క్రిక్కిరిసి వున్న ఆ వాగన్‌లో వున్నప్పుడు అతినికి క్షేమంగా వున్నాననే అభిప్రాయంకలుగుతోంది. అతను యిప్పుడు మందిలో మనిషి; ఒంటరిగా చావక్కర్లేదు; బాధ్యి మందిమీద పెట్టేసినట్ ప్రయోగించవచ్చు. నలుగురితో ఆచావు చావటం అదో ఆనందంగానే వుంటుంది. కాని ఒంటరిగా పిలిచి ఒక నరకకూపంలో వుంచి, మీలో వున్న రక్తాన్నంతా బయటికి కక్కించాలనే కచ్చితో ఆయుమ కింకరులు మీబొమికి బొమికే నలగకొడవటం మీచర్మాన్ని రాబందుల్లా చీల్చటం భరించరాని యాతనా.

ఇదంతా తెలియని అజ్ఞానంలో, ఆ వాగన్‌లో వున్నవాళ్ళు నూటయాభైమందినీ దాల్లోకుక్కారని చీకాకుపడటం మానీ వాళ్లిద్దరికీ జాలిపడి నవ్వుకుంటున్నారు.

'ఏవిటి పనుసుడు,—సర్దుకు నిల్చోగూడదు.' వార్ సెట్ వాళ్ళవంక తిరిగి కేక పెట్టాడు. వాళ్లిద్దరికీ వళ్లుమండిపోయింది. వాళ్ళల్లో ఒకడు ప్రతిసమాధానంగా అరిచాడు.

'ఏవిటి సర్దుకు నేది—చెయ్యికదపటానికక్కూడా జాగా లేక ఏడుస్తుంటే.

'ఈ మాత్రానికేనా— దానికంజూస్తారు — మనుష్యులు సర్దుకోలేకపోతే మాని మనోబలాన్నయినా సర్దుకోండి—ముందున్న ముసల్లపండిగ.'

'మనోబలమా మట్టా — ఈ నరకకూపంలోనుంచి బయటబడితేగదా'

తెలబడ్డలు కొట్టుకున్నా వాళ్ళేకు అర్థంకాదని నిరాశ చెసుకున్నాడు వార్ సెట్. వాళ్లకు తిరతమ భేదాలు తెలియవ్. చీకటి బడ్డది. వాగన్‌లో వున్న ఆకాస్త వెలుతురూ కూడా అంధకారంగా అలుముకుపోయింది.

'అయిదవరోజే గడ్డురోజు' అన్నాడు మిత్రుడు.

వార్ సెట్ తలపంకించాడు. ఉన్న విషయమంతా తెలిసిన మిత్రుడుతో ప్రయాణం అతినికి సంతోషంగావుంది. వాళ్ళిద్దరూ ఒకరివంక ఒకరు చూసి చిరునవ్వు నవ్వుకుంటున్నారు. వాళ్లిద్దరి నోళ్ళలోనూ ఇంకా లాలా

6 వ పేజీ చూడుడు

పచ్చడి, కూర, ఊరగాయి ఏదైనా
దాని ఘుమాయింపే దానికి 'మజా' ఇస్తుంది

L. G. యల్. జి. ఇంగువ

60 సం॥ల్ల పైబడి అత్యుత్తమమైన సువాసన దినుసుగా పేరుపొంది ఉంది.

ఎల్లప్పుడూ ఇదే కొనాలనండి బ్రాండును బాగుగాగమనించండి.

లాల్జీ గోధూ & కో., 8, మరుమాళి మొదలియారీ వీధి, మద్రాసు-1. ఫ

కంఠశోష, ఆమశూల, వికారపోట, వమనాలు, ఉండకట్టినరంతరు కీళ్ళనొప్పులకు పొందలాంటి చేదే ఎక్కిళ్ళు నిర్మూలనకు కలిగిస్తుంది. ఇది ఆకలిని పెంచి, ఆమాశయ మరియు పేగులకు శక్తినిస్తుంది. ప్రాణ శక్తులను పెంపొందించి, ప్రత్యేకంగా వయస్సుచేసిన పేరింటి పెద్దలకిది మేలైనది. ఇది పిండమాత్రం విషయం కంగాను, గుండెలోను, ఛాతీ అసౌకర్యానికిగాని కలుపు కొనుము. ఆర్థరైటిస్ పేషంటులు ప్రత్యేక శ్రద్ధ అవసరమైనవారు. ఈ పిండమాత్రం ఎక్కువ కాలం వాడినట్లయితే ఇతరులకు ఇవ్వకండి. ఇది ఎవరికైనా ఇవ్వదగినది. ఇది ఎవరికైనా ఇవ్వదగినది. ఇది ఎవరికైనా ఇవ్వదగినది.

డాల్‌సిన్

అందరూ కలుపుకు వేసుకునేది

Trade Mark registered in India Patent (India) 39031-1949

ఇప్పుడు ఇంపీరియల్ ఫెర్మెంటేషన్ పద్ధతిలో తయారవుతున్నది.

NAS 589

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎక్స్‌ప్లనేడ్, సౌకార్‌పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్‌రోడ్డు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పెరియమెట్టు, పరశువాకం, రాయపురం, తాంబరం(Sub-urban) మద్రాసు రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిలోను, బ్రాంచిలు, సబ్ ఆఫీసులుకలవు.

మూలధనము	
వసూలైనది	రు. 72,00,000
చెల్లించినది :	రు 53,00,000
రిజర్వు ఫండ్ :	రు. 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరి.



మలేరియా

మానవుల ప్రాణములను తీయు మహామారి. ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియాతో బాధపడుతారు వీరిలో కనీసం 30 లక్షలమంది మరణిస్తారు.

క్వినా!

అభయహస్తమును కేవట్టండి.

గత 130 ఎండ్లుగా మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది, రోజుకు 1 నుంచి 1, 3 గ్రాముల (15 నుంచి 20 గ్రైనులు) క్వినా 5 నుంచి 7 రోజులవరకు సేవిస్తే అది మలేరియా ఒక్క తాకిడిని నడుం చేస్తుంది.

తిరిగి,తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినైక్స్ 14 రోజులు సేవిస్తే ఉత్తమంగా పని చేస్తుంది. ఇది క్వినైన్ వర్ షేట్. పెంటా క్విన్ ఫాస్ఫేటుల మిశ్రమము. దీనిని వైద్యుడు చెప్పినట్లుగా సేవించవలెను.

E 2

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూపి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా నవీనమగు "మన మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక పొడగురు డుర్వనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" కూడా జబ్బులు రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ. 3-8-0, 3 సీసాలు రూ 9-0-0 పగము నెరిసివుంటే, ఒకసీసా రు. 5-0-0 3 సీసాలు రూ. 12/- పూర్తిగా నెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ. 18/ ఇది పనిచేయదని నిరూపించిన రూ. 500/-

INDRA LABORATORIES,
(18) P.o.RajDhanwar (H.Bagh)

రసోక్విన్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వరపార్శ్వరాజమండ్రి

చైనాలో విప్లవం

(5-వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టు పత్రికలు ఈ వృత్తాంతాలను సూర్చి ఏమి చెబుతున్నా విషయాలనే పరిశీలిద్దాం. తాను ప్రారంభించిన ప్రవర్తించానని, ఆ ప్రవర్తనను దాచుకోవాలని, ఈ చైనాప్రభుత్వం ప్రయత్నించినట్లు, ఈ విషయాలను గమనిస్తే కన్పించుచు తాను నిర్వహించిన ఈ సుగుతెర హత్యాకాండను జీర్ణం గావించి విరివి గా ప్రచారం కల్గాలి. అందుకు నీలుగా ఈ అన్ని విషయాలను చైనా కమ్యూనిస్టు పత్రికలు విస్తృతంగా ప్రచారం చేశాయి. చైనా పత్రికలను చక్కగా పరిశీలించి చూస్తే. ఈ శౌర్యానికి ఎంతగుంది బలి అయిపోయినారో, విశదంగా తేలుతుంది. 1951 ఏప్రిల్ 30, సెప్టెంబరు 30 ల మధ్య అంటే ఒక 5 నెలల్లో 1742 ఉరితీతలు అమలుజరిగినట్లు అధికారికంగా ప్రకటించబడింది. ఈ ప్రతి శిక్ష ఒక వ్యక్తికి పడినదు. బృందాలు బృందాలుగా మనుష్యులు శిక్షింపబడితారు. ఒకొక్క బృందంలో 2, 8 వందల నుంచిదాకాగూడా వుంటారు. మనుష్యులను ఉరితీయడం విజయ ప్రదేశాల్లోగూడా జరగదు. వీటిని తిలకించడానికి ప్రత్యేకంగా జనాన్ని ఆహ్వానిస్తారు:వీరిని అందరూచూస్తూవుండగా ఆ నేరస్థులు వురితీయబడితారు. ఒకమహా ఉత్సవాన్ని చూసినట్లు అంతా ఈమానవ హననాన్ని తిలకించాలి. మార్చి, జూన్ నెలల మధ్య ఆరు 'రాశి ఉరులు' అమలు జరిగిపోయినాయి. మార్చి 26 వ తారీఖునాడు 91 మంది, ఏప్రిల్ 30 వ తేదీనాడు 293 మంది, మే 9 వ తారీఖునాడు 27 మంది, మే 16 వ తేదీనాడు 82 మంది, మే 31 వ తారీఖునాడు 205 మంది, జూన్ 15 వ తేదీనాడు 284 మంది రాశిగా వురితీయబడ్డారు. 1951 ఏప్రిల్ 25 వ తేదీనాడు 198 మంది తుపాకీ గుళ్ళకు ఎఱ అయిపోయారు. అనంతరం మరి కొద్ది కాలానికి మరో 186 మందికిగూడా ఇదేగతిపట్టింది.

1951 వ సంవత్సరం మే దినోత్సవాలసందర్భంలోమూడుమహానగరాల్లో షాంఘై, నాంకింగ్, హాంగ్ ఛేలలో జరిగిన మానవ మారణహోమంతో మేదురమై తెనరారింది. 719 మంది విప్లవ వ్యతిరేకులు నిరాకరులైపోయారు. జూన్ 16, 17 తేదీలలో నాంకింగ్‌లో 55 ఉరితీతలు అమలు జరిగాయి. చైనా వాయవ్య ప్రాంతంలో లియాన్ అనే పట్టణంవుంది. నాంకింగ్‌లో ఇది జరిగిన 6 రోజులకు ఈ పట్టణంలో 122 ఉరితీతలు అమలు జరిగాయి. పెకింగు కమ్యూనిస్టుచైనా రాజధాని ఆగస్టు 22 వ తేదీ రోజున మహానగరంలో 227 మంది వధింపబడ్డారు. షాంఘైలో కొనసాగిన ఉరులనుగూర్చి తిరిగి సెప్టెంబరు నెలలో ఈపత్రికల కొన్నివార్తలు ప్రకటించాయి. వీటి ప్రకారం ఆ నెలలో ఈ నగరంలో 326 మంది ఉరితీయబడ్డారు.

వీరంతా ఉరితీయబడినవారున్నూ; తుపాకులకు ఎఱ చేయబడినవారున్నూ. ఇక కారాగారబద్ధులు చేయబడినవారు నిబద్ధకర్మలయినవాళ్లు ఇంతకుమించి వున్నారు. ఒక్క షాంఘైలో ఆగస్టు 5 వ తేదీనాడు అంటే ఆ ఒక్కరోజునే 500 మంది ఇట్టి శిక్షులకు గురియైనారు. ఆగస్టు 10 వ తేదీనాడు, ఇట్టి శిక్షితులసంఖ్య వెయ్యిమందికి మించి వుంది. ఆ ఒక్కరోజున ఈ వెయ్యిమందిని అట్టి శిక్షలకు పాలుచేశారన్న మాట.

ఈవిధంగా శిక్షింపబడినవారిసంఖ్యను మించి అరెస్టు అయిన వారిసంఖ్య వుంటుంది. చైనా కమ్యూనిస్టు పత్రికలు ఈ పై అన్ని విషయాలను చెబుతాయిగాని, ఈ అరెస్టు అయినవారి సంఖ్య మాత్రం ఇంతి అని చెప్పకుండా వదిలివేస్తాయి. ఇవ్వాళ్ల వేలకొద్దీ విప్లవ వ్యతిరేకులు అరెస్టు చేయబడ్డారు.అని మాత్రం ఆ వార్తల్లో వుంటుంది. ఇక ఇట్టి అరెస్టు మామూలుగా ఎప్పుడు రాత్రుల వేళ్లలో జరుగుతూ వుంటాయి. అరెస్టుఅయినవారిని ఎక్కడికిపంపిస్తారో ఎవరికి తెలియదు. ఎవరికి తెలియని ఏవో ప్రదేశాలకు వీగమాయమైపోతూ వుంటారు. షాంఘేలో ఒక్కనాడు రాత్రి ఏప్రిల్ మాసం ఒకరోజున ఈ విధంగా అరెస్టుచేయబడ్డవారి సంఖ్య మూడువేలకు మించి వుంది.

ఈసందర్భంలో ఇంకోవిషయాన్ని కూడా చెప్పాలి. ఈ పత్రికల్లో ప్రచురింపబడిన ఈ ఉరిశిక్షలు, అరెస్టులు, ఇతర శిక్షలు అన్నీ పెద్ద పెద్దవి అయిన కొన్ని నగరాలకు మాత్రం సంబంధించినవి. ఇక సామాన్య పట్టణాల్లో, పల్లెపట్టుల్లో ఏమి జరుగుతోందో మచ్చుకైనా ఈ పత్రికల్లో కనిపించదు. ఇట్టి విప్లవగూండాలలో ఇని గట్టి మూగకోపు పట్టివుంటాయి. అయితే, ఆ ప్రాంతాల్లో గూడా ఈ దమనశీతి ఇంతక్రౌర్యంగానూ అమలు జరుగుతున్నట్లు ధ్వని మాత్రంగా వ్యక్తంచేసే వార్తలుమాత్రం అప్పుడప్పుడు ఈ పత్రికలను చెంద్గా కన్పిస్తుపుంటాయి.

కౌంటన్ రాష్ట్రం డిప్యూటీ గవర్నరు ఈ నడుమ తన ఆధిపత్యంలో వున్న ప్రాంతంలో ఈ విధానం యొక్క చిద్విలాసాన్ని వివరిస్తూ కొన్ని అంకెలను బయట పెట్టాడు. 1950 అక్టోబరునుంచి 1951 సెప్టెంబరు వరకు అయిన తొమ్మిది నెలల్లోను ఈ రాష్ట్రంలోకనిపుసంగబడినవిప్లవ వ్యతిరేకులసంఖ్య 28322 అని ఈయన ప్రకటించిన అంకెలనుబట్టి తెలుస్తున్నది. అంటే నెలకు సగటున ఈ విధానానికి 8 వేలమంది చొప్పున బలి పెట్టబడ్డారు. ఇక అరెస్టు లంటారా అవి 90 వేలకు దరిదాపుల్లో వున్నాయి. (ఈప్రకటించిన ఈ అంకె ఖచ్చితంగా 89701) ఇది ఒక్క రాష్ట్రంలో సంగతి.

ఇప్పుడు ఇందులో పేర్కొనబడిన శిక్షలన్నీ ఒక విప్లవ వ్యతిరేకుల పట్ల విధించినవి మాత్రమే. అంతేగాని ఇతర రకాలైన నేరస్థులు వారి శిక్షులు వేరే వున్నాయి. పోతే, ఈ విప్లవ వ్యతిరేకులంటే ఎవరు అంటే చైనా పత్రికలను పరిశీలించిన మీదట వారు విచ్ఛిన్న కారులు, రహస్యచారులు, సాంఘ్రాహికులు, రహస్య సాంఘికులు, పూర్వం జపానువారికి అనుకూలంగావున్న ద్రోహులు, ప్రభృతి ఉపవర్గాలుగా, ఈప్రధాన నేరస్థవర్గం విభిజితమై వున్నట్లు తేలుతుంది. ఈ వర్గంకాక, ఇంకా ఇతరమైన ప్రధాన నేరస్థవర్గాలు మరికొన్ని వున్నాయి. గరిట్లూ చేతుల్లో మడిసి 'దొపిడిదొంగలు' వ్యవసాయసంస్కరణం సందర్భంలో నరికి వేయబడిన "భూస్వాములు" బలవంతపు కార్మిక కేంద్రాల్లోను ఇతర శిబిరాల్లోను అనుపులను బాసినవారు, పీరంతా ఈ లెక్కల్లోకిరారు. చైనాలో కారాగారాలు వున్నాయి. అవి ఎప్పుడు నేరస్థులతో నిండివుంటాయి. నిటికితోడు "కార్మిక కేంద్రాలు" "పునర్విద్యా శిబిరాలు" దేశం నిండా కొల్లలుగావున్నాయి. వీటిల్లో ఏమి జరుగుతుందో, చెప్పడం ఎవరికైనా కష్టమే. పోతే చైనా మిమవరి బులిటిన్ అని హాంకాంగ్ నుంచి వెలువడే ఒకపత్రిక చైనాలో ఉరులు పడిచచ్చినవారి సంఖ్య కొన్ని వందలవేలుగా వుంటుందని వ్రాసింది. ఇప్పుడు ఒక్కరకం నేరస్థవర్గంలో నే ఇన్ని వేలమంది ఉరులు పడిసచ్చి వున్నప్పుడు తిక్కిన అన్నిరకాల నేరస్థుల సంఖ్యను కలుపుకుంటే, ఈపత్రిక ప్రకటించిన వార్తలో అసంభావ్యం ఏమీ కన్పించదు. (కాపీరైట్)

[డెమాక్రాటిక్ రీసెర్చి సర్వీస్]

వారఫలాలు

(శ్రీ రావిసూతల అంజనేయులు

ఏప్రిల్ 20 వ తేదీ మొదలు ఏప్రిలు 26 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి-మకరులు (మేషం). కుజ-శుక్రులు (వృషభం). బుధ-శుక్రులు (మీనం). శని (కన్య). రాహువు (కుంభం). నంద్రుడు (కుంభ, మీన, మేష, వృషభాల్లో).

రాశ్యంతర గ్రహయోగములు

21 కుజ-శుక్ర (షడాష్టకం). 23 గురు - రాహు (త్రికోణకేంద్రం). 24 బుధ-శని (సమసప్తకం).

మార్కెట్టు మార్పులు

ముఖ్య గ్రహసంచారం- నెండి-బంగారాలు- వాటాలు-బోని యుంచుకోవడం మంచిది. వారాంతంలో గ్రహపరిస్థితులను గమనించడం అవసరం-ముఖ్య గ్రహ సమప పక్షస్థితి మార్కెట్టును క్రిందికి మీదికి కలిగించకలిగియున్నది.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈ వారంలో గ్రహబలం అంతిగా ప్రతికూలంగాలేదు- వారాంతంలో అన్ని వ్యవహారాలలోనూ వ్యతిరేక లక్షణాలు అగపడుతవి. సమయానుకూలంగా కౌర్యక్రమాన్ని మార్చుకోక తప్పదు. ఉద్యోగం - పెట్టుబడులూ - క్రయవిక్రయాలలో జాగ్రత్తఅవసరం. ఇరుగుపొరుగువల్ల సంఘంలో చికాకు కలిగే పరిస్థితులు ఏర్పడుతవి. ఆర్థికస్థితి గత వారంలోలాగే యుంటుంది. కొంతి ముందికి జబాబు చెప్పకొనవలసి యుంటుంది. పరిష్కారాలకూ - ప్రయాణానికి 20-21 మంచిది.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు గత వారంకన్నా మేలుగా యుంటవి. వ్యాపారవృత్తుల్లో మిత్ర సహాయంవల్ల మీ ఆలోచనలు నెరవేరుతవి. స్పెక్యులేషన్ - పేకాటలూ-పెట్టుబడులూ లాభించకలవు. కోర్టు వ్యవహారాలు మొదలుసవానివల్లఖర్చులు పెరుగుతవి. ఆరోగ్యం 24-25 ల్లో కొంతి తగ్గుతుంది. ముఖ్య పరిష్కారాలకూ, ప్రయాణానికీ, శుభ కార్య నిర్ణయాలకూ 21-23-26 అనుకూలం. 25 ముఖ్య మిత్రులను కలుస్తారు.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 21 మధ్యాహ్నం వరకూ స్వల్ప అనారోగ్యంవల్ల వ్యాపార వృత్తులను ఉత్సాహంతో జరుపుకొనలేరు. ఉద్యోగనౌకరీల్లో అధికారులవల్ల వ్యాపారాదుల్లో నౌకరులవల్లా మనస్సునకు శ్రమా విసుగూ కలుగుతుంది. చాలారోజులుగా జరుపవలసి ఆగినప్రయాణం ఈ వారంలో జరుగుతుంది. 22, 23 ల్లో బంధువులను కలుస్తారు. శుభ పుణ్య కార్యాల ప్రస్తావనలు జరుగుతవి పరిష్కారాలూ పెట్టుబడులూ 22, 23 ల్లో జరుపండి.

కర్కాటకం(పునర్వసు4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 23 సాయంత్రం వరకూ అన్ని వ్యవహారాలూ ముందుకు మూరెదూ- వెనుకకు బారెడు సాగుతవి. ఆరోగ్యం తిన్నగాయుండదు. స్పెక్యులేషన్ పెట్టుబడులూ క్రయవిక్రయాలు ఆపడం మంచిది. ఆప్తులలో మొకరిస్థితి మీకు అంగారకశనికలిగించకలదు 24, 25 ల్లో ప్రయాణం కార్యావసరంపై అధికారులనూ మిత్రులనూ కలవడం 26 పరిష్కారాలూ పెట్టుబడులూ లాభించకలవు

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వపాదం)

ఈ వారంలో వృత్తి ఉద్యోగాలలో క్రొత్తచిక్కులు ఏర్పడడం కలుగుతుంది. తండ్రికి ఆరోగ్యం బాగాయుండదు. కొని అందోళన పడవలసిన అవసరంయుండదు. కుటుంబ కర్చులు మితిమీరడం సర్దుబాటుకు అవకాశాలు అగపడకపోవడం అందువల్ల యితరులకు కొంతి సమక తగ్గినోవలసిన పరిస్థితులూ కలుగుతవి. వారాంతంలో పెట్టుబడులూ ప్రయాణం లాభకరం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీ వృత్తి ఉద్యమ కుటుంబ పరిస్థితులు అంతి ప్రోత్సాహకరంగా అగపడవు. వ్యవహారాలల్లో పేచీలూ అందువల్ల నిరాశా పలుమారు కలుగుతవి. ఉద్యోగ వ్యాపారాదుల్లో ఆర్థికంగా మేలు కలుగుతుంది. ఆస్తి సంబంధమైన వ్యవహారాలు కోర్టు దాకా పోవచ్చు. తొందరపడకు ప్రయాణంచేస్తారు. ముఖ్య పరిష్కారాలూ పెట్టుబడులూ పైవారానికి మార్చుకొనండి.

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో సప్తమంలో గ్రహబలం దూరప్రయాణావశ్యకతను కలిగించకలదు. ఆరోగ్యం గతివారంలో కన్న మేలుగా యుంటుంది. కుటుంబ ఆర్థికపరిస్థితులు గత వారంలోలాగే యుంటవి. వ్యయంలో శని మిత్రులతో అభిప్రాయభేదాలు కలిగించవచ్చు. ఉద్యోగ వ్యాపారాలలో అసంతృప్తికలుగుతుంది. ముఖ్య పరిష్కారాలూ ప్రయాణం నూతన యత్నం 22, 23 ల్లో లాభకరం.

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈవారంలో 23 సాయంత్రంవరకూ కొంతి ఆగినా వారాంతంలోపుగా మీ యత్నాలు కార్యాలు అనుకూలంగా ముగుస్తవి. ఆరోగ్య విషయంలో మాత్రం జాగ్రత్త అవసరం. మీకు కాని భార్యా బిడ్డలకు కాని ఉష్ణాతిశయంవల్ల కురుపులూ జ్వరం మొదలగువానివల్ల శ్రమ కలుగుతుంది. ప్రయోజనంలేని మాటలతో మిత్రులతో కొలహలం జరుగుతుంది. వారాంతంలో ప్రయాణం పరిష్కారాలూ పెట్టుబడులూ కొంతి లాభకరం.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈవారంలో 20, 21 పరిష్కారాలకూ, నూతన యత్నానికీ అనుకూలం. ఉద్యోగ వ్యాపార వృత్తుల్లో అసంతృప్తీ, అశాంతీ ఎక్కువగా కలుగుతుంది. డబ్బు రాబడికన్న ఖర్చులు పెరుగుతవి. సాహసవృత్తులకు దూరంగాయుండండి. వారాంతంలో పరిష్కారాలూ పెట్టుబడులూ లాభకరం. ఆరోగ్యం గతివారంలోకన్నా మేలుగా యుంటుంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు తిటస్థంగా యుండడంవల్ల వ్యవహారాదుల్లో యిబ్బందులూ - డబ్బు చిక్కులూ గతివారంలోలాగే యుంటవి. ఒక్కొక్కప్పుడు మీ గౌరవ ప్రతిష్ఠలకులోటు కలుగుతుందేమోనని సందేహాలు కలుగుతవి. కాని అట్టి వేవీ జరుగవని దృఢంగా నమ్మండి. ఆరోగ్యం కొంతి తగ్గుతుంది. స్పెక్యులేషను మొదలగు వ్యాపారాదుల్లో అవకాశాలు జారిపోతవి, 26 ఆరోగ్యభంగం. ఆశాభంగం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గత కొన్ని మాసాలుగా ఆగిపోయిన కార్యక్రమాన్ని ముగించకలుగుతాయి- శుభకార్యాలలో నిర్ణయం కలుగదు-ఆరోగ్యం కొంచెం మేలుగా యుంటుంది. మీ గౌరవప్రతిష్ఠలను పాడుచేయవలయునే వారికి ఆశాభంగం కలుగుతుంది. రాబడికి మించిన ఖర్చులవల్ల సమయంలో యితరులకు జవాబు చెప్పకోవలేని పరిస్థితులు కలుగుతవి. వ్యాపార స్పెక్యులేషన్లు కొంతి లాభించకలవు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో ఏరాశిలో బలబలం యున్న మీ ప్రయత్నాలు నెరవేర్చుకొనలేనివారి పరిస్థితులు కలుగుతవి. ఇరుగుపొరుగుల కృపారబలం వ్యాపార వృత్తుల్లో ముందుకు పోనివ్వదు. ఆరోగ్యం గతివారంకన్నా, మేలుగా యుంటుంది. ఆదాయానికిమించి ఖర్చులు పెరుగుతవి. కొని డబ్బు యిబ్బందిలోలగదు. ముఖ్య పరిష్కారాలూ - ప్రయాణం వారాంతంలో జరుపండి.

కావలెను

ఈ క్రిందిస్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు న్యాసి నంపెడ కావలెను.

1. మండపేట గుంటూరుజిల్లా
2. మాచెర్ల ,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అయిదవరోజు

(5-వ పేజీ తరువాయి)

జలం కారుతూనే వుంది. అది ఎంత అమూల్యమైనదో వాళ్లకి తెలుసు; అలాలాజలం యిచ్చుకుపోయి అయిదవరోజు ఎంతో పేదవ నమ్మకం వాలిస్తే వసుందో వాళ్ళిద్దరికీ అనుభవసం. బలహీనులంతా చచ్చిపోతారు; నుట్లూ వున్నవాళ్ళింతా కూలిపోతారు. తొమ్మిదిరూపాత్రం నిలబడగలుగుతారు.

'గుండెబలం కావాలి' అన్నాడు వార్ నెట్ వాళ్ళిద్దరి మనస్సుల్లో జరుగుతున్న ఆలోచనలను సమ్యనయం పరిచి బయటికి, చెబుతూ.

'అసంభవం!—ఎంత కిరాతం!—గొంతు తిడుపుకోటానికేనా నీటేచుక్క లేకుండా ఇలా తెలవార్లూ ఇలా దంపుతారా—ఎంత కిరాతం' అంటూ మందిలోనుంచి ఒకకు ర్రగొంతు అర్చింది. వార్ నెట్, అతనిమిత్రుడూ ఒకర్లముఖంవంక ఒకర్లు చూసుకున్నారు. పాపం కుర్రతనం. జీవితిమంటే యేమిటో అతనికింకా అర్థం కాలేదు.

అమంది ఒకళ్ళమీద ఒకళ్లు ఒరిగిపడుకోవటానికి ప్రయత్నించుతున్నారు.

'వాళ్లు ఇంతలోనే విశ్రాంతి కావాలనుకుంటున్నారు.'—

'వాళ్లకు ఏవిఁ చెబితే అర్థం కాదు'—

'చెప్పి లాభంలేదు.'

'బండి ఆగుతోంది'— మిత్రుడు సంతోషంగా అన్నాడు.

రైలు ఆగింది. అరుపులూ పెడబొబ్బలూ, తిట్టుకోటాలూ తిమ్ముకోటాలూ అంతా గుమ్మంవద్దగిరికి గబగబా తోసుకురావటానికి ప్రయత్నించుతున్నారు. తెలుపు దగ్గిరున్నవాళ్లు పిడికిళ్లు రక్తపుముద్దలై పోయేదాకా దబదబా గుద్దేస్తున్నారు.

'రేపటిదాకా ఆగితేగాని వాళ్లకి తెలీదు—రైలు ఆగేసరికి రేపు ఇలా మూగరు. అన్నాడు వార్ నెట్.

'పీకు అయిదోనాటిదాకా తనుబలాన్ని దాచుకుంటే బాగుండును.'

'అయ్యో ఇంకా యేంజేస్తున్నారు—తెలుపు తియ్యరేం' అంటూ మళ్లీ మూలున్న ఆ పసిమేక గొలబెట్టుతోంది. 'అనవసరంగా కేకలు పెట్టి నోరు అర్చుకోవద్దని చెబుదా మనుకున్నాడు వార్ నెట్. వాళ్లు తెలుపులు తెరవబోవటంలేదు. రైలుకు ఇంజను మార్చుతున్నారు.

తెలుపు తెరుస్తారనే ఆశతో ఒకసారి వికసించి మళ్లా ఆశాభంగంతో ముడుచుకుపోయినా ఆ ముఖాలవంక పరకాయించి చూచాడు, వార్ నెట్. రైలు కదిలి వెళ్లిపోతోంది. వాగన్‌లో వున్న వాళ్లంతా, తెలుపులు తెరవకపోవటానికి అతినే కారణమైనట్లు వార్ నెట్‌ను కంటకంగా చూస్తున్నట్టు అతను గ్రహించాడు. అయినా ఆ యేహ్యాభావం మటుకు యెంతసేపు? వాళ్లకు యితరులను కంటకంగా చూట్టానికి కూడా వంట్లో సత్తువలేదు. క్షణంలో ఆమందీ మందీ మూలుగులు కుప్పగా దిగజారిపోయారు. స్నానంచేయని మానవ శరీరాలూ, చచ్చిపోయిన కళేబరాల దుర్గంధం వాగన్‌లు ముఖాలా ఆవరించేస్తోంది.

వాగన్‌లోవున్న ఉక్కుకి ఆ కళేబరాలు వెంటనే చెడిపోయిన వాసన కొట్టేస్తున్నయ్. ఆ వాసనతో వాళ్లకు ఉక్కిరిబిక్కిరిగా వుంది.

'సిస్గు సిస్గు! కిరాతం వాళ్లమన్ని ఇలా కుక్కల్లాగా చంపెయ్యడం కిరాతం, ఘోరం అంటూ వాపోతుంది ఆ పసిమేక. గొంతు అర్చుకుపోయేలాగా బలంకొద్దీ అరిచేస్తున్నాడు. అతని పెదవులు వణికిపోతున్నయ్ అతని కంఠం హీనస్వరంగా సన్నగిల్లిపోతోంది.

మళ్లా తెల్లవారింది. వసంతఋతువు ఉదయ పవనాలు వాగన్‌లోకి కూడా రేఖలుగా తిసులుతున్నయ్.

'వసంతకాలంలో నేను ఈ వేళకు నిద్రలేస్తూ వుండేవాణ్ణి' అన్నాడు మిత్రుడు. 'నాపడకగది కిటికీప్రక్క నే ఒక పెద్ద చెట్టుండేది. ఆ చెట్టునిండా పక్షులుండేవి. పక్షుల సంగీతాలువినటం నీకు యిష్టమేనా?'

'ఇష్టమే' అన్నాడు వార్ నెట్. కాని వినటానికి నాకు టైములేదు.

'నేను గడ్డంచేసుకుంటుంటే నా అరుపులెట్టి పోతున్నట్టు అతనికి తోచింది.

యుద్ధంతో అలసిపోయింది. పోరాటం అయిపోయింది. విజయాలభేరి చెంది శాంతిమంత్రాలోకాన్ని నాధించుకున్నాను. ఇక్కడ్నుంచి రాటంతో పనిలేదు.

ఇంతలోనే తత్తని మనస్సులో ఒక క్రోధభావం ఉత్పన్నమై అతని నాడీనాళాలలోకి వ్యాపించింది. తన జీవిత సర్వస్వాన్ని భంగం చేయటానికి ఏదో శక్తి ఎదురు నిల్చివుంది. శాంతియత్నాలోకంలో అడుగు పెట్టనీకుండా తన కెవరో అడ్డు నిల్చునట్టు అటకాయించుతున్నారు. వార్ నెట్ వంట్లోవున్న బలాన్నంతా కూడదీసుకుని నిలబడ్డాడు.

'ఇవ్వాళ్ల అయిదోరోజు, రేపు అక్కడికి చేరతాం'—మిత్రుడు గొణిగాడు.

'నన్ను మాట్లాడిస్తా రెందుకు—అంతా చెప్పేశాను' ఆ మాటలు బయటికి వచ్చేసరికి వార్ నెట్ పదవులు చిన్నాభిన్నమై పోయినట్టయినై.

'నన్ను మాట్లాడించటానికా—నా పక్కని నిల్చో బెట్టారు?'—

అతను ఏదో తిలవూపాడు.

'నేను బ్రతుకాలని చూస్తున్నాను. ప్రాణాలతో ఇక్కడినుంచి బయటికి పోవాలని చూస్తున్నాను.'

తడారిపోయిన అతని నాలుక ఈ మాటలను స్పష్టంగా పలకలేకపోతోంది.

'బ్రతుకుతాను...' రేపటికి అక్కడికి చేరిపోతారు. గత చరిత్రలేనివాళ్లు ఉండేలోకం తలుపులు రేపు తినకోసం తెరుచుకుంటాయి. వార్ నెట్‌కు గతం నాస్తి, పాతివార్ నెట్ చచ్చిపోతాడు.

'నువ్వు నన్ను పిసికేస్తున్నావ్'- అన్నాడు మిత్రుడు.

'అరె! సి. ఐ. డి.!...' ఆ మాట అతని గొంతులో నే మడతిబడిపోయింది.

'నాకు ఒళ్లు తెలియకుండా జ్వరం వచ్చినట్టుంది. రేపటిదాకా నిభాయించుకో అక్కడికి వెళ్లిపోతాం.'

'షకీ!—'

'ఇవ్వాళ్ల అయిదోరోజు-ఇవ్వాళ్ల నిభాయించుకోటం ఎంత కష్టమో నీకు తెలుసు—తిమాయించుకో—'

వార్ నెట్ అతని ముఖంమీదికి వంగాడు, భీభత్సంగా అతని ముఖంలోకి ఉరిమి చూచాడు, కంఠం పట్టుకున్నాడు.

'ఆ...'— ఊపిరాడక అతను గిలగిలా తన్నుకుంటున్నాడు. ఆ వెర్రిలో వార్ నెట్ చేతుల్లోకి యెక్కడి లేని బలమూ వచ్చింది. అతని గొంతు రెండు చేతులా బట్టుకుని రాతుసిలా పిసికేస్తున్నాడు. ప్రశాంతి లోకంలోకి అడుగు పెట్టటానికి అవరోధంగావున్న అడ్డంకిని చేతులతో బలవంతాన అవతలకి పడకోనే సేస్తున్నానన్న ఆవేశంలో వున్నాడు వార్ నెట్.

(కాపీరైట్)

(బహిష్టు) ఏ హెచ్చువలన ఆగిపోయినను. విరపాయమైన ఋతు స్రవ రక్తి (గవర్నమెంటు రిజిష్టరు) పేరించనవో ఒక్కరోజులో. తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7-0-0 సంతానిరోధమునకు వర్తమాత్రాత్మికము రూ. 4/- ఎల్లకాలము రూ 7-8-0. వి పి. అదనం 14.

(ఒరుబీజము) పిల్ల కాయవాపు. బూరకాలు, ఒరుబీజము, తలరోగము, బి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపబడును మొద్దబారుట, నొప్పి వాపు తీవ్రమే. పోవును రు 4. లోపికి మందు రూ. 3.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.)
BHAWANIPORE — CALCUTTA 25

స్టాకిస్టులు:- మెస్సర్సు మిలన్ అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు.

ప్రకటన

ఇందుమూలమున తెలియచేయుదము ఏమనగా, బుస్సరాపువులు అనే అతను ఇంటి నుండి బయలుదేరి సుమారు ఒక సంవత్సరము కావచ్చెను. వయస్సు 60. సామనలుపు ఏవరికైనను కనుపడి చోరు 50/- బహుమానము మరియు ఖర్చులు ఈక్రింది అడ్రసు వారికి అప్పగించి డబ్బు తీసుకోగలరు.

బెజగం కిమలయ్య
కిషాగంజ్

జెనిత్ బ్లేడ్లు

జెనిత్ బ్లేడ్లు ఇవి మా సెజర్ల క్రింద ఆంధ్రదేశమున ప్రతి జిల్లా హెడ్ క్వార్టరు చోటను సంతృప్తి పని చేయుటకు డిస్ట్రిక్టు ట్రావెలింగ్ సేల్స్‌మెన్ కావలెను. వ్యాపార రానుభవములను బట్టి మంచిజీతము. ఆసైన అలసన్సులు అయా జిల్లాల వాస్తవ్యులకు ప్రాధాన్య మివ్వబడును. రు. 500/-లు డిపాజిటు కట్టగల వారు మాత్రి మే స్వయముగ తిమ స్వంతి ఖర్చులమీద దేశపు సంతకము గలవారిని పంపు వెళి లలో 27-4-52 లోపుగాని అ లోపున గాని కలుసుకొనవలెను.

వి. జగన్నాథరావు,
మా సెట్కు,
చీఫ్ జెనిత్ సేల్స్ డిపో,
21/108, ప్రకాశం రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ.

కావలెను

మా "నాగలి" మార్కు ఎరువులు అమ్ముటకు ఏజంట్లు కావలెను. నగదు చెలించి వ్యాపారం ఎరువు కొనుపద్ధతి లేదా గ్యారంటీ చేయబడిన వ్యాపారానికి దామాయిషీను ఇవ్వబడును. అనుభవము కలవారికి ప్రాధాన్యము ఇవ్వబడును. వివరములు తెల్పుచు వ్రాయండి:

కాట్పాడి మెన్యూర్ అండ్ అల్లయిడ్ ఇండస్ట్రీస్
కాట్పాడి, ఉత్తర ఆర్కాటు జిల్లా.

అసలైన!

అద్భుతము

ప్రైపెలిక్స్

GRIPELIX

బిడ్డలకు అజీర్ణ వ్యాధుల నెల్ల అమోఘముగా హరింపచేయుచున్నది.

Mfrs: Synthetic Medical Products, Madras 10 Ongole
Stockists: Standard Drug & Chemicals Co. 131 Nimiappa Naick St Madras

ఆనీ డియోలు

డ్రైబ్యూటరీ/ఎ. సి./డి. సి./7 వాల్వుల, ఆర్. సి. ఎ. లైసెన్సుగల 8 బాండ్ల అఖిల ప్రపంచపు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొద్ది స్టాకు మిక్కిలి తగ్గింపు ధరలు. లిస్టు ధర రు. 595. అమ్మకపు ధర రు. 298 నికర రం. టెలిగ్రాం ఇవ్వండి. Manocha Ltd., 61, The Mall, Lucknow. టెలిగ్రాం: "Manocha Lucknow."

బోధకాలు

పోగా వాడి చూడబడిన ఆర్సెనో-టైపాయిడ్ నందు ఉపయోగించేవరకు బోధకాలు నయంకాదని అనగూడదు. మీ స్వంత వైద్యుణ్ణి చూడండి. లేదా వివరము అడిగి మాకు ఇంగ్లీషులో వ్రాయండి.
Calcutta Clinical Research Association Ltd, 10, RawdonSt, Calcutta. 16.

సీలు ఆస్తరు
1 పాటలు, 2 [illegible], 3 ఆదాయము, 4 ప్రజాపతి, 5 [illegible], 6 అనంత 7 భూపతి, 8 [illegible], 9 [illegible]రధము, 10 హలము, 11 [illegible]
Perplex & Co., Vijayawada.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము: 1923.
హెడ్డాఫీసు: మచిలీపట్టణము
సీజనుడిపాజిట్లు.

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు మూడుమాసములు, మొదలు నాలుగుమాసములవరకు తగిలిన సదుపాయరీతిచినవిధముగ యిప్పుడు తీసుకొనబడును.

(ఎ) రు 1,000 లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 8-0-0 చొ॥ వడ్డీయివ్వబడును.
(బి) రు 10,000 లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-4-0 చొ॥ వడ్డీయివ్వబడును.
(సి) రు 25,000 లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-8-0 చొ॥ వడ్డీయివ్వబడును.

యిటువంటి డిపాజిట్లన్నియు 31-8-52 తేది తరువాత నిలువ వుండరాదు.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి
ఎం. ఏ., సి. ఎ. ఐ. ఐ. బి.
జనరల్ మేనేజరు.

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో (రజిస్టర్డ్)
సర్వమహచర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి గ్యారంటీ చికిత్స
కేసులకు: ఉచితము
రెడ్డి అండ్ కో. గుంటూరు
(వయోజనులకు మాత్రమే)

సంపాదకునకు లేఖలు

గవర్నరు: పార్టీ రాజకీయాలు

ఆర్యా,

చట్టబద్ధమైన ప్రజా స్వామ్యమును నిర్మించాలనుకుంటున్న ఈ రోజులలో ఇందులో సంబంధంగల వారందరు పర్యవసాన అనుబంధ పరిస్థితులనే దృష్టిలో వుంచుకొనక భవిష్యత్తులో ఏర్పడే శాశ్వత పరిణామములను గమనించి న్యాయంగా క్రమంగా వ్యవహరించటం చాల అవసరం.

మనం ఇంగ్లీషు ప్రభుత్వమును అదర్శంగ పెట్టుకొని ఎలిపేసుకుంటున్నాం. రాజ్యాంగంక్రింద గవర్నరుకు ఇంగ్లండులో రాజుకువుండే స్థానాయి ఇవ్వబడింది. ఆ పదవి గౌరవాన్ని మర్యాదను నిలబెట్టే నిమిత్తం గవర్నరును మిర్యాదగా మాట్లాడకూడదని రాజ్యాంగము, నిబంధనలలో ఉద్దేశించబడింది. అంటే పార్టీ రాజకీయాలలోకి గవర్నరు పేరును లాగకూడదు. దానిఅర్థం గవర్నరువార్టీ రాజకీయాలలోకి దిగకూడదు (ప్రభుత్వ స్థిరత్వియు వారి అభిప్రాయం, అభిమానమును బట్టిగాక అసెంబ్లీ ఓటుమీద ఆధారపడి వుంటుందని గమనించాలి. కనుక గవర్నరుకు పార్టీ రాజకీయ వాయసులతో సమైక్యం అవుటకు వీలులేదు. అదగాక వారు చర్యలల్లోనూ, ఉపన్యాసాల్లోనూ ఏ పార్టీ సంబంధమున్నట్లు కనబరచకూడదు. అట్లా కాకుండా ఆయన పాక్షికభావం. పక్షపాతి వారి చర్యను మిర్యించి కూడదనే వాదమూనుకు న్యాయంవుండదు. ఓటర్ల అభిప్రాయాన్ని గమనించి సభలో పార్టీలబలమును బట్టి ముఖ్యమంత్రిని నిర్ణయించే టప్పుడు తప్ప రాజ్యపాలనకుగాను నిత్య వ్యవహారాల్లో కేవలం సాంఘిక వ్యక్తి మాత్రమే. వారిని రాజకీయాలకు అతీతులుగ వుంచటం ప్రజలు శాసనసభ్యుల నిర్మాణం. రాజకీయ వివాదాలకు అతీతముగ వుండవలసిన బాధ్యత వారిపైన వుంది.

ఇటీవల గవర్నరుగారు నగరంలో రాజ్యాంగ ఉపన్యాసాలను ఉపక్రమిస్తూ సి. రాజగోపాలాచారి గారిని కవున్సిల్‌కు నామినేటు చేయటం, నామినేటు చేయబడినవారిని ముఖ్యమంత్రిగ నియమించటంగూర్చి కొంత మంది బీచీలో జరిగిన బహిరంగసభలో చేసిన విమర్శను సూచానంగ్రహిస్తూ రాజ్యాంగ నిర్మాతలలో నొకరైన నాటి ఉపన్యాసకులు ఆమోదిస్తే చాలు నన్నారు. గవర్నరు పైన ఉదహరించిన విధంగా వుండాలంటే ఈ విషయంలో గవర్నరుగారు అనుకూల అభిప్రాయమును కొన్నాసుచేయుట మంచిదా కాదేమోనని శంకించవలసివస్తోంది.

అదీగాక 16 తేదీన చిత్తూరులో బహిరంగసభలో ఈ విధంగా చెప్పినట్లు ప్రచురించబడింది.

"శ్రీ సి. రాజగోపాలాచారిగారి నాయకత్వముక్రింద మదరాసు రాష్ట్రములో మనకు సుస్థిరమైన ప్రభుత్వము వుంటుందని అనుకుంటున్నానని, రాష్ట్రంలోని ప్రజలు యావన్మంది మంత్రివర్గమునకు పూర్తి సహకారం ఇస్తారని విశ్వసిస్తూ వున్నాను." అని అన్నారు.

గవర్నరుగారి ప్రకటనలోని అంతరార్థము తెలుసుకొనుటకు ముందు సభలో మెజారిటి లేనటువంటిన్ని పుల్లో పార్టీ యునైటెడ్ డెమోక్రటిక్ పార్టి కన్న సంఖ్యాబలం తక్కువ అయినటువంటిన్నీ పార్టికి నాయకుడైన వారిని ముఖ్యమంత్రిగ నియమించిన సంగతిని గుర్తువుంచుకోవాలి. రాజ్యాంగరీత్యా ఆలోచిస్తే ఆ విధంగా గవర్నరు అభిప్రాయ ప్రకటన చేయాటానికి వీలు లేదు. గవర్నరుగారు అంతితిలో ఆగక ప్రజలు రాజగోపాలాచారిగారి మంత్రి వర్గమునకు ప్రజలు సంపూర్ణంగా సహకారం ఇస్తారని విశ్వశించారు. ఈవిషయమై వివాదం జరుగుతున్న సంగతి తెలిసికూడా గవర్నరుగారు శ్రీ సి. రాజగోపాలాచారిగారి నాయకత్వము క్రింద చేరిన ఒక వర్గానికి చెందిన రాజకీయ పేత్తలతో ఏకత్వం ఆపాదించుకున్నట్లు భావించవలసివస్తుంది.

అసెంబ్లీ ప్రథమ సమావేశం జరుగకముందు, ప్రభుత్వం యొక్క స్థిరత్వం రుజువు కొరకుముందు ఆట్టి ప్రభుత్వమును సమర్థించే బాధ్యతను, గవర్నరుగారు నెత్తిపై పెట్టుకోకూడదని నా అభిప్రాయం. ఇట్లు,

మదరాసు. 17-4-52 } తెన్నేటి విశ్వనాథం

పురాణం కృష్ణమూర్తి శాస్త్రిగారి మరణం

బందరు, ఏప్రిల్ 16: స్థానిక ప్రముఖులు, ప్రసిద్ధ న్యాయవాది పురాణం కృష్ణమూర్తిశాస్త్రిగారు 80-వ యేట నిన్న ఉదయం పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాను. శాస్త్రిగారు వేదమతాభిమాని సాంగ వేదపాఠశాల స్థాపించి నిర్వహించారు. పండితులను, యతీశ్వరులనూ సత్కరించి, సేవించారు హిందూకాలేజి, హైస్కూలు మేనేజంగు కమిటీ ఆధ్యక్ష, కార్యదర్శి పదవులలో ఈసంస్థల అభివృద్ధికి ఎంతో దోహదము చేశారు. జిల్లాలోని చాలా బాంకులు, ఇన్‌సూరెన్సు కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో వీరికి హెచ్చు సంబంధంవుంది. ఆంధ్రా టైప్‌రైటర్ కంపెనీ అభివృద్ధికి ఎక్కువ కృషి చేసిన వారిలో వీరొకరు.

ఒక కుమారుడు, కుమార్తె గలరు. వీరియెడల గౌరవ ప్రకటనముగా, నురణానికి సంతాపసూచకముగా హిందూ కాలేజి, హైస్కూలు, బ్రాంచీలు నిన్న మూసివేశారు. (స్వ. వి.)

అమెరికా ఉక్కు పరిశ్రమపై ప్రభుత్వాధ్వర్యం

ట్రూమన్‌పై విచారణ జరపాలని సెనేటర్ టాఫ్ సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 17: అమెరికాలోని ఉక్కు పరిశ్రమలు గారాలన్నిటిని ప్రభుత్వ వశంచేస్తూ ఈ తెల్లవారి నిర్ణయించుకు అధ్యక్షుడు ట్రూమన్ పై విచారణజరిపే విషయాన్ని కాంగ్రెసు పరిశీలించాలని సెనేటర్ రాబర్ట్ ఎ. టాఫ్ ఈ రోజు సూచించారు. అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరుపున పోటీచేయడానికి ప్రయత్నిస్తున్న అభ్యర్థులలో ఆయన ఒకరు.

ప్రత్యేక విలేఖరులతో గోష్ఠిలో సెనేటర్ టాఫ్ ఇంకా ఇలా చెప్పారు: "ఉక్కుపరిశ్రమ స్వాధీనపరచుకొనడం అధ్యక్షుని పై విచారణ జరపడానికి తగిన కారణం, ఏదైనా ట్రూమన్ పై విచారణ జరపాలంటూ కాంగ్రెసులో ప్రతిపాదించడానికి ఇది చాలు" ఉక్కు పరిశ్రమ స్వాధీనపరచుకునే హక్కు ట్రూమన్‌కు ఉన్నదని లేనిది సెనేట్ ఉపసంఘం ఒకటి పరిశీలించాలంటూ సెనేటర్ టాఫ్, మరి ముగ్గురు సెనేటర్లు ఒక తీర్మానం ప్రతిపాదించనున్నారు.

యజమానులకు, కార్మికులకు వేతనాల విషయమై ఏర్పడిన తిగాదా కారణంగా సమ్మె ప్రారంభించడానికి కార్మికులు నిశ్చయించారు. వారి సమ్మె నిరోధించడానికి ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ వశంచేస్తూ అధ్యక్షుడు ట్రూమన్ ఏప్రిల్ 8 న ఉత్తర్వు జారీచేశారు.

అమెరికా అధ్యక్షత హారిమన్ అభ్యర్థిత్వం

ట్రూమన్ ఆమోదం

వాషింగ్టన్, ఏప్రిల్ 17: ప్రస్తుతం అమెరికా పరస్పర భద్రత సహాయ కార్యక్రమానికి అధిపతిగా ఉన్న ఎవరిల్ హారిమన్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా అమెరికా అధ్యక్షుపదవికి పోటీ చేయాలన్న ప్రతిపాదనకు ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఆమోదాన్ని వెల్లడించారు.

డెమొక్రటిక్ పార్టి ఈయన్ను తమ అభ్యర్థిగా నిర్ణయించ వచ్చునని తెలుస్తున్నది.

చెకోస్లోవాకియాతో ఇండియా వాణిజ్యం

ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ ఏప్రిల్ 17: ఇండియా చెకోస్లోవాకియాల మధ్య వాణిజ్యం పెంపొందించే ప్రయత్నంలో న్యూఢిల్లీలో ఈ ఉభయ దేశాల మధ్య రాయబారాలు ప్రారంభమైనవి. చెకోస్లోవాకియా ప్రభుత్వ అభ్యర్థనపై ఈ రాయబారాలు ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. చెకోస్లోవాకియా ప్రభుత్వ ప్రతినిధులు, భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ ప్రతినిధులు ఈ వారంలో మొదటి సమావేశం జరిపారు.

ఇండియా 1950-51లో చెకోస్లోవాకియా నుండి 2,77,00,000 రూపాయల విలువ కలిగిన సరకులు దిగుమతి చేసినది. ఆ ఏడాది చెకోస్లోవాకియాకు ఎగుమతి చేయబడిన సరకుల విలువ 56 లక్షల రూపాయలు మాత్రమే.

ఆస్ట్రియా, ఈజిప్టు, ఫిన్లాండు, హంగరీ, నార్వే, స్వీడెన్, జిట్జర్లాండు దేశాలతో వాణిజ్య ఒడంబడికలు జరుపుకోవడానికి కూడా రాయబారాలు నడుస్తున్నట్లు తెలుస్తున్నది.

రంగూనులో బొక్కెన నీళ్లకు రూపాయి

రంగూన్, ఏప్రిల్ 17: రంగూను నగరానికి 40 మైళ్ల దూరంనుంచి మంచి నీళ్ళు కుళాయిలద్వారా సప్లయి అవుతోంది. కాని యీ మంచినీరు సప్లయి తాలూకు తూములను విప్లవకారులు 6 బాంబులను ప్రయోగించి ధ్వంసం చేశారు. ఈ తూములను తిరిగి మరమ్మతు చేయడానికి 5 రోజులు పట్టునని రంగూను కార్పొరేషను తెలియజేసింది. ఈ లోపుగా సమీపమందు 4 మైళ్ల దూరంలోఉన్న పరస్పులలో నుండి రంగూనుప్రజలు మంచినీళ్లు తెచ్చుకొనుచున్నారు. మోటారు కార్లమీదను చేతితో లాగబడునంటి బండ్లమీదను కొందరు మంచినీళ్లు తెచ్చి జనానికి అమ్ముతున్నారు. బొక్కెన నీళ్ళకు రూపాయి యిచ్చి మంచినీళ్లు కొనుక్కొనుచున్నారు. పేదవాళ్లు 4 మైళ్లు నడిచివెళ్ళి నీళ్లు తెచ్చుకొంటున్నారు. కాఫీ హోటళ్ళకువచ్చే జనులు మంచి నీళ్లు కావాలంటే సోడాబుడ్లు కొనుక్కొని త్రాగవలసినదని చెపుతున్నారు. ఈ మంచినీటి తూములు ఉన్నచువంటి 40 మైళ్ల పొడుగున పైనికులను కాపలా ఉంచవలెనని నిర్ణయించారు. కాని అందుకు కావలసినపైనికులను ఇంకా నియమించలేదు.

దక్షిణ భారత చిత్రకారుల సంఘానికి విరాళం

మదరాసు, ఏప్రిల్ 17: దక్షిణ ఇండియా చిత్రకారుల సంఘానికి మదరాసు గవర్నరుగారు రూ 100 విరాళమిచ్చియున్నారు.

జవుల్లాఖాన్ ధోరణికి అసమ్మతి

పాక్ పార్లమెంటునుంచి హిందూసభ్యుల నిర్గమనం

కరాచీ, ఏప్రిల్ 17: హిందూ గ్రందాల్లోంచి, అడ్డుపనిగా వాక్యాలను ఉపశమించి, వాటికి విపరీత వ్యాఖ్యానాలను చేయడం పర్ జఫ్రుల్లా పాక్ రాజ్యాంగపరిషత్తులో ప్రారంభించేపరికి, ఆ సభలో సభ్యులు తావనికి, అవినీతికి ఎక్కువగా అవకాశాలున్న విషయం యుద్ధార్థమే ప్రభుత్వోద్యోగులు లంచగొండులయ్యారంటే, బాధ్యతలు గుర్తించని ప్రజలు యొక్కువగా స్వార్థాభిలాషులైవున్నారను కోకతప్పదు. పెలంపాటల్లో (అబ్కారీ రిహర్సల్) తలకు మించిన రీతిగా పెంచుకున్నా ప్రభుత్వంగాని, కలాలీలు గాని అనుభవించేది ఏమీలేదు. మధ్యవర్తులు (కంట్రాక్టర్లు) బాగుపడుతున్నారు. ఈ అవినీతిని అరికట్టాలంటే ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి మధ్యవర్తిత్వానికి, లంచగొండి విధానానికి స్వస్తి చెప్పాల్సి వుంటుంది" అంటూ గతిరోజు స్థానిక ట్రావెలర్సు బంగళాలో తాలూకా గౌడజనసంఘం వారు యిచ్చిన సన్మానపత్రానికి సమాధానం యిస్తూ హైదరాబాదు ప్రభుత్వ అబ్కారీ శాఖామంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు వివరించారు.

వారు యీసందర్భంలో యింకా యిలా అన్నారు: "గీసేవానిదే చెట్టు" అనే సూత్రప్రాయంగా అబ్కారీ విధానంలో సూతన విధానం ప్రవేశపెట్ట నిశ్చయించారు. అందుకు ముందే మీ అందరిలో కలిసి మీ అభిప్రాయాల్ని తెలిసికుందామని నల్లగొండ జిల్లాలో యీపర్యటన సాగిస్తున్నా. మీమీఅభిప్రాయాల్ని స్పష్టంగా తెల్పుతూ సానుకూల పరిస్థితుల్ని సృష్టించుకొని సమైక్యతతో సాగిపోవాల్సి ఉంటుంది.

"అబ్కారీ శాఖకు చెందిన అధికారిగానేండి, అనధికారిగానేండి చట్టబద్ధంగా వర్తించకుండా అవినీతిని, అక్రమాన్ని ప్రోత్సహిస్తూ, లంచగొండితనాన్ని అవలంబిస్తే నిర్దాక్షిణ్యంగా శిక్షింపబడుటలో ఏ అభ్యంతరం ఉండదు."

కలాలీలు, ముస్తాజర్లు యిచ్చిన దరఖాస్తులు తీసుకొని శాసనబద్ధంగావుండే ప్రతి సమస్య వెంటనే పరిష్కరించబడునని తెల్పారు.

స్థానిక పురప్రముఖులతో వివిధ విషయాలగూర్చి మాట్లాడారు. తాలూకాకాంగ్రెసు ప్రముఖులు శ్రీ భాస్కరరావు, అమృతిరెడ్డి, కోదాటి నారాయణరావు ప్రభృతులు కలసుకొని తాలూకా పరిస్థితులనుగూర్చి వివరించారు. కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో నల్లగొండజిల్లా అర్గనైజేషన్ వివరాలగూర్చి తాలూకా కాంగ్రెసు విధానాన్ని గూర్చి మాట్లాడారు.

జి. వెంకట్రావు, సదానందం మొదలగు అబ్కారీ ముస్తాజర్లు సహకార్యంగా యిచ్చిన మెమొరాండంగూర్చి విచారిస్తామని తెల్పారు. ధరలమార్పుల్వల్ల యేర్పడిన పరిస్థితులకు, ముస్తాజర్లు రాఖీలు చేయాల్సిన బకాయిలకు కాలవ్యవధి కోరిన దానిపై ఆలోచించి నిర్ణయిస్తామని తెల్పారు. వర్షమాన్ కోటలో ప్రజలు యిచ్చిన స్వాగతప్రత్యుత్తరానికి సమాధానమిస్తూ, అబ్కారీ విధానాల్లో సాధ్యమైనంతవరకు ప్రజానీకానికి సహాయంచేయుటే నాలక్ష్యం అంటూ తెల్పారు. నూర్యాపేటతాలూకా కాంగ్రెసువారిచే యేర్పరచబడిన విందులో పాల్గొన్నారు. ఇక్కడినుండి హుజూర్‌నగర్ తాలూకా పర్యటనకై వెళ్ళారు.

వరంగల్లు జిల్లాలో సంఘ సేవామంత్రి పర్యటన

వరంగల్లు, ఏప్రిలు 18: తమ రెండవ నాటి పర్యటనలో హైదరాబాదు సంఘ సేవామంత్రి శంకరరావుగారు ములుగు తాలూకాలోని సాల్వాయి, తాడ్వాయి పునరావాస కేంద్రాలను దర్శించారు.

చెట్టిశాకిరీ, నీటి యెద్దడి, భూములు మొదలైనవాటి విషయమై వచ్చిన ఫిర్యాదులను సావధానంగా విన్నారు. వాళ్లి అవసరాలు అలవి అయినంత వరకు తీర్చడానికి తప్పక ప్రయత్నిస్తామన్నారు. తర్వాతి మంత్రిగారు రామప్ప దేవాలయానికి వెళ్లారు. వరంగల్లు వెళ్ళి సందర్భంలో ఆయనకు ములుగు ప్రజలు ఒక విజ్ఞప్తి సమర్పించుకొన్నారు.

ఇరాక్ ప్రధాని

బాగ్దాద్, ఏప్రిల్ 17: ఇరాక్ ప్రధాని నూరీ సయ్యద్ పాషా ఏప్రిల్ 20 వ తేదీన లండన్ వెళ్ళి కొన్నాళ్ళ తర్వాతి అక్కణ్ణుంచి మాడ్రిడ్‌కు ప్రయాణమై వెళ్తాడు. స్పానిష్ ప్రభుత్వం ఈయనను ఇటీవల స్పెయినుకు రావలసిందిగా ఆహ్వానించింది.

ఆయిల్ ఇంజన్లపైకం చెల్లింపు

మదరాసు, ఏప్రిల్ 17: కిరాయి కోనుగోలు పద్ధతిపై సప్లయి చేసిన ఆయిల్ ఎంజిన్లు, విద్యుత్తు మోటారు పంపు సెట్లకుగాను 1361 ఫసలీలో రైతులు చెల్లించవలసిన కిరాయి మొత్తాల వసూళ్ళను ప్రభుత్వం ఒక సంవత్సరంవరకూ వాయిదా వేసింది వాయిదా వేసిన కాలానికి అదనపువడ్డీ చెల్లించనవసరం లేదు. మిగిలిన మొత్తాల చెల్లింపు అదనపువడ్డీ లేకుండా ఒక సంవత్సరంవరకూ వాయిదా వేయబడుతుంది. ఈ సదుపాయం వానాలు కురవని ప్రాంతాల రైతులకు మాత్రమే వర్తిస్తుంది.

కంట్రాక్టు విధానానికి స్వస్తి

నూర్యాపేటలో అబ్కారీ శాఖామాత్యుల వివరణ

నూర్యాపేట, ఏప్రిల్ 13: "నేను మంత్రిపదవికి రాకముందే అబ్కారీ శాఖలో జరిగిన అవకతవకలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అందుకు శాసనరూపంలో కొన్ని మార్పులు కలిగించాం. అబ్కారీ శాఖలో లంచగొండితనానికి, అవినీతికి ఎక్కువగా అవకాశాలున్న విషయం యుద్ధార్థమే ప్రభుత్వోద్యోగులు లంచగొండులయ్యారంటే, బాధ్యతలు గుర్తించని ప్రజలు యొక్కువగా స్వార్థాభిలాషులైవున్నారను కోకతప్పదు. పెలంపాటల్లో (అబ్కారీ రిహర్సల్) తలకు మించిన రీతిగా పెంచుకున్నా ప్రభుత్వంగాని, కలాలీలు గాని అనుభవించేది ఏమీలేదు. మధ్యవర్తులు (కంట్రాక్టర్లు) బాగుపడుతున్నారు. ఈ అవినీతిని అరికట్టాలంటే ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి మధ్యవర్తిత్వానికి, లంచగొండి విధానానికి స్వస్తి చెప్పాల్సి వుంటుంది" అంటూ గతిరోజు స్థానిక ట్రావెలర్సు బంగళాలో తాలూకా గౌడజనసంఘం వారు యిచ్చిన సన్మానపత్రానికి సమాధానం యిస్తూ హైదరాబాదు ప్రభుత్వ అబ్కారీ శాఖామంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు వివరించారు.

వారు యీసందర్భంలో యింకా యిలా అన్నారు: "గీసేవానిదే చెట్టు" అనే సూత్రప్రాయంగా అబ్కారీ విధానంలో సూతన విధానం ప్రవేశపెట్ట నిశ్చయించారు. అందుకు ముందే మీ అందరిలో కలిసి మీ అభిప్రాయాల్ని తెలిసికుందామని నల్లగొండ జిల్లాలో యీపర్యటన సాగిస్తున్నా. మీమీఅభిప్రాయాల్ని స్పష్టంగా తెల్పుతూ సానుకూల పరిస్థితుల్ని సృష్టించుకొని సమైక్యతతో సాగిపోవాల్సి ఉంటుంది.

"అబ్కారీ శాఖకు చెందిన అధికారిగానేండి, అనధికారిగానేండి చట్టబద్ధంగా వర్తించకుండా అవినీతిని, అక్రమాన్ని ప్రోత్సహిస్తూ, లంచగొండితనాన్ని అవలంబిస్తే నిర్దాక్షిణ్యంగా శిక్షింపబడుటలో ఏ అభ్యంతరం ఉండదు."

కలాలీలు, ముస్తాజర్లు యిచ్చిన దరఖాస్తులు తీసుకొని శాసనబద్ధంగావుండే ప్రతి సమస్య వెంటనే పరిష్కరించబడునని తెల్పారు.

స్థానిక పురప్రముఖులతో వివిధ విషయాలగూర్చి మాట్లాడారు. తాలూకాకాంగ్రెసు ప్రముఖులు శ్రీ భాస్కరరావు, అమృతిరెడ్డి, కోదాటి నారాయణరావు ప్రభృతులు కలసుకొని తాలూకా పరిస్థితులనుగూర్చి వివరించారు. కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో నల్లగొండజిల్లా అర్గనైజేషన్ వివరాలగూర్చి తాలూకా కాంగ్రెసు విధానాన్ని గూర్చి మాట్లాడారు.

జి. వెంకట్రావు, సదానందం మొదలగు అబ్కారీ ముస్తాజర్లు సహకార్యంగా యిచ్చిన మెమొరాండంగూర్చి విచారిస్తామని తెల్పారు. ధరలమార్పుల్వల్ల యేర్పడిన పరిస్థితులకు, ముస్తాజర్లు రాఖీలు చేయాల్సిన బకాయిలకు కాలవ్యవధి కోరిన దానిపై ఆలోచించి నిర్ణయిస్తామని తెల్పారు. వర్షమాన్ కోటలో ప్రజలు యిచ్చిన స్వాగతప్రత్యుత్తరానికి సమాధానమిస్తూ, అబ్కారీ విధానాల్లో సాధ్యమైనంతవరకు ప్రజానీకానికి సహాయంచేయుటే నాలక్ష్యం అంటూ తెల్పారు. నూర్యాపేటతాలూకా కాంగ్రెసువారిచే యేర్పరచబడిన విందులో పాల్గొన్నారు. ఇక్కడినుండి హుజూర్‌నగర్ తాలూకా పర్యటనకై వెళ్ళారు.

హైదరాబాదులో ప్రణాళికలు

నిజాంసాగర్ పవర్ స్టేషన్

మంజీరా నదిపై కట్టబడిన నిజాంసాగర్ రిజర్వాయరునుంచి చాలా ప్రాంతమునకు నీరు సరఫరా అగుచున్నది. కొంత కాలంక్రిందట ఈ రిజర్వాయరుయొక్క కాలువ ముఖభాగమువద్ద ఏర్పడు జలపాతము నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయుటకై ఒక స్కీము మొదలు పెట్టబడింది. రిజర్వాయరు ముఖభాగమును, దాని క్రిందగల మూడు జలపాతములను ఏకీకరించి, దాదాపు 65 అడుగుల గరిష్ఠ జలపాతము ఏర్పడునట్లుచేస్తే, నీటిపారుదల కాలువలోకివచ్చే ప్రవాహములో 15 వేల కిలోవాట్ల జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకై ఉపయోగమునకు వేయడమవుతున్నది. ప్రస్తుతము నిర్మాణంలోవున్న పవర్ హౌస్‌లో, 5 వేల కిలోవాట్ల శక్తిగల జనరేటరుతో కనెక్షను చేయబడినట్టి మూడు నీటిగొట్టములు అమర్చబడుతున్నవి. నిజాం సాగర్ వద్ద ఉత్పత్తి చేయబడిన విద్యుచ్ఛక్తిలో కొద్ది భాగమును మాత్రమే పవర్ స్టేషన్ పరిసరములకును, సమీప గ్రామములకును సరఫరా చేయడమవుతున్నది. మిగతా పెద్దమొత్తం విద్యుచ్ఛక్తిని 66999 వోల్టులుగా పెంపొందించి తిమ్మణాపురమునుల హైదరాబాదు నగరమునకు పంపడమవుతుంది.

ఈ పవర్ స్టేషనుకు కావలసిన యంత్రములన్నిటికి ఆర్డర్లు ఇవ్వబడినవి. అవి ఇప్పుడు సప్లయిఅవుతున్నవి. 68 మైళ్ల పొడవున్న ట్రాన్స్‌మిషన్ లైనులు వేయడానికి అవసరమైన పరికరములన్నీ హైదరాబాదునకు చేరినవి. స్తంభాలు నిర్మాణం పూర్తి అయింది. తంతులు వేయడం ఇప్పుడు జరుగుతున్నది.

దేవనూరు ప్రణాళిక

నిజాంసాగర్ రిజర్వాయర్ పైభాగమున మంజీరానది విశాలమైన వలయముగా ఏర్పడి ప్రవహించుతున్నది. దేవనూరు గ్రామంద గ్గర ఒక ఆనకట్ట కట్టి, ఆ వలయమును ఒక పవర్ కెనాల్ ద్వారా నేరుగా నిజాంసాగర్ రిజర్వాయర్ లోకి ప్రవహించునట్లుగా జేయుటవల్ల దాదాపు 875 అడుగుల అగ్రభాగము ఏర్పడునట్లు చేయవచ్చును. దానిలోనుండి సుమారు 200 అడుగులవు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి వినియోగించవచ్చును. ఈ ప్రవాహం దాదాపు 1200 క్యూబెక్కులు శాశ్వతంగా ఉంటుంది. కాలువ పొడుగునా రెండుస్టేషనులందు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడమవుతుంది.

దేవనూరు స్కీము విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆర్థికంగా లాభకరమైనదే గాక ఇతర పదవకాశాలతో కూడుకొని ఉన్నది. దీనివల్ల హైద్రాబాదు నగరానికి నీటిసరఫరా అధికం కావడమేకాక, నీటిపారుదల క్రింద సాగుబడిఅయ్యే భూవిస్తీర్ణము గూడా హెచ్చింపు చేయ వీలౌతుంది. ఈ స్కీమును ఇంకా వృద్ధిపరచినట్లయితే నిజాంసాగర్ విద్యుచ్ఛక్తి ప్రణాళికను ఉత్పత్తి చేయ వీలౌతుంది.

దేవనూరు స్కీముక్రింద గల రెండు స్టేషనులలో మొత్తం దాదాపు 40,000 కిలోవాట్ల ధారణాశక్తి ఉండగలదు. ఇందులోనుండి 20,000 కిలోవాట్ల దృఢ విద్యుచ్ఛక్తి లభింపగలదు. ఎడతెరిపి లేకుండా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగల కొద్ది ప్రణాళికలలో దేవనూరు ప్రణాళిక ఒకటి.

తుంగభద్ర ప్రణాళిక

తుంగభద్ర నీటిపారుదల స్కీముతో పాటు కాలువ పొడుగునా ఆ సేచపోట్ల మొత్తం 1,00,000 కిలోవాట్ల జలవిద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సాధ్యమవుతుంది. మొదటమొదట విద్యుచ్ఛక్తి ఆనకట్ట ప్రక్కన గల ముఖ్యమైన ప్రాంతాలకు సరఫరా చేయబడుతుంది. అక్కడ నుంచి రాయచూరు, యదగీర్, గుల్బర్గా, నారాయణపేట, హైదరాబాదు నగరాలకు పంపబడుతుంది. ఆ తరువాత అవసరమును బట్టి జనరేటింగుశక్తి ఎక్కువ చేయబడుతుంది. సంస్థానముయొక్క సైర్భతిదేశపు మెయిన్‌గ్రిడ్ లూప్‌ను, ఈశాన్యదిశన గల గ్రిడ్‌తో కలియునట్లుగా దీని నిర్మాణం పూర్తిచేయబడుతుంది.

అయిదు యూనిట్లు ఉంటే ఒక సేపను నిర్మాణమునకు పథకములు సిద్ధము చేయబడినవి. ఒక్కొక్క యూనిట్‌లో 8,100 కిలోవాట్ల ధారణాశక్తి ఉండగలదు. ఆనకట్టకు పెట్టబడే హెడ్ గేట్లకు ఆర్డర్లు ఇవ్వబడినవి.

నీటిపారుదల కాలువకు దిగువన 10 మైళ్ళ దూరంలో శివాపూరు వద్ద ఒక ఆనకట్ట కట్టబడుతున్నది. ఈ డాము వద్ద 60 అడుగుల జలపాతమున్నది. ఇక్కడ మూడు యూనిట్లను పెట్టడానికి యోచన చేయబడుత

'నాట్యశిక్షణ - కూచిపూడి సంప్రదాయం - చిత్రకారులు: — శ్రీ కొండపల్లి శేషగిరిరావు.

'పల్లెటూరి యిల్లాలు' - చిత్రకారులు:— శ్రీ వడ్లమాని మధుసూదనరావు.

'కుక్కకోపం' - చిత్రకారులు:— శ్రీ కొండపల్లి శేషగిరిరావు.



హైదరాబాదు చేతి పరిశ్రమల ప్రదర్శనం. బిద్రీపాత్రలు - ఈ పాత్రలను మిశ్రమంలో పాదరసంతో తయారు చేసి పైన పండిస్తారు.



'పాటదూటికి' - చిత్రకారుడు:—శ్రీ వడ్లమాని మధుసూదనరావు ప్రథమ బహుమతి పొందిన చిత్రం.

అఖిలభారత చిత్రకళా ప్రదర్శనం

హైదరాబాదు

డా॥ మారేమండ రామారావు

ఇటీవల హైదరాబాదు నగరంలో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం జరిగింది. దానితోపాటు అర్ధ చిత్రకళా ప్రదర్శనములు నూల్సు జరిగినవి. ఐదు వారములకాలం అనేక మంది ముఖ్యంగా చిత్రకళా ప్రదర్శనమును చూచి ముగ్ధులైనారు. దీనిలో సుమారు 700 చిత్రముల వరకూ ప్రదర్శింప బడినవి. వీనిలో సుమారు 500 చిత్రములు చాలా ప్రశస్తమైనవి. ఈ ప్రదర్శనమును హైదరాబాదు ఆర్టు సొసైటీ వారు ఏర్పాటు చేశారు. ఇచ్చటి ముఖ్యమంత్రి శ్రీ బెజ్జోడీ గారు దానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రదర్శనానికి మద్రాసునుంచి శ్రీ యుతులు జి. డి. పాల్ రాజ్, కె. సి. యస్. పాణిక్కర్, యస్. ధనపాల్ ప్రభృతులు, బొంబాయి నుంచి శ్రీ యుతులు ఆల్ మేల్ కర్, వి. వి. నాయక్ మొదలైనవారు, ఢిల్లీ నుంచి శ్రీ యుతులు విశ్వనాథ్ ముఖర్జీ, కాషిక్ మున్నగువారు, హైదరాబాదు నుంచి శ్రీ యుతులు వడమాని మధుసూదనరావు, కొండపల్లి శేషగిరిరావు, బదలీ నారాయణ్, దొరస్వామి, విద్యాభూషణ్, సయ్యద్ చీనీ మహమ్మద్, అక్బరలీ హుసేన్, మసూద్ అహమ్మద్ మొదలైనవారు చిత్రములను పంపించారు.

ఈ ప్రదర్శనంలోని ఆంధ్ర చిత్రకారుల చిత్రములు అనేకమంది విమర్శకుల చేత ప్రశంసింప బడినవి. శ్రీ మధుసూదన రావుగారి "పాటదూటికి" అనే చిత్రం ప్రథమ బహుమానం పొందింది. దీనిలో భారతీయ పాశ్చాత్య పద్ధతుల సమ్మేళనం పొంకంగా కుదిరినది. వీరి "పల్లెటూరి ఇల్లాలు" "నాట్య శిక్షణ కూచిపూడి సాంప్రదాయము" అనే చిత్రాలు చాలా ప్రశంసింప బడినవి. శ్రీ కొండపల్లి శేషగిరి రావుగారి "కుక్క కోపము" అనే చిత్రములో భావ ప్రకటన చక్కగా ఉన్నది. శ్రీ జె. అంజయ్యగారి "చెట్ల మెందళ్లు" శ్రీ సత్యనారాయణ గారి "హైదరాబాదులో" అనే చిత్రములూ శ్రీ కొరస్వామిగారి "ఏకాంత వాసిని" "గోదావరి" శ్రీ చీనీ మహమ్మద్ గారి "తెలంగాణోదయము" ప్రేక్షకులకీ, విమర్శకులకీ కూడా విస్మయం కలిగించాయి.

శిల్పములో శ్రీ తిరుమలరావుగారి "శివపార్వతి", శ్రీ భాగీరావుగారి "నగ్న సౌందర్యము" ఎంతో మనోహరంగా ఉన్నవి.

ఛాయా చిత్రములలో శ్రీ పి. వీరయ్యగారి "గజగమనము", శ్రీ గంగూలి గారి "ఊహాతీతము" శ్రీ బద్దూరుగారి "చౌకీదారు" చాలా బాగున్నది.

ఈ ప్రదర్శనం భారతీయ చిత్రకారులకూ, ముఖ్యంగా హైదరాబాదులోని చిత్రకళార్థులకూ చాలా ప్రోత్సాహకరంగా ఉండినది. ఒక యేటికంటే మరి ఒక యేట ఆంధ్ర చిత్రకారులు చాలామంది యీప్రదర్శనములలో పాల్గొనడమూ, మంచి మంచి చిత్రములనూ, శిల్పములనూ తియారుచేసి ప్రదర్శించడమూ చాలా ముదావహము.



'గజగమనం' - ఛాయాగ్రాహకులు: శ్రీ పి. వీరయ్య.



రాష్ట్రపతి భవనంలో, భారత రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్, పార్లమెంటు స్పీకర్ శ్రీ జి. వి. మావ్‌లంకర్ చేత శపథ ప్రమాణం చేయించుతున్న దృశ్యం.



దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలుజరుపుతున్న జాతి విద్వేష విధానాన్ని ప్రతిఘటించటానికి దక్షిణాఫ్రికా భారతీయులూ, ఆఫ్రికా జాతీయులూ కలసి ఏప్రియల్ 6 వ తేదీన సత్యాగ్రహోద్యమం ప్రారంభించారు. ఉద్యమానికి బాండిగా చేశం వలుమూలలా బహిరంగ సభలు జరిగాయి. ఇది కేప్‌టౌన్‌లో జరిగిన బహిరంగసభ.

శ్రీ హెచ్.వారి "సంజన్" చిత్రంలో ప్రతాప్ (కాంతారావు), లక్ష్మి (గిరిజ)



కీ. శే. రాజవైద్య జెజవాడ వెంకటస్వామి నాయుడుగారు, రాజమహేంద్రవరం.



కొత్త పంజాబు మంత్రివర్గంలోని మంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాన్

సినిమా

కాసినో	మల్లీశ్వరి (తెలుగు)
చిత్ర	
కపాలి	'అందమూ ఖైదీ'
లక్ష్మి	(తమిళం)
శ్రీకృష్ణ	
కాళ	
రెయిటీ	'సుమారి'
లక్ష్మి (అమెంజికరై)	(తమిళం)
పన్	'రాజంబాల్' ,,
సరస్వతి	'సంసారం' ,,
సినిమా సెంట్రల్	పురచ్చివీరన్ ,,
బ్రాడ్వే	'అపూర్వ సహోదరులు'
మహారాణి	'ఆదా' (హిందీ)
సాగర్	దస్తన్ ,,
అశోక్	} శ్రీమతీజీ ,,
రాజకుమారి	
వెల్లింగన్	} సజా ,,
ప్రభాత్	
పెలెస్టు	ఆవారా ,,
స్టార్	దమ్మా ,,

Minerva: China Corsair
New Globe: Golden Birds
Roxy: Call me Mister
Midland: Night into Morning
New Elphinstone: The Rive



మొన్న బుధవారం మధ్యాహ్నం (16 తేదీ) రాజమండ్రి అలకట్ పేటలో సంభవించిన అగ్ని ప్రమాదపు విషాద దృశ్యం. పరశురామప్రీతియై పోయిన సుమారు 600 యిండ్ల మొండిగోడలు.



తమ వాయకుల సందేశాలను వింటున్న దక్షిణాఫ్రికా సత్యాగ్రహవీరులు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty Street, Madras.

మే నెల 7 వ తేదీన వస్తున్నది!
* ఉత్తమ రాజకీయ వ్యాసములతో * అందమైన కవితలతో
* ఆకర్షణీయమైన హాస్యరచనలతో * ప్రత్యేక సినిమా వార్తికతో వస్తున్నది.
'స్వతంత్ర వాణి' తెలుగు వారపత్రిక.
ఎడిటర్: కాశీభట్ల వెంకటేశ్వర్లు
విడిప్రతి వల 0-2-0. సం॥ చందా రు. 5/-లు.
పాఠకులు, ఏజంట్లు త్వరపడండి!
వివరములకు: స్వతంత్ర వాణి కార్యాలయం,
48, వల్లన్న మొదలి వీధి, రాయపేట, మద్రాసు.